



# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

వెలుగు




చౌక.. చౌక.. ప్రతి ఇంటికి ఇంటర్‌నెట్ కనెక్షన్.. అతి తక్కువ ధరకు...


CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | ఆదివారం 08 డిసెంబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 311/ పేజీలు : 8 / వెల : రూ.5/-


## నిరంతరం జ్వలించే ఈ మట్టి చైతన్యమే...

# నాకు స్ఫూర్తి..!!

- వారసత్వాన్ని సగర్వంగా, సమున్నతంగా ముందుకు తీసుకువెళ్లే బాధ్యతను రాష్ట్రం అప్పగించింది
- ఆ క్షణం నుంచి జన సేవకుడిగా, ప్రజా సంక్షేమ శ్రామికుడిగా.. ముందుకు సాగుతున్నాను..
- సమస్త ప్రజల ఆకాంక్షలు సంపూర్ణంగా నెరవేర్చడమే నా సంప్రాప్తి : తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్:** తెలంగాణలో కాంగ్రెస్ పాలనకు ఏడాది పూర్తయిన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి 'ఎక్స్'లో ఆసక్తికర పోస్టు చేశారు. పోరాటాలు, ఉద్యమాలు, త్యాగాలు, ఆత్మబలిదానాలు, ఆకాంక్షలు, ఆశయాలను అన్నింటినీ కలిపి వీలునామాగా రాసి డిసెంబర్ 7, 2023 నాడు తెలంగాణ తన చేతుల్లో పెట్టిందన్నారు. వారసత్వాన్ని సగర్వంగా, సమున్నతంగా ముందుకు తీసుకువెళ్లే బాధ్యతను రాష్ట్రం అప్పగించిందని చెప్పారు. "ఆ క్షణం నుంచి జన సేవకుడిగా, ప్రజా సంక్షేమ శ్రామికుడిగా.. మదిలో, విధిలో, నిర్ణయాల జడిలో.. సకల జనహితమే పరమావధిగా.. జాతి ఆత్మగౌరవమే ప్రాధాన్యతగా.. సహచరుల సహకారంతో.. జనహితుల ప్రోత్సాహంతో.. విమర్శలను సహిస్తూ.. విద్వేషాలను ఎదిరిస్తూ.. స్వేచ్ఛకు రెక్కలు తొడిగి.. ప్రజాస్వామ్యానికి రెడ్ కార్పెట్ పరిచి.. అవనిపై అగ్ర భాగాన తెలంగాణను నిలిపేందుకు.. గొప్ప లక్ష్యాల వైపు నడుస్తూ.. నాలుగు కోట్ల ఆశయాలను నడిపిస్తూ.. నిరంతరం జ్వలించే ఈ మట్టి చైతన్యమే స్ఫూర్తిగా... విరామం ఎరగక విశ్రాంతి కోరక ముందుకు సాగిపోతున్నాను. ఏడాది ప్రజాపాలనలో ఎంతో సంతృప్తి... సమస్త ప్రజల ఆకాంక్షలు సంపూర్ణంగా నెరవేర్చడమే నా సంప్రాప్తి" అని రేవంత్‌రెడ్డి పోస్టు చేశారు

## విద్యార్థులతో ముచ్చటించిన....

# చంద్రబాబు, పవన్..



**బాపట్ల:** ఏపీ రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజున శనివారం తల్లిదండ్రులు- ఉపాధ్యాయుల మెగా సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. దేశంలో పెద్ద రాష్ట్రాల్లో ఈ స్థాయిలో సమావేశం నిర్వహించడం ఇదే మొదటిసారి. రాష్ట్రవ్యాప్తంగా 45,094 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఈ కార్యక్రమం కొనసాగుతోంది. బాపట్ల పురపాలక ఉన్నత పాఠశాలలో కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ హాజరయ్యారు. పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో సీఎం ముచ్చటించడంతో పాటు వారి ప్రగతి నివేదికలు పరిశీలించారు. తర్వాత తల్లిదండ్రులు, పూర్వవిద్యార్థుల సూచనలు, సలహాలు విన్నారు. సమావేశం అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రుల సహపంక్తి భోజనాలకు 23 ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్.. పిల్లలతో కలిసి భోజనం చేశారు.

**కడప మున్సిపల్ హైస్కూల్‌కు పవన్..** మరోవైపు కడప మున్సిపల్ హైస్కూల్‌కు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వచ్చారు. ఆయనకు అధికారులు ఘనస్వాగతం పలికారు. విద్యార్థులతో పవన్ ముఖాముఖి నిర్వహించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.





**దేశంలో పెద్ద రాష్ట్రాల్లో ఈ స్థాయిలో సమావేశం నిర్వహించడం ఇదే మొదటిసారి**

- రాష్ట్రవ్యాప్తంగా 45,094 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఈ కార్యక్రమం కొనసాగుతోంది
- విద్యార్థులతో సీఎం ముచ్చటించడంతో పాటు వారి ప్రగతి నివేదికలు పరిశీలించారు
- తర్వాత తల్లిదండ్రులు, పూర్వవిద్యార్థుల సూచనలు, సలహాలు విన్నారు
- విద్యార్థులు, తల్లిదండ్రుల సహపంక్తి భోజనాలకు 23 ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేశారు
- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్.. పిల్లలతో కలిసి భోజనం చేశారు
- కడప మున్సిపల్ హైస్కూల్‌కు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్..
- విద్యార్థులతో ముఖాముఖి..వారి సమస్యలను అడిగి తెలుసుకున్న పవన్‌కల్యాణ్





## డ్రగ్స్ వ్యతిరేక పోరాటం పాఠశాలల నుంచే

# ప్రారంభం కావాలి

- పిల్లల చదువు పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి
- విద్యార్థులతో సీఎం ముచ్చటించడంతో పాటు వారి ప్రగతి నివేదికలు పరిశీలన
- పిల్లల చదువును తల్లిదండ్రులు పర్యవేక్షించాలి..
- వారు స్మార్ట్‌ఫోన్లకు బానిసలు కాకుండా చూసుకోవాలి
- డ్రగ్స్ వ్యసనానికి విద్యార్థులు దూరంగా ఉండాలి
- మానవ సంబంధాలను మాదక ద్రవ్యాలు నాశనం చేస్తాయి
- రాష్ట్రంలో ఈగల్ పేరుతో డ్రగ్స్ నిరోధక వ్యవస్థను ఏర్పాటు చేశాం
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**బాపట్ల:** పిల్లల చదువు పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీ సీఎం చంద్రబాబు సూచించారు. బాపట్ల పురపాలక ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్-టీచర్స్ మీట్ కార్యక్రమంలో మంత్రి లోకేశ్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులతో సీఎం ముచ్చటించడంతో పాటు వారి ప్రగతి నివేదికలు పరిశీలించారు. "పిల్లల చదువును తల్లిదండ్రులు పర్యవేక్షించాలి. వారు స్మార్ట్‌ఫోన్లకు బానిసలు కాకుండా చూసుకోవాలి. డ్రగ్స్ వ్యసనానికి విద్యార్థులు దూరంగా ఉండాలి. మానవ సంబంధాలను మాదక ద్రవ్యాలు నాశనం చేస్తాయి. రాష్ట్రంలో ఈగల్ పేరుతో డ్రగ్స్ నిరోధక వ్యవస్థను ఏర్పాటు చేశాం. ఈ రక్కసిని కర్కశంగా అణచివేస్తాం. డ్రగ్స్ వ్యతిరేక పోరాటం పాఠశాలల నుంచే ప్రారంభం కావాలి" అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

## నీటి సమస్య తీర్చి మిమ్మల్ని..

# ఆదుకుంటా..!!

**చదువుల నేల రాయలసీమకు తానొచ్చాను.. అత్యధికంగా లైబ్రరీలు ఉన్న ప్రాంతం ఇది**

- రాయలసీమ అంటే వెనకబాటు కాదు..అవకాశాలను ముందుండి నడిపించే ప్రాంతం
- 2014-19 సంవత్సరంలో ఉద్దానం సమస్యను బయటకు తీసుకొచ్చా
- ఆనాటి సీఎం చంద్రబాబు రూ.61 కోట్లతో ఉద్దానం ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లారు
- కడపలో ఇంత నీటి సమస్య ఉందని నేను అనుకోలేదు
- ఈ ప్రాంతం నుంచి ఇద్దరు సీఎంలు అయినందున సమస్యలు తీరిపోయి ఉంటాయనుకున్నా..
- పులివెందుల తాగునీటి ప్రాజెక్టుకు రూ.45 కోట్లు ఇచ్చాం..
- తాగునీటి కోసం ఎక్కడా ఇబ్బంది రాకూడదనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- నీటి సమస్యను తీర్చి ఇక్కడి ప్రజలను ఆదుకుంటానని మాట ఇస్తున్నా..
- సమాజానికి సరైన చదువు ఇవ్వకపోతే అభివృద్ధి దిశగా వెళ్లదు
- విద్యార్థుల భవిష్యత్తు కోసమే కూటమి ప్రభుత్వం పని చేస్తోంది
- పిల్లలతో చర్చిస్తేనే అన్ని విషయాలు మనకు తెలుస్తాయి..
- ఇటీవల విద్యార్థులు తిరగబడి టీచర్‌పై దాడి చేసిన ఘటన చూశాం
- ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు కూడా బాధ్యతగా ఉండాలి
- సమస్య పరిష్కారానికి చర్చించుకోవడం చాలా ముఖ్యం
- ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

2 లో



**కడప:** చదువుల నేల రాయలసీమకు తానొచ్చానని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అత్యధికంగా లైబ్రరీలు ఉన్న ప్రాంతం ఇది అని పేర్కొన్నారు. కడప మున్సిపల్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశంలో ఆయన మాట్లాడారు. "అన్నమయ్య, వేమన, పుట్టపర్తి నారాయణాచార్యులు, కేవీ రెడ్డి, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వంటి మహనీయుల నేల ఇది. రాయలసీమ అంటే వెనకబాటు కాదు.. అవకాశాలను ముందుండి నడిపించే ప్రాంతం. 2014-19 సంవత్సరంలో ఉద్దానం సమస్యను బయటకు తీసుకొచ్చా. ఆనాటి సీఎం చంద్రబాబు రూ.61 కోట్లతో ఉద్దానం ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లారు. కడపలో ఇంత నీటి సమస్య ఉందని నేను అనుకోలేదు. ఈ ప్రాంతం నుంచి ఇద్దరు సీఎంలు అయినందున సమస్యలు తీరిపోయి ఉంటాయనుకున్నా. పులివెందుల తాగునీటి ప్రాజెక్టుకు రూ.45 కోట్లు ఇచ్చాం. తాగునీటి కోసం ఎక్కడా ఇబ్బంది రాకూడదనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. నీటి సమస్యను తీర్చి ఇక్కడి ప్రజలను ఆదుకుంటానని మాట ఇస్తున్నా. సమాజానికి సరైన చదువు ఇవ్వకపోతే అభివృద్ధి దిశగా వెళ్లదు. విద్యార్థుల భవిష్యత్తు కోసమే



# ముంచుకొస్తోన్న ముప్పు..!

**ఏపీకి వాతావరణ శాఖ**

- ఆంధ్రాను వర్షాలు వీడటం లేదు. వరుసగా ఏర్పడుతున్న అల్పపీడనాలు
- తుఫాన్లతో రైతులు ఆగమవుతున్నారు
- ఆంధ్రప్రదేశ్, తమిళనాడు తీర ప్రాంతాల్లో వర్షాలు పడే అవకాశం ఉంది
- ఫలితంగా, నవంబర్ 11, 12 తేదీల్లో తమిళనాడులో భారీ వర్షాలు కురుస్తాయి
- 12వ తేదీన దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం
- అల్పపీడన ప్రాంతం తుఫానుగా పరిణామం చెందే అవకాశం ఉంది
- అల్పపీడన ప్రాంతం ఏర్పడిన తర్వాత దీనిపై స్పష్టత రానుంది
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

2 లో

ఆంధ్రాను వర్షాలు వీడటం లేదు. వరుసగా ఏర్పడుతున్న అల్పపీడనాలు .. తుఫాన్లతో రైతులు ఆగమవుతున్నారు. తాజాగా మరో ముప్పు పొంచి ఉందని వాతావరణ శాఖ అప్‌డేట్ ఇచ్చింది. హిందూ మహాసముద్రం, దాని పక్కనే ఉన్న ఆగ్నేయ బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు తీర ప్రాంతాల్లో వర్షాలు పడే అవకాశం ఉంది. ఇకపోతే శనివారం నాటికి దక్షిణ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఇది పశ్చిమ-వాయువ్య దిశలో

# చౌక.. చౌక.. ప్రతి ఇంటికి ఇంటర్‌నెట్ కనెక్షన్.. అతి తక్కువ ధరకు...

**గ్రామీణ ప్రాంతాలకు ఇంటర్నెట్ సౌకర్యాన్ని అందించనుంది తెలంగాణ సర్కార్.**

**అది కూడా చౌక ధరకే. టీ-ఫైబర్ ఆధ్వర్యంలో దశలవారీగా గ్రామీణ ప్రాంతాల్లోని ఇళ్లకు ఇంటర్నెట్ అందించనున్నారు.**

**చౌక.. చౌక.. ప్రతి ఇంటికి ఇంటర్‌నెట్ కనెక్షన్.. అతి తక్కువ ధరకు..**

ఇకపై తెలంగాణలో అత్యంత చౌకగా ఇంటర్నెట్ సేవలు లభించనున్నాయి. టి ఫైబర్ ద్వారా ప్రతి ఇంటికి ఇంటర్నెట్ కనెక్షన్ ఇచ్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది. ఈ పథకంలో భాగంగా ప్రతి ఇంటికి ఇంటర్నెట్ కనెక్షన్‌ను ప్రభుత్వం 300 రూపాయలకే ఇవ్వనుంది. ఈ కనెక్షన్ ద్వారా ప్రతి ఇంట్లో ఉన్న టీవీని కంప్యూటర్ మాదిరిగా వినియోగించుకోవచ్చు. దీని ద్వారా టీవీలోనే ప్రత్యేక వెసులుబాటును కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. 20 ఎంబిబిఎస్ స్పీడ్‌తో ఇంటర్నెట్ కనెక్షన్ అందివ్వనుంది ప్రభుత్వం. ఇందులో పలు తెలుగు ఓటీటీలు కూడా అందుబాటులో ఉంటాయి. మొదటి దశలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 2096 కి పైగా గ్రామపంచాయతీలో ఈ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నారు. వీటితోపాటు 30 వేలకు పైగా ప్రభుత్వ సంస్థలను అనుసంధానించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు టీ ఫైబర్ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. తొలి దశలో తెలంగాణలోని పలు జిల్లాలలో టీ ఫైబర్ ట్రయల్ సేవలను ప్రారంభించనుంది. సీఎం రేవంత్ రెడ్డి మీదగా టీ ఫైబర్ ట్రైల్ సేవలు అందుబాటులోకి




రానున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకునే విధంగా ఈ తరహా పథకానికి శ్రీకారం చుట్టారు. సాధారణ స్పీడ్ తో పాటు హై స్పీడ్ సేవలను సైతం గ్రామీణ స్థాయి ప్రజలకి ప్రభుత్వం అందించనుంది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం భారత్ నెట్ పేరుతో ఈ పథకాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా తెలంగాణ ప్రభుత్వం టి ఫైబర్ ద్వారా గ్రామీణ ప్రాంతాలకు అత్యంత తక్కువ ధరకు ఇంటర్నెట్ సేవలను అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. తొలి దశలో నారాయణపేట, సంగారెడ్డి, పెద్దపల్లి జిల్లాలోని పలు గ్రామాలకు ఈ ట్రయల్ సేవలను అందించనున్నారు%ౌ%ఈ నెల 8 న సీఎం రేవంత్ రెడ్డి ఈ సేవల్ని ప్రారంభించనున్నారు. తొలి దశలో రాష్ట్రవ్యాప్తంగా 94 మండలాలు, 2,096 గ్రామ పంచాయతీల్లో కమర్షియల్ సేవలు అందించేందుకు అధికారులు మ్యాప్ రెడీ చేశారు.

## నీటి సమస్య తీర్చి మిమ్మల్ని ఆదుకుంటా..!!

**(మొదటిపేజి తరువాయి)** కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. పిల్లలతో చర్చిస్తేనే అన్ని విషయాలు మనకు తెలుస్తాయి. ఇటీవల విద్యార్థులు తిరగబడి టీచర్‌పై దాడి చేసిన ఘటన చూశాం. ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు కూడా బాధ్యతగా ఉండాలి. ఎక్కడ తప్పు జరిగినా ముందుగానే చర్చించుకోవాలి. సమస్య పరిష్కారానికి చర్చించుకోవడం చాలా ముఖ్యం" అని పవన్ కల్యాణ్ చెప్పారు.

## ముంచుకొస్తోన్న ముప్పు..!

**(మొదటిపేజి తరువాయి)** కదులుతూ, ఈ నెల 12 నాటికి శ్రీలంక, తమిళనాడు తీరాలకు చేరుకునే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఈ అభివృద్ధి చెందుతున్న వాతావరణ నమూనా ఫలితంగా, నవంబర్ 11, 12 తేదీల్లో తమిళనాడులో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. 12వ తేదీన దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అల్పపీడన ప్రాంతం తుఫానుగా పరిణామం చెందే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. అల్పపీడన ప్రాంతం ఏర్పడిన తర్వాత దీనిపై స్పష్టత రానుంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఇక శనివారం శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామ రాజు, విశాఖపట్నం, అనకాపల్లి మరియు కాకినాడ జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.

## తెలుగు రాష్ట్రాలకు కేంద్రం గుడ్ న్యూస్

**కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. తెలుగు రాష్ట్రాల్లో పలు కేంద్రీయ, నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంపై ప్రధానితో పాటు కేంద్ర విద్యాశాఖ మంత్రికి కృతజ్ఞతలు చెప్పారు కిషన్ రెడ్డి.**

దేశవ్యాప్తంగా కొత్తగా 85 కేంద్రీయ విద్యాలయాలు, 28 నవోదయ విద్యాలయాలను ప్రారంభించాలని కేంద్ర కేబినెట్ నిర్ణయించింది. ఏపీలో 8 కేంద్రీయ విద్యాలయాలు,



తెలంగాణలో 7 నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. వీటి ద్వారా ద్వారా దేశవ్యాప్తంగా దాదాపు 82 వేల మందికి పైగా విద్యార్థులకు ఉన్నత నాణ్యతా ప్రమా ణాలతో కూడిన విద్య అందనుందన్నారు. ఇందులో తెలంగాణకు కేటాయించిన ఏడు నవోదయ విద్యాలయాలు జగిత్యాల, నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, మేడ్చల్ మల్కాజ్ గిరి, సూర్యాపేట, సంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఏర్పాటు చేయనున్నారు. మొత్తం నవోదయ, కేంద్రీయ విద్యాలయాలకు రూ. 8,232 కోట్లు కేటాయించారు. తెలంగాణలో కొత్తగా 7 జవహర్ నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేయడానికి ఆమోదం తెలుపుతూ కేంద్ర కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారని.. యావత్ తెలంగాణ ప్రజలతో పాటుగా వ్యక్తిగతంగా చాలా సంతోషంగా ఉందన్నారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. తెలంగాణలో జవహర్ నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేయాలని కోరుతూ గతంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు పలుమార్లు విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. అందుకు అనుగుణంగా కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. దాదాపు రూ.340 కోట్లతో ఏర్పాటు చేయనున్న ఈ 7 %జీచీఎ%ల ద్వారా మరో 4,000 మంది తెలంగాణ విద్యార్థులకు 6 నుండి 12వ తరగతి వరకు హాస్టల్ వసతితో సహా అత్యున్నతమైన ప్రమాణాలతో కూడిన విద్య అందనుందని, 330 మందికి కొత్తగా ఉపాధి లభించనుందన్నారు. తెలంగాణ ప్రజల తరపున ప్రధాని మోదీతో పాటు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు కృతజ్ఞతలు తెలిపారు కిషన్ రెడ్డి.

## స్టూడెంట్‌ను చితకబాదిన... ఆర్మీ కాలింగ్ సంస్థ నిర్వాహకుడు

**యాక్షన్‌లోకి నారా లోకేశ్**

**శ్రీకాకుళం జిల్లాలో కలకలం రేపిన ఆర్మీ కాలింగ్ ఇనిస్టిట్యూట్ నిర్వహకుల దారుణాలపై ఏపీ ప్రభుత్వం సీరియస్ అయింది. మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఇంతకీ.. ఆర్మీ కాలింగ్ ఇనిస్టిట్యూట్‌లో ఏం జరిగింది?...**

శ్రీకాకుళం ఇండియన్ ఆర్మీ కాలింగ్ సంస్థ దారుణాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి.



తాజాగా.. ఆ సంస్థ డైరెక్టర్ వెంకటరమణ.. స్టూడెంట్లను బూతులు తిడుతూ కేబుల్ వైర్‌తో విచక్షణారహితంగా కొడుతున్న వీడియోలు తీవ్ర కలకలం రేపాయి. కొన్ని నెలల కిందట జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సోషల్ మీడియాలో దాడి వీడియోలు వైరల్ కావడంతో ఆర్మీ కాలింగ్ సంస్థ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. విద్యార్థుల పట్ల దారుణంగా వ్యవహరించిన సంస్థ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇండియన్ ఆర్మీ, నేవీలో ఉద్యోగాలు ఇప్పిస్తామని ఆశ జూపించి.. 5 నుంచి 10 లక్షల వరకూ ఆర్మీ కాలింగ్ సంస్థ వసూలు చేసింది ఆరోపించారు. జాబ్ ఎప్పుడు ఇప్పిస్తారని ప్రశ్నించిన ఓ యువకుడిపై నిర్వాహకులు విచక్షణారహితంగా దాడి చేశారని మండిపడ్డారు. ఈక్రమంలో.. స్టూడెంట్‌ను కొడుతున్న వీడియోకు మంత్రి నారా లోకేష్‌కు ట్యాగ్ చేస్తూ ట్వీట్లు చేశారు. ఆర్మీ కాలింగ్ సంస్థ నిర్వాహకులు విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారంటూ ఫిర్యాదు చేశారు. దాంతో.. మంత్రి నారా లోకేష్ సీరియస్ అయ్యారు. కారణాలు ఏవైనా.. ఇలాంటి చర్యలు సరికాదన్నారు. చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించడంతో కేసు నమోదు చేశారు. ఈ ఘటన గతేడాది డిసెంబర్‌లో జరిగినట్లు తెలిపారు. ఇక.. ఆర్మీ కాలింగ్ ఇనిస్టిట్యూట్.. ఇంటర్మీడియట్ విద్యతో పాటు డిఫెన్స్‌లో చేరాలనుకునే విద్యార్థులకు శిక్షణ ఇస్తుంది. అయితే.. ఈ సంస్థపై గతంలోనూ పలు అభియోగాలు వచ్చాయి. లేడీస్ హాస్టల్ రూమ్‌లలో సీసీ కెమెరాలు పెట్టారనే ఆరోపణలతో పోలీసులు దర్యాప్తు చేశారు. అటు.. ఆర్మీ కాలింగ్ సెంటర్‌కు ఇంటర్మీడియట్ కాలేజ్ అనుమతులు కూడా లేవని శ్రీకాకుళం జిల్లా విద్యాశాఖ అధికారులు చెప్పడం ఆసక్తి రేపుతోంది.

## ఐదేళ్లలో మహిళలకు రూ.లక్ష కోట్ల రుణాలు

**డిప్యూటీ సీఎం భట్టి**

**హైదరాబాద్:** మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని... ఇందులో భాగంగానే ఏటా రూ. 20వేల కోట్ల వడ్డీలేని రుణాలను అందిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల మేర రుణాలు మహిళలకు ఇవ్వాలని నిర్దేశించుకున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. పర్యాటక భవన్‌లో తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కతో కలిసి భట్టి విక్రమార్క ప్రారంభించారు. సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలకు చెందిన ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలు ఏర్పాటు చేసిన స్టాళ్లు పరిశీలించిన భట్టి.. అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. భవిష్యత్తులో అవి మధ్య, భారీ పరిశ్రమలుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందన్నారు. గ్రామీణ మహిళల్లోనూ వ్యాపారదక్షత ఉంటుందని.. పర్యావరణానికి హాని కలగకుండా చేసే ఉత్పత్తులను ఆదరించాలని భట్టి కోరారు.

## సీఎం బాబు తోనే విద్యార్థులకు భవిష్యత్ - క్లస్టర్ ఇన్చార్జ్ కొట్టే శివ కుమార్

**విద్యతో తమ కలలను సాకారం చేసుకోండి - ఎంఈఓ సత్యనారాయణ**

**విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిస కావద్దు- ఎస్ ఐ రాఘవేంద్ర .... పిల్లలు పట్ల పూర్తి బాధ్యత తల్లిదండ్రులదేనంటూ వక్తల ఉపోద్ఘాతాలు**

**చిన్నగొట్టిగల్లు డిసెంబర్ 07 సూర్య న్యూస్:** విద్యార్థులకు మంచి భవిష్యత్తును ఇచ్చేది రాష్ట్ర ముఖ్యమంత్రి నారా




చంద్రబాబునాయుడేనని చిన్నగొట్టిగల్లు క్లస్టర్ ఇన్చార్జ్ కొట్టే శివకుమార్ అన్నారు. శనివారం మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు చిన్నగొట్టిగల్లు ప్రభుత్వ పాఠశాలలో పేరెంట్స్ తో టీచర్లు సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇన్చార్జ్ కొట్టే శివకుమార్ మాట్లాడుతూ విద్యాశాఖమంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థలో సరళీకృత




విద్యా విధానాలతో పెను మార్పులు తీసుకొస్తున్నారని అన్నారు. విద్యాభివృద్ధి చెందినప్పుడే దేశ సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. విద్యార్థులకు కావలసిన హాస్టల్ వృత్తి విద్య సాంకేతిక పరిజ్ఞానం తో కూడిన మెరుగైన సదుపాయాల కోసం ఎమ్మెల్యే పులివర్తి నాని దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యతో తమ కలలను సాకారం చేసుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. క్రమశిక్షణ నైతిక విలువలతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. ఎస్సై రాఘవేంద్ర మాట్లాడుతూ సమాజంలో మారుతున్న పరిణామాల మధ్య సారా, మద్యం, కైని,గుట్కా, గంజాయి వంటి చెడు వ్యసనాలకు లోను కావద్దని విద్యార్థులను హెచ్చరించారు. అంతేకాకుండా చిగరాల చెరువు ఉన్నత పాఠశాల కమిటీ విద్యార్థి చైర్మన్ శాంత ఉపాధ్యాయులు వసంత కుమారి ఆధ్వర్యంలో ఘనంగా ఫారెన్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సత్యనారాయణ ఎంపీడీవో గిడ్డయ్య మైనార్టీ నాయకుడు చోట మస్తాన్ వెంకీ మల్లీ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే డిఆర్ఎం ను కలిసిన సూళ్లూరుపేట బిజెపి నాయకులు

**సూళ్లూరుపేట డిసెంబర్07సూర్య న్యూస్** సూళ్లూరుపేట రైల్వే స్టేషన్ కు పరిశీల నిమిత్తం వచ్చిన డిఆర్ఎం మర్యాదపూర్వకంగా భారతీయ జనతా పార్టీ నాయకులు కలవడం జరిగినది. వారికి భారత రాజధాని అయిన ఢిల్లీ వాణిజ్య రాజధాని ముంబై



పారిశ్రామిక రాజధాని అయినటువంటి కోల్ కత్తా లకు వెళ్లేందుకై రైళ్లను సూళ్లూరుపేట ప్రయాణీకుల వసతికోసం జి టి ఎక్స్ప్రెస్ ,కలకత్తా మెయిల్ మొదలగు రైళ్ల ను నిలుపుదల చేయవలసిందిగా , సూళ్లూరుపేట నుండి విజయవాడకు ఒక మెమో ను కేటాయించవలసిందిగాను మరియు కచేరి వీధి రైల్వే గేట్ వద్ద అడ్డంగా ఉన్న రైల్వే బ్రిడ్జి నిర్మాణాలను ప్రయాణికుల వసతి కోసం తొలగించ వలసింది గాను విన్నవించడం జరిగింది . వినతి పత్రాన్ని స్వీకరించి డిఆర్ఎమ్ సానుకూలంగా స్పందించారు . మున్సిపాలిటీ సహకారంతో ఎలక్ట్రిక్ వైర్లను , అక్కడున్న చెట్లను తొలగించినట్లయితే ఒక వారం లోపలే ఆ రైల్వే కాంక్రీట్ బ్లాక్ లను రహదారికి అడ్డంగా లేకుండా తొలగిస్తామని మాట ఇచ్చారు . పై కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కన్వీనర్ ఆదినారాయణ రెడ్డి రైల్వే డిఆర్ఎంను రైల్వే గేట్ వద్దకు అభ్యర్థన పూర్వకంగా తీసుకువచ్చి ప్రయాణికుల ఇబ్బంది ని ప్రత్యక్షంగా చూపించడం జరిగింది . పై కార్యక్రమంలో సుళ్ళూరుపేట అసెంబ్లీ కన్వీనర్ తాటిపత్తి ఆదినారాయణ రెడ్డి, సూళ్లూరుపేట మండళ అధ్యక్షులు నూతలపాటి శ్రీనివాసులు , మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి బెజవాడ విజయమ్మ , బిజెపి సదస్యా అభియాన్ సభ్యులు అత్తిరాల కిరణ్ కుమార్ గౌడ్,తన్నీరు సృజన్ రావు , భావజాన్ , మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ - ముఖ్య అతిథులుగా మునిసిపల్ చైర్ పర్సన్ పొరాళ్ళు శిల్ప

**రాయదుర్గం డిసెంబర్ 07 సూర్య న్యూస్** కళ్ళీమఠం హై స్కూల్ నందు ఏర్పాటు చేసిన ఉపాధ్యాయులు పేరెంట్స్ – టీచర్ సమావేశం, ముఖ్యఅతిథిగా హాజరైన మునిసిపల్ చైర్ పర్సన్ పొరాళ్ళు శిల్ప పేర్కొన్నారు, విద్యార్థుల ముగ్గుల పోటీలు, తండ్రులకు ఆహ్లాదకరమైన పోటీలు నిర్వహించి గెలిచిన మొదటి రెండవ మూడవ స్థానాలకు బహుమతులు అందజేశారు. శనివారం రాయదుర్గం





పట్టణంలోని చైర్పర్సన్ మాట్లాడుతూ, విద్యార్థుల పట్ల అధ్యాపకులు శ్రద్ధ చూపాలని తల్లిదండ్రులు కూడా మీ పిల్లల పట్ల శ్రద్ధ వహించాలని ఎప్పటికప్పుడు మీ పిల్లల చదువు పట్ల శ్రద్ధ చూపాలని తెలిపారు, ఈ కార్యక్రమానికి పాఠశాల కమిటీ చైర్మన్ పార్వతి వైస్ చైర్మన్, కో ఆప్షన్ నెంబర్ సోమ, రవి, ప్రధానోపాధ్యాయులు రవి బాబు, వార్డు ఇంచార్జ్ పోరాళ్ళు శివ, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిసి రోడ్లు పరిశీలన

**ఆలూరు పంచాయతీ రాజ్ డిఈఈ మనోహర్**

**హాలహర్వి డిసెంబర్ 07సూర్య న్యూస్** గ్రామాల్లో సిసి రోడ్ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆలూరు పంచాయతీరాజ్ డిఈఈ మనోహర్ అన్నారు. శనివారం హలహర్వి మండలం మేదేహల్, కామినహల్ గ్రామంలో సిసి



రోడ్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిసి రోడ్ల అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపించ కూడదన్నారు. పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు లాభక్షేపేక్షతో కాకుండా, సేవా భావంతో పనులు చేయాలిని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏఈ సోమ్మప్ప ,మండలం క్లస్టర్ ఇన్చార్జి పచ్చర్లపల్లి పాల్ రెడ్డి,హరినాథ్ రెడ్డి, ఉమాకాంత్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల నడవడికపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలి

**విద్యతో పాటు క్రమశిక్షణ, సంస్కారం కూడా అవశ్యం**

**విద్యార్థులను ఉత్తమ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దటం**

**సమిష్టి బాధ్యత అంకిత భావంతో విద్యాబోధన జరగాలి**

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్ 07 సూర్య న్యూస్** విద్యార్థులను ఉత్తమ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దటం సమిష్టి బాధ్యత అని, విద్యార్థుల నడవడికపై తల్లిదండ్రులు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ, సంస్కారం కూడా



నేర్పించాలని ప్రభుత్వ విప్ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్-టీచర్స్ సమావేశం నందిగామ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(%గ్గా.ఎ.నా%) లో శనివారం ఉదయం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పాల్గొన్నారు.ముందుగా ఏపీ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పంపిన సందేశాన్ని చదివి వినిపించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీసి దానికి అనుగుణంగా వారిని ప్రోత్సహించాలన్నారు. ఇప్పుడు ఉన్నత స్థానాల్లో ఉన్న వారంతా ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న వారేనన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో ఉపాధ్యాయులు అంకితభావంతో విద్యాబోధన చేయాలన్నారు. అప్పుడే సత్ఫలితాలు సాధిస్తామన్నారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి విద్యా ప్రమాణాల స్థాయి మెరుగు పరిచి మరింత నాణ్యమైన విద్య అందించేందుకు తీసుకోవలసిన అవసరమైన చర్యలను విద్యార్థుల తల్లితండ్రులు, ఉపాధ్యాయులు చర్చించుకోడానికి పేరెంట్స్, టీచర్స్ సమావేశం సరైన వేదికన్నారు. ఈ సమావేశాలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల స్థాయిని మెరుగుపరచడానికి ఎంతో దోహదపడతాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడ విజన్ 2047 లక్ష్యంతో నవ్యాంధ్ర అభివృద్ధికి శ్రమిస్తున్నారని అన్నారు. గతంలో విజన్ 2020 లక్ష్యంతో ఉమ్మడి ఏపీని సీఎం చంద్రబాబు ప్రగతిపథంలో పయనింప చేశారన్నారు.అనంతరం విద్యార్థుల సమగ్ర ప్రగతిపై ఉపాధ్యాయులు తల్లితండ్రులతో చర్చించారు. ఉపాధ్యాయుల పనితీరు, పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనలపై చర్చించారు. మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం ఒక పండుగ వాతావరణంలో ఆత్మీయ సమావేశంలా నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డుల స్థానంలో సమగ్ర విద్యా ప్రగతి పత్రాలు, ఆరోగ్య రికార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానికులు, గ్రామపెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్య,ఉన్నత ప్రమాణాలే

# ప్రభుత్వ లక్ష్యం

### మెగా పేరెంట్,టీచర్స్ సమావేశాలతో ఎమ్మెల్యే సత్యానందరావు

**ఆత్రేయపురం డిశంబర్ 07సూర్య న్యూస్ :** నాణ్యమైన విద్య,ఉన్నత ప్రమాణాలే మన ప్రభుత్వ లక్ష్యం అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.రావులపాలెం





ఎస్ వి ఎస్ జిల్లా పరిషత్ బాలికల,బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్,టీచర్స్ సమావేశానికి సత్యానందరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెగా పేరెంట్ టీచర్స్ సమావేశాలతో అన్ని పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొందన్నారు. ఎడ్యుకేట్, ఎంగేజ్,ఎంపరర్ లక్ష్యాలతో దేశంలోనే తొలిసారి మన అందరి ఈ సమావేశాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సమావేశాలతో విద్యార్థుల తల్లి తండ్రులు సూచనలు, సలహాలతో విద్యార్థులకు అవసరమైన విధంగా చర్యలు తీసుకుంటామని , తద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు అవసరమైన నైపుణ్యాలను మరింత మెరుగు పరిచేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వం పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకునేందుకే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని మంత్రి లోకేష్ తెలిపారన్నారు.ఇందు కోసం అవసరమైన నిధులను విడుదల చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఈ సమావేశంలో తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు ఇచ్చిన సలహాలను, సూచనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని సత్యానందరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ,గుత్తుల పట్టాభిరామయ్య,నందం సత్యనారాయణ,కోట సోమేశ్, గొలుగురి వెంకటరెడ్డి, కూడుపూడి శ్రీనివాస్,జక్కంపూడి వెంకట స్వామి,అయినవిల్లి సత్తిబాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామికి భక్తులు విరాళం





**ఆత్రేయపురం డిశంబర్ 07సూర్య న్యూస్** ప్రముఖ పుణ్యక్షేత్రం ముందు పురుషరూపం స్త్రీ రూపం కలిగి స్వయంభుగా వెలసిన ర్యాలీ శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయ అభివృద్ధికి భక్తులు విరాళం అందజేశారు. బెంగుళూరు కు చెందిన శ్రీ సాయి వనం ఫౌండేషన్ అధినేత ఎ. సుబ్బారావు వారి సతీమణి లక్ష్మి అపరాజిత దంపతులు అన్నదాన పథకానికి 25,116 ఆలయ అధికారులకు అందజేశారు. ఆల ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి అర్చక స్వాములు ఆలయ సిబ్బంది స్వామి వారి చిత్రపటం ఇచ్చి సత్కరించారు.

## పండుగల జరిగిన మెగా పేరెంట్స్ మీటింగ్

**ఆత్రేయపురం డిశంబర్ 07సూర్య న్యూస్ :** పండుగ వాతావరణంలో జరిగిన మెగా పేరెంట్స్ మీటింగ్ మండలంలో అన్ని 53 ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పేరెంట్స్



సమావేశాలు ఘనంగా, పండుగ వాతావరణంలో జరిగాయని మండల విద్యాశాఖాధికారులు వరప్రసాద్, పాచ్చ సాహెబ్ అన్నారు. మండలంలో అన్ని మండల పరిషత్, జిల్లాపరిషత్ & ఎయిడెడ్ పాఠశాలల్లో ఎక్కువ మంది తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థుల విద్యా, ఆరోగ్య, సహపాఠ్య అంశాల్లో సమగ్ర అభివృద్ధి అంశాలను తల్లిదండ్రులతో చర్చించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెలిచేరులో జరిగిన పేరెంట్స్ కమిటీ సమావేశంలో పాల్గొన్న మండల ప్రత్యేక అధికారి ఎం. వెంకట రామారావు ఏ.డి. వ్యవసాయ శాఖ, మరియు మండల అభివృద్ధి అధికారి వెంకట్రామన్ ఇరువురు మాట్లాడుతూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధిలో ఉపాధ్యాయులతో పాటు, తల్లిదండ్రుల పాత్ర ఘనీయమైనదని, పాఠశాల పేరెంట్స్ కమిటీ వారి సహకారంతో పాఠశాల మౌళిక వసతుల అభివృద్ధితో పాటు విద్యార్థుల పాఠ్య, సహపాఠ్య, క్రీడా అంశాల్లో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు తల్లిదండ్రులు సహకరించాలని వారు కోరారు. పాఠశాలల్లో జరిగిన రంగవల్లులు, టగ్ ఆఫ్ వార్ పోటీలలో తల్లిదండ్రులు పాల్గొన్నారు. తదుపరి విద్యార్థులు మరియు తల్లిదండ్రులతో మధ్యాహ్న భోజన సహపంక్తి భోజనాలు జరిగాయి. ఈ కార్య క్రమంలో పాఠశాలల పేరెంట్స్ కమిటీ ఛైర్మన్లు, సభ్యులు, తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులు రవికుమార్, జ్ఞానేశ్వరీ, పరిమళ కుమారి, ఉపాధ్యాయులు, సమగ్ర శిక్ష, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెగా పేరెంట్స్ డే విజయవంతం

**పత్తికొండ డిసెంబర్ 07సూర్య న్యూస్ :** పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో హెడ్మాస్టర్ భ్రమరాంబ ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్





వైభవంగా జరిగింది .పిల్లలు తమ తరగతి గదులను పాఠశాల ఆవరణమును ఆకర్షణీయంగా అలంకరించారు. పిల్లలు తయారుచేసిన గ్రీటింగులతో తల్లిదండ్రులను ఆహ్వానించారు. తల్లిదండ్రుల సమావేశంలో పాఠశాల చైర్మన్ రామాంజనేయులు, వైస్ చైర్మన్ మైమూన్ ,చురుకైన తల్లిదండ్రులు ఎర్రగుడి గోపాల్ మరియు సేక్షావలి పాఠశాల పూర్వ విద్యార్థిని మరియు రిటైర్డు ఉపాధ్యాయురాలు వరలక్ష్మి పాల్గొని సూచనలు సలహాలు ఇచ్చారు .హాజరైన తల్లులకు ముగ్గులు పోటీలు నిర్వహించి,తండ్రులకు తాడు లాగే పందెం పెట్టి నెగ్గిన వారికి బహుమతులను పంపిణీ చేశారు. పిల్లలు అనేక సాంస్కృతి కార్యక్రమాలను ప్రదర్శించారు. ఎనిమిదవ తరగతి విద్యార్థినిచందు శ్రీ అద్భుతమైన నృత్య ప్రదర్శన మరియు ఏక పాత్రాభినయం,తెలుగు టీచర్ చాముండేశ్వరి మత సమైక్యతను పెంపొందించే నాటిక సూపరులను ఆకట్టుకున్నది.కార్యక్రమం అనంతరం తల్లి తండ్రులు, టీచర్లు సహపంక్తి భోజనాలు చేశారు.

# గొల్లల మామిడాడలో బాస్కెట్బాల్ టీంలకి కిట్లు పంపిణీ

**పెదపూడి డిసెంబర్07 సూర్య న్యూస్:** పెదపూడి మండలం గొల్లల మామిడాడ లో జిల్లా ప్రజా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు గొల్లల మామిడాడ బాస్కెట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లా మహిళ జిల్లా జట్టుకు శిక్షణ శిబిరం నిర్వహించారు ఈ సందర్భంగా గొల్లలమామిడాడ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మాజీ ఎంపీటీసీ క్రీడాకారుడు తమలంపూడి శివరామరెడ్డి సౌజన్యంతో పురుషులు మరియు మహిళ రెండు టీములకు బాస్కెట్బాల్ కిట్లను అందజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాస్కెట్బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జి చక్రవర్తి జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి మాణిక్యాలరావు పాల్గొన్నారు మామిడాడ బాస్కెట్బాల్ అసోసియేషన్ అధ్యక్షులు గొలుగూరి గౌరీ శంకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తమలంపూడి శివరామరెడ్డి నేతృత్వంలో పురుషులు మరియు మహిళ రెండు టీములకు కిట్లను అందజేయడం జరిగింది గత మూడు రోజులుగా మహిళ బాస్కెట్బాల్ శిక్షణ శిబిరం గొల్లల మామిడాడ బాస్కెట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు మహిళా జట్టుకి కోచ్ గా జడ్పీ హైస్కూల్ పీడీ



ఐ గోపాలకృష్ణ తర్ఫీదునిచ్చారు ఈ శిక్షణా శిబిరంలో పాల్గొన్న క్రీడాకారులను వసతి భోజన ఏర్పాట్లను మామిడాడ బాస్కెట్బాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా శివరామరెడ్డి మాట్లాడుతూ గొల్లలమామిడాడ క్రీడలకు పుట్టినిల్లు అని క్రీడాకారులకు గొల్లలమామిడాడలో ప్రోత్సాహం ఎప్పుడు ఉంటుందని తెలిపారు. క్రీడాకారులు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కి రాష్ట్రస్థాయిలో మంచి పేరు తీసుకురావాలని వారు ఆశీస్సులు అందజేశారు కార్యక్రమం




లో హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు కే శ్రీనివాస్, మామిడాడ బాస్కెట్బాల్ కార్యదర్శి చిర్ల వెంకటకృష్ణారెడ్డి, కోశాధికారి ద్వారంపూడి యువ రాజారెడ్డి, అప్పారెడ్డి, బుల్లి గంగిరెడ్డి సూరారెడ్డి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, పప్పు శ్రీనివాస రెడ్డి, తాడి వీర రాఘవరెడ్డి, మామిడాడ బాస్కెట్బాల్ అసోసియేషన్ సభ్యులు బాస్కెట్బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## కొండేటి వితరణతో...

# విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

### పంపిణీ చేసిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్ 07 సూర్య న్యూస్** మైలవరం నియోజకవర్గం జి.కొండూరు జిల్లా పరిషత్ హైస్కూలు విద్యార్థినీ, విద్యార్థులకు కొండేటి డిజిటల్ ఫోటో స్టూడియో వారి



ఆధ్వర్యంలో కొండేటి శ్రీనివాసరావు, కొండేటి కొండ లరావులు వారి తల్లిదండ్రులు కొండేటి నాగేశ్వర రావు, అన్నపూర్ణమ్మల జ్ఞాపకార్థం 250 భోజనం ప్లేట్లను శని వారం వితరణ గావించారు. మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు చేతుల మీదుగా వీటిని అందజేశారు. హైస్కూల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం మధ్యాహ్న భోజనం చేసేందుకు విద్యార్థులకు వీటిని అందజేసినట్లు దాతలు వెల్లడించారు. ఎమ్మెల్యే కృష్ణప్రసాదు తో పాటు గ్రామ పెద్దలు, స్థానికులు హైస్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు సిబ్బంది కొండేటి శ్రీనును ప్రత్యేకంగా అభినందించారు.

## పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కి

## మర్యాద పూర్వకంగా కలిసిన బీజేపీ జిల్లా నాయకులు

**పాడేరు డిసెంబర్ 07సూర్య న్యూస్:** జిల్లా పాడేరు పర్యటనకు వచ్చిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కి మినుములురు సచివాలయం వద్ద



బిజెపి నేతలు మర్యాద పూర్వకంగా కలిశారు. గిరిజన ప్రాంతంలో నెలకొన్న పలు సమస్యలు పై మంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేయాలని కోరారు,ఈ కార్యక్రమంలో బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరవు, బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక, బీజేపీ జిల్లా కార్యదర్శి సల్లా రామకృష్ణ,బీజేపీ మండల అధ్యక్షుడు రవిచంద్ర, బీజేపీ నాయకులు రిటైర్డ్ ఆర్మీ ఇంజనీర్ లకే అబ్బాయి దొర, కుడుముల. వెంకట రమణ బీజేపీ గిరిజన మోర్చా ఉత్తరాంధ్ర జోనల్ ఇంచార్జీ లకే భాస్కర్ తదితరులు మంత్రి మనోహర్ ని ఘనంగా సన్మానించారు.

## జాతీయ స్థాయి పోటీలకు గుడ్ షెఫర్డ్ స్కూల్ విద్యార్థి

**కర్నూలు స్పోర్ట్స్ డిసెంబర్ 07సూర్య న్యూస్** కర్నూలు పట్టణంలో గౌతమి నగర్ లో ఉన్న గుడ్ షెఫర్డ్ ఇంగ్లీష్ స్కూల్ విద్యార్థులు మహమ్మద్ గౌస్ , చైతన్య లక్ష్మి జాతీయ స్థాయి




ఎస్.జి.ఎఫ్ కరాటే పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ ఏసుదాసు తెలిపారు .ఈ నెల అనం తపురంలో జరిగిన ఎస్.జి.ఎఫ్. రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో ఉత్తమ ప్రతిభ కనపరచి జాతీయ స్థాయి కరాటే పో టీలకు ఎంపికవడం చాలా గర్వకారణం అని పేర్కొన్నారు. తమ విద్యార్థులు ఈనెల 11 నుంచి 16వ తారీకు వరకు పంజాబ్ రాష్ట్రంలోని లుధియానా లో జరిగే జాతీయ స్థాయి ఎస్.జి.ఎఫ్. కరాటే పోటీలలో 45 కేజీల విభాగంలో చైతన్య లక్ష్మి, 40కేజీల విభాగంలో మహమ్మద్ గౌస్ పాల్గొంటున్నారని తమ విద్యార్థులు జాతీయస్థాయిలో కూడా మంచి ప్రతిభ కనపరచి పథకాలతో తిరిగి రావాలని కోరారు.కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు మధుసూదన్ , సురేష్ కుమార్ మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మధుబాబు 8వ వర్ధంతి సందర్భముగా

# రక్తదాన శిబిరం

**నంద్యాల డిసెంబర్ 07 సూర్య న్యూస్** నంద్యాల బ్లడ్ బ్యాంక్ నందు కీ.శే.మధు బాబు 8వ వర్ధంతి సందర్భంగా సుట్ల బ్రదర్స్ ఆధ్వర్యంలో 25 మంది తన మిత్ర బృందం మరియు స్వచ్ఛందంగా రక్తదానం చేయడము జరిగింది. బ్రదర్ ప్రవీణ్ మాట్లాడుతూ




మా అన్న కీ.శే.మధుబాబు 8వ వర్ధంతి సందర్భంగా రక్తదానం చేయడం జరిగిందని రక్త దానం చేయడం వలన ప్రాణ దానంతో సమానము అని రక్త దానం చేసిన మూడు నెలల కాలంలో తిరిగి వృద్ధి చెంది మరియు రక్త దానం చేయుటకు సన్నద్ధం అవటం జరుగుతుందని ఆపదలో ఉన్న వ్యక్తులకు, గర్భిణీ స్త్రీలు ప్రసవ సమయం నందు రక్తం అవసరం అవుతుందని కాబట్టి యువత రక్తదానం చేయుటకు ముందుండాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో సుట్ల బ్రదర్స్. సుట్ల బుజ్జి .సుట్ల పుల్లయ్య.సుట్ల సూర్యనారాయణ .సుట్ల ప్రవీణ్.సుట్ల సంపత్ .సుట్ల శేఖర్.మరియు స్నేహితులు లక్ష్మణ్ రాము మధు చైతయ్య అచ్చు .బంధుమిత్రులు పాల్గొన్నారు.

## పాఠశాలలో తమ పిల్లలు ఎలా చదువుతున్నారో

# తల్లితండ్రులు పర్యవేక్షించాలి

### పాత పాడేరు పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్

### మేజర్ పంచాయతీ సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి

**పాడేరు డిసెంబర్ 07సూర్య న్యూస్** రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న విద్యా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని అల్లూరి జిల్లా కేంద్రమైన పాడేరు మేజర్





పంచాయతీ సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శనివారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పాత పాడేరు పాఠశాల ఉపాధ్యాయురాలు సుజాత ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లితండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పాఠశాలలో తమ పిల్లలు ఎలా చదువుతున్నారో తల్లిదండ్రులు పర్యవేక్షించా లన్నారు. పిల్లల మంచి అలవాట్లు చెడు అలవాట్లు తల్లిదండ్రులు గమనించాలన్నారు. ప్రతి విద్యార్థి విద్యార్థినులు ఉన్నతంగా చదువుకోవాలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని స్పష్టం చేశారు. తల్లితండ్రులు విద్యార్థుల చదువుపై శ్రద్ధ పెట్టాలని చెప్పారు. ఉపాధ్యాయులకు ఎంత బాధ్యత ఉందో తల్లితండ్రులకు అంతే బాధ్యత ఉందని గుర్తు చేశారు. విద్యార్థిని తల్లితండ్రులతో ఆటపాటలు ఆడించి ప్రైజులు అందజేశారు. అనంతరం విద్యార్థులతో భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు, పాఠశాల చైర్మన్ కొర్ర కృష్ణ రావు, తెదేపా నియోజకవర్గ రైతు సంఘం కార్యదర్శి కిల్లు రాధాకృష్ణన్ నాయుడు, వార్డు నెంబర్ శంకర్రావు, పాఠశాల సిబ్బంది శంకర్రావు, మోదకొండమ్మ, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు తల్లిదండ్రులు ఇచ్చే ఆస్తి విద్య: పంచాయతీ సెక్రెటరీ

### ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మెలగాలి: సర్పంచ్ డాక్టర్ భాష...ఘనంగా పేరెంట్స్ కమిటీ సమావేశం

**గోనెగండ్ల డిసెంబర్ 7 సూర్య న్యూస్** రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వంలో విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు ఉపా ద్యాయుల మధ్య ఓ ఆత్మీయ సమావేశం గోనెగండ్ల మండల పరిధిలోని అలువల గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ మెయిన్ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు వెంకటరమణ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా సర్పంచ్ డాక్టర్ బాషా, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, అధ్వరంలో నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ప్రభుత్వ స్కూళ్లల్లో కొత్త ప్రయోగానికి శ్రీ కారం చుట్టిందన్నారు.. ప్రతి విద్యార్థికి తల్లిదండ్రుల సమక్షంలో సమగ్ర ప్రగతి పత్రం (ప్రోగ్రెస్కార్డు) అందించా లని నిర్ణయించింది.దీన్ని పండుగలా నిర్వహించారు . అనంతరం సర్పంచ్ డాక్టర్ భాషా, శ్రీనివాసులు, మాట్లాడుతూ ఇప్పటి వరకు ప్రభుత్వ స్కూళ్లల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు అంటూ అందించడం లేదు. దీనివల్ల పిల్లలు ఎలా చదువుతున్నారు...






ఏఏ సబ్జెక్టుల్లో వెనుకబడి ఉన్నారు, ఎన్ని మార్కులు వస్తున్నాయి, అసలు విద్యార్థులు స్కూళ్ళకు రెగ్యులర్గా వెళుతున్నారా లేదా అన్న విషయాలు తల్లిదం డ్రులకు పూర్తిగా తెలియపరచారు. వీటిని విద్యార్థి సమక్షంలోనే తల్లిదండ్రులకు తెలియజే యాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీని వల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మ ధ్య ఓ ఆత్మీయ వారధి ఏర్పడేందుకు దోహదప డుతుందని ప్రభుత్వం భావించిందన్నారు.

**పిల్లలకు తల్లిదండ్రులు ఇచ్చే ఆస్తి విద్య:- పంచాయతీ సెక్రెటరీ..** పాఠశాల పేరెంట్స్ కమిటీ ఉపాధ్యాయుల మధ్య ఆత్మీయ సమావేశంలో అలావాల పంచాయతి సెక్రటరీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పిల్లలకు తల్లిదండ్రులు ఇచ్చే గొప్ప ఆస్తి చదువు అని అన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం చదువు మీద ఏకాగ్రతతో పాటు క్రమశిక్షణతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు SMC చైర్మన్ వైస్ చైర్మన్ పాల్గొన్నారు.

సూర్య

ఆదివారం 08 డిసెంబర్, 2024

### తితిదే ఆధ్వర్యంలో భగవద్గీత శ్లోక

# కంఠస్థ పఠన పోటీలు

**తి.తి.దే.డాక్టర్ మల్లు వేంకటరెడ్డి**

**కర్నూలు డిసెంబర్ 07సూర్య న్యూస్** గీత జయంతిని పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ



ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే భగవద్గీత శ్లోక కంఠస్థ పఠన పోటీలకు ఈ సంవత్సరం 6వ అధ్యాయం ఆత్మ సంయమ యోగం నుండి పోటీలు నిర్వహిస్తున్నట్లు, అదేవిధంగా సంపూర్ణ భగవద్గీత కంఠస్థం చేసిన వారికి కూడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్య నిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. 6-7 తరగతులకు ఒక విభాగంగా, 8-9 తరగతులకు ఒక విభాగంగా, 6వ అధ్యాయము ఆత్మ సంయమ యోగంపై పోటీలు నిర్వహిస్తారు. అదేవిధంగా సంపూర్ణంగా భగవద్గీత శ్లోకాలు కంఠస్థం చేసిన వారికి 18 సంవత్సరాలు లోపు వారికి ఒక విభాగంగా,18 సంవత్సరాలు పైబడిన వారికి మరొక విభాగంగా మొత్తం నాలుగు విభాగాలుగా ఈపోటీలు నిర్వహించబడును. నాలుగు విభాగాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు నగదు రూపంలో అందించబడును. ఈ పోటీలు 8 వ తేదీ ఆదివారం ఉదయం 9-00 గంటల నుండి కర్నూలు జిల్లా వారికి కర్నూలు నగరం, సి.క్యాంపులోని టి.జి.వి.కళాక్షేత్రం నందు, 9వ తేదీన సోమవారం ఉదయం 9-00 నుంచి నంద్యాల జిల్లాకుగాను నంద్యాల పట్టణం, పద్మావతినగర్‌లోని శ్రీకృష్ణ మందిరం నందు వేరువేరుగా ఈ పోటీలు నిర్వహించబడును. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలల యాజమాన్యాలు ఇందుకు సహకరించ గలరని విజ్ఞప్తి చేశారు. విజేతలకు నగదు బహుమతితో పాటు తిరుమల తిరుపతి దేవస్థానములు నుండి ప్రశంసా పత్రం అందించబడునని తెలిపారు. పూర్తి వివరములకు 9059802265 నెంబర్ కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చు.

### విద్యతోనే సామాజిక పురోగతి - పాఠశాలలు

# సంస్కార కేంద్రాలుగా మారాలి

**కర్నూలు బ్యూరో డిసెంబర్ 07 సూర్య న్యూస్:** ఆలూరు మండలం మొలగవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు అధ్యక్షతన శనివారం



నిర్వహించిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో పాఠశాలకు చెందిన పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పూర్వ విద్యార్థి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ ప్రసాద్ మాట్లాడుతూ మానవ వనరులను సానపట్టి జాతికి ఉపయుక్తకరంగా తీర్చిదిద్దడంలో విద్య ముఖ్యపాత్ర వహిస్తుందన్నారు. ఉపాధి మార్గాలకే విద్య పరిమితం కారాదని దేశభక్తి, సేవాభావం ,సామాజిక బాధ్యత పట్ల స్పృహ కలిగించడం విద్య ఉద్దేశం కావాలన్నారు. అసిస్టెంట్ ఇంజనీర్ నాగభూషణం మాట్లాడుతూ విద్యాభ్యాసం తర్వాత సమాజంలో నిర్వహించబోయే పాత్రకు విద్యార్థులను ఉపాధ్యాయులు సంసిద్ధం చేయాలన్నారు. అనంతరం సర్పంచ్ మోహన్ రాజ్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్జనే ధ్యేయంగా చదువులపై దృష్టి నిలిపి సంస్కారము, నడవడిక, విద్యాబుద్ధులతో ఉన్న రీతి నుంచి ఉన్నత స్థితికి ఎదగడానికి కృషి చేయాలన్నారు. ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పట్టుదల ,ప్రణాళిక సమయపాలనతో జీవితంలో ఉన్నతంగా స్థిరపడవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి విజయభాస్కర్ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. వివిధ పోటీల్లో విజేతలైన తల్లిదండ్రులకు విద్యార్థులకు పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ సురేష్ , ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందర్నీ అలరించాయి.

# దేవస్థానంలో సుబ్రహ్మణ్యషష్ఠి పూజలు

**శ్రీశైలం(దేవస్థానం), డిసెంబర్ 07 సూర్య న్యూస్** మార్గశిర శుద్ధ షష్ఠిని పురస్కరించుకుని శనివారం రోజున ఆలయ ప్రాంగణములోని సుబ్రహ్మణ్యస్వామివారికి





(కుమారస్వామి వారికి) విశేష అభిషేకం, విశేష అర్చనలు తదితర కార్యక్రమాలు జరిపించబడ్డాయి. అదేవిధంగా శ్రీ సుబ్రహ్మణ్య హోమం కూడా జరిపించబడింది.కాగా లోకకల్యాణం కోసం ప్రతి మంగళవారం, షష్ఠి మరియు కృత్తికా నక్షత్రం రోజులలో సుబ్రహ్మణ్య స్వామివారికి విశేష అభిషేకం నిర్వహించ బడుతోంది. సుబ్రహ్మణ్యషష్ఠిని పురస్కరించుకుని ఈ పూజాదికాలతో పాటు హోమం కూడా నిర్వహించబడింది. ఈ పూజాదికాలకు ముందు లోక క్షేమాన్ని కాంక్షిస్తూ అర్చక స్వాములు సంకల్పాన్ని పఠించారు. దేశం శాంతి, సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించ కుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, అన్ని సామాజిక వర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఈ సంకల్పంలో పేర్కొనబడింది. సంకల్పం తరువాత పూజాదికాలు నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది.తరువాత సుబ్రహ్మణ్యస్వామివారికి శాస్త్రోక్తంగా అభిషేకం జరిపించబడింది.అనంతరం స్వామివారికి విశేష అలంకరణ, పూజాదికాలు జరిపించబడ్డాయి. తరువాత సుబ్రహ్మణ్యహోమం జరిపించబడింది.కాగా శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామివారి ఆరాధన వలన సంతానం లేనివారికి సత్సంతానం కలుగుతుంది. అదేవిధంగా వివాహం కానివారికి వివాహయోగం సిద్ధిస్తుంది. గ్రహదోషాలు ముఖ్యంగా రాహు, కేతు, కుజ దోషాలు మరియు సర్పదోషాలు నివారించబడుతాయి. ఋణబాధలు తీరి, శత్రుబాధలు తొలగిపోతాయి. న్యాయవివాదాలలో విజయం లభిస్తుంది. అనారోగ్యం తొలగి ఆరోగ్యం చేకూరి కోరికలు నెరవేరుతాయని పురాణాలు చెబుతున్నాయి.ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు, అర్చకస్వాములు, వేదపండితులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# గుత్తుల పుట్టు పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్

**పాల్గొన్న ఐ టి డి ఏ పీవో అభిషేక్**

**పాడేరు డిసెంబర్ 07 సూర్య న్యూస్:** ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ గుత్తుల పుట్టు ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల



ఆశ్రమ పాఠశాలలో జరిగిన మెగా టీచర్స్ పేరెంట్స్ మీట్ లో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా కార్యక్రమాలను గిరిజన విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నతంగా చదువుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు విద్యార్థుల చదువుపై శ్రద్ధ పెట్టాలని చెప్పారు. ఉపాధ్యాయులకు ఎంత బాధ్యత ఉందో తల్లిదండ్రులకు అంతే బాధ్యత ఉందని గుర్తు చేశారు. గత ఏడాది ఇదే స్కూల్లో సూపర్ 50 కార్యక్రమాన్ని అమలు చేశామని అన్నారు. గిరిజన విద్యార్థులు పదిలో మంచి మార్కులు సాధించి కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్ లో



చేరాలని సూచించారు. డిగ్రీ వరకు చదువుకోవాలని స్పష్టం చేశారు. 21 సంవత్సరాలు నిండే వరకు వివాహాలు చేసుకోకూడదని సూచించారు. ప్రతి విద్యార్థి ఉన్నతంగా చదువుకోవాలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని స్పష్టం చేశారు. కెరియర్ గైడెన్స్ పై నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.ఇంజనీరింగ్ ,మెడికల్, గ్రూప్ వన్, గ్రూప్ 2, వృత్తి విద్యా కోర్సులు, సివిల్స్ సర్వీసెస్ పై అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు తల్లిదండ్రులకు ప్రాజెక్ట్



అధికారి, స్వయంగా భోజనాలు వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఇన్చార్జ్ డిడి వెంకటరమణ, డిఎస్పి ప్రమోద్, సీఐ జీన బంధు పాఠశాలప్రధానోపాధ్యాయులు ప్రసాద్, ఉపాధ్యాయులు శేషాద్రి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జమాల్ బాషా, డాక్టర్ అబ్దుల్ బషీర్ , విద్య కమిటీ చైర్పర్సన్ పోతు రాస దాసమ్మ,తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

### మురుగునీటి సమస్యను...

# పరిష్కరించండి

**కాంగ్రెస్ నేత శ్రీనివాస్ రెడ్డి**

**పులివెందుల డిసెంబర్ 07సూర్య న్యూస్** పట్టణ పరిధిలోని వాసవీ కాలనీలో తిష్ట వేసిన మురుగు నీటి సమస్యను,పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార మాజీ ప్రతినిధి



వేలూరు శ్రీనివాసరెడ్డి, మండల సమన్వయకర్త కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డిలు డిమాండ్ చేశారు. వాసవి కాలనీని శనివారం వారు సందర్శించారు. ఈ సందర్భంగా కాలనీలో ప్రవహిస్తున్న మురుగు నీటిని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ అస్తవ్యస్తంగా ఉండటం వల్ల మురుగునీరు రోడ్లపైనే ప్రవహిస్తోందన్నారు. కొందరి ఇళ్లల్లోకి కూడా మురుగునీరు వెళ్లడంతో వారు అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఇంత అస్తవ్యస్తంగా ఉంటే అధికారులు ఏం చేస్తున్నట్లు అని వారు ప్రశ్నించారు. ఈ విషయాన్ని సదరు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. లేనిపక్షంలో సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నాకు ఉపక్రమిస్తామని వారు హెచ్చరించారు. కావున మున్సిపల్ అధికారులు స్పందిస్తారని శ్రీనివాస్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# సేవారత్న అవార్డుకు ఎంపికైన కృష్ణంరాజు

**విజయవాడలో అవార్డు స్వీకరించిన కృష్ణంరాజు**

**ఆత్రేయపురం డిశంబర్ 07సూర్య న్యూస్ :** పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరివాడుగా గుర్తింపు పొందిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం



గ్రామానికి చెందిన చేకూరి కృష్ణంరాజు కు ఉత్తమ జాతీయ సేవారత్న పురస్కారం లభించింది. అంతర్జాతీయ సామాజికవేత్తల దినోత్సవం పురస్కరించుకుని పాన్ ఇండియా సోషల్ కల్చర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడ హొటల్ ఐలాపురం లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో చేకూరి కృష్ణంరాజుకు ఈ అవార్డును పలువురు ప్రముఖుల చేతుల మీదుగా అందజేశారు. సీనియర్ రాజకీయవేత్తగా గుర్తింపు పొందిన కృష్ణంరాజు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు దీంతో పాన్ ఇండియా సోషల్ కల్చరల్ అసోసియేషన్ ఆయన సేవలకు గుర్తింపుగా ఉత్తమ జాతీయ సేవా పురస్కారం కు ఎంపిక చేశారు. ఈ పురస్కారాన్ని ఆంధ్రప్రదేశ్ మీడియా అకాడమీ మాజీ కార్యదర్శి ఎం బాలగంగాధర్ తిలక్ శ్రావణిస్ మీడియా ఎండి వెన్నం శ్రావణి, టిడిపి ఎన్నారై కోఆర్డినేటర్ చప్పిడి రాజశేఖర్, బిఆర్ సునీల్ కుమార్ , పాన్ ఇండియా సోషల్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు అద్దంకి రాజా చేతుల మీదుగా అందజేశారు. ఉత్తమ జాతీయ సేవా పురస్కారం స్వీకరించిన కృష్ణంరాజును పలువురు నాయకులు అభినందించారు.

# వివాహ శత సేవ కార్యక్రమాలు



**ఆత్రేయపురం డిశంబర్ 07సూర్య న్యూస్ :** వివాహ సతసేవ కార్యక్రమాలను అనూస్ స్వచ్ఛంద సేవ వారి నిర్వహించారు.మండలం ర్యాలి గ్రామానికి చెందిన అనూస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శ్యామ్ జాదుగర్ మెగా మ్యాజిక్ ఫ్యామిలీ వారసుడు లండన్ ఫిజియోథెరపీస్ట్ మోహిత్ సీతల వివాహం మార్చి 12న సందర్భంగా నిర్వహిస్తున్న వివాహ వంద సేవ కార్యక్రమంలో భాగంగా స్థానిక అనూస్ హొమ్ వద్ద ర్యాలి సందర్శించే భక్తులకు ఉచిత అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు.

### ఉర్దూ ఉన్నత పాఠశాలలో తల్లితండ్రుల,ఉపాధ్యాయులు

# ఆత్మీయ సమావేశం

**ప్రొద్దుటూరు డిసెంబర్ 07 సూర్య న్యూస్** స్థానిక పట్టణం మోడం పల్లె పురపాలక ఉర్దూ ఉన్నత పాఠశాల నందు శనివారం తల్లితండ్రుల ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం





ఏర్పాటు చేయడమైనది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి విఎస్ ముక్తియార్ మరియు టూటౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్. యు యుగంధర్ పాల్గొన్నారు. వి ఎస్ ముక్తియార్ మాట్లాడుతూ మేఘా పేరెంట్స్ టీచర్స్ మీట్ ఉపాధ్యాయులు పిల్లలకు మంచి బోధనలు ఇవ్వాలి అలాగే తల్లితండ్రులు వారి భవిష్యత్తు కొరకు చెడు వ్యసనాలకు పోకుండా చెడు అలవాట్లకు పోకుండా చూడాలి.టూ టౌన్ ఇన్స్పెక్టర్ యు యుగంధర్ మాట్లాడుతూ పిల్లలు మత్తు పదార్థాలు అలవాటు పడకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి అలాగే సెల్ ఫోన్ ఎంత అవసరమో అంతే వారికి ఇవ్వాలి. బైక్ రేసింగ్ అలవాటు చెడు వేసేవనాలు దూరం ఉండడానికి తల్లిదండ్రులు జాగ్రత్తలు వహించాలి ఉపాధ్యాయులు బోధించిన సిలబస్ ఇంటి దగ్గర చదువుకొని మంచి జ్ఞానం పెంపొందించుకోవాలని కోరారు ప్రధానోపాధ్యాయులు ఇమామ్ హుస్సేన్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి పిల్లల భవిష్యత్తు కొరకు టీచర్స్ తక్కువ ఉన్నారు కాబట్టి వెంటనే అధికారులు టీచర్స్ కు అపాయింట్మెంట్ చేయాలని కోరారు"ఈ కార్యక్రమం లో అతిథులకు సత్కరించారు. 800 మందికి భోజన ఏర్పాట్లు చేయడమైనది.ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ 2. శోభారాణి. టౌన్ బ్యాంకు ఉపాధ్యక్షులు ఖలీల్. ప్రధానోపాధ్యాయులు ఇమామ్ హుస్సేన్. మన ప్రజా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎండిఅయూబ్ ఖాన్. విశ్రాంత ఉపాధ్యాయులు గౌస్ లాజం. విద్యా కమిటీ చైర్మన్ లాల్ బాషా. వైస్ చైర్మన్. రహీమున్నీసా. గౌస్ మొహిద్దిన్. ఉపాధ్యాయులు, తల్లితండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

### శ్రీఅయోధ్య రామాలయ మందిర ఆలయానికి భూమి పూజ చేసిన

# ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు

**రాయదుర్గం డిసెంబర్0 7 సూర్య న్యూస్ :** బిటిపి లేఔట్ లో నూతన శ్రీ అయోధ్య కల్యాణ సీతారామాలయానికి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు భూమి పూజ నిర్వహించారు. శనివారం రాయదుర్గం బిటిపి లేఔట్ లో భక్తులు అర్చకుల మధ్య వేదమంత్రాలతో బొడ్రాయి నిర్మాణ స్థాపన నిర్వహించారు. ప్రజల ఆరాధ్య దైవంగా పూజింపబడుతూ శ్రీరాముని నామస్మరణతో, ప్రభుత్వ వైపుకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూదైవ రూపంలో ఉన్న మానవుడు లేదా మానవ రూపంలో ఉన్న శ్రీరాముడు కలియుగ దైవం అన్నారు అన్నారు.జీవితంలో ఎన్ని రకాల కష్టాలు ఎదుర్కొంటాడో అన్ని రకాల కష్టాలను అనుభవించిన మహనీయుడు శ్రీరాముడని పేర్కొన్నారు. కులాలకు మతాలకు అతీతంగా అన్ని సారాంశాలను బోధించే నీతిని మంచిని గుర్తించాలని హితువు పలికారు. గత తెలుగుదేశం పరిపాలనలో రాయదుర్గం నియోజకవర్గంలో హిందూ ముస్లిం, క్రైస్తవులను ఒకే తాటిపై నడుపుతూ అందరికీ తమ తమ ఆచారంగా, ఆరాధ్యంగా దైవంగా పూజింపబడుతున్న దేవాలయాల నిర్మాణానికి సహకరించామన్నారు.ఈ ప్రాంతంలోపవిత్రమైన



కార్యక్రమం చేయడానికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. సమాజంలో భక్తి భావనలను ఆధ్యాత్మిక చింతనను పెంచినప్పుడే మనుషులు మానవతా విలువలతో జీవించడానికి సాధ్యమవుతుందన్నారు. మంచి సమాజం నిర్మాణం కావాలి మనుషులందరూ కూడా నైతిక విలువలతో బతకాలని ప్రగాఢంగా కోరుకున్న మహర్షి వాల్మీకి, శ్రీరాముడన్నారు.సమాజంలో మానవతా విలువలు, నైతిక బాధ్యతలు, సురక్షిత పరిపాలన కోసం శ్రీరామచంద్రుడు



ఆదర్శమన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ పోరాల శిల్ప, బండి క్రిష్టప్ప, కౌన్సిలర్లు శారద, లావణ్య, సీనియర్ వైద్యాధికారి గోపాలరావు, ఆలయ కమిటీ అధ్యక్షులు బంగి ఉమాశంకర్, ఉపాధ్యక్షులు లక్ష్మన్న, ట్రెజరర్ బాబు, ప్రచార కార్యదర్శులు పథకమూరి ప్రకాష్ ,నవకోటి, సభ్యులు నాగరాజు రాజులు శీను తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# వైభవంగా భగవద్గీత కంఠస్థ పోటీలు

**కర్నూలు డిసెంబర్ 07సూర్య న్యూస్** నగర శివారులోని జి పుల్లారెడ్డి నగర్ లోని విజ్ఞాన పీఠం లో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కర్నూలు నగరంలోని 30 పాఠశాలకు చెందిన 900 మంది విద్యార్థులతో గీతా జయంతి సందర్భంగా సామూహిక భగవద్గీత గానం జరిగింది. శ్రీమద్ భగవద్గీత ను మించిన గొప్ప మానసిక శాస్త్రం ఎక్కడ ఉండదని అన్నారు ఎవరైతే తమ మనస్సును నిగ్రహించుకుంటారో వారికి మనసు మిత్రుడు గా ఉంటుంది, నియంత్రించలేని మనసు శత్రువు అవుతుందని, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు నంది రెడ్డి సాయి రెడ్డి అన్నారు. శ్రీమద్ భగవద్గీత ఉపనిషత్తుల సారమని విజ్ఞాన పీఠం అధ్యక్షులు డాక్టర్ రామకృష్ణయ్య తెలియజేశారు.





సభాధ్యక్షులుగా మాణిక్య రెడ్డి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా వివిధ పాఠశాల నుండి వచ్చిన విద్యార్థులకు తరగతి వారీగా భగవద్గీతలోని పదవ అధ్యాయము శ్రీ విభూతి యోగములు కంఠస్త పోటీలు నిర్వహించడం జరిగింది. ప్రతి తరగతిలో అత్యుత్తమంగా శ్లోకాలు తెలిపిన 12 మంది విద్యార్థులకు మొత్తం 100 బహుమతులను విద్యార్థులకు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మద్దిలేటి, ఈపూరి నాగరాజు, జంపాల రాధికారు, చంద్రమోహన్, మాధవ స్వామి, రామిరెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, శ్రీనివాసులు, రణధీర్ రెడ్డి, స్వర్ణలత , రేణుక,సుదర్శన్ రావు ఈ సోమయ్య,వంశీ రాఘవ రాజశేఖరరెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న
# కూటమి నాయకులు

**కుక్కునూరు డిసెంబర్ 07 సూర్య న్యూస్** : మండలంలో గల పాఠశాలలో శనివారం నాడు ఆత్మీయ సమావేశంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి తండ్రులు సమక్షంలో జరిగింది. ఈ కార్యక్రమంనీకి స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.అనంతరం ఈ ఆత్మీయ సమ్మేళనం లో భాగంగా కుక్కునురు మండలం లో అనేక



స్కూళ్లలో సందర్శించారు. అందు లో భాగంగా ముందుగా ఎంపీపీ స్కూల్ రామ సింగారం అలాగే గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహం నందు కెజిబివి స్కూల్, స్థానిక జిల్లా పరిషత్ స్కూల్ నందు హాజరు కావడం జరిగినది. ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు ములిశెట్టి నాగు మాట్లాడుతూ విద్యార్థులు చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ,ఆహారం విషయంలో నాణ్యత పాటించాలని ఉపాధ్యాయులుని కోరారు. అలానే కుక్కునూరు మండల వ్యాప్తంగా ప్రభుత్వం పాఠశాలలో పదవ తరగతి లో ప్రతిభ కనబరిచిన వారికీ రూ 10,000 రూపాయలు నగదు మొదటి ప్రైజ్ ఇస్తానని హామీ ఇచ్చారు.అదేవిధంగా జనసేన అధ్యక్షులు ములిశెట్టి యుగంధర్ మాట్లాడుతూ తల్లికి వందనం త్వరలో అమలు అవుతుంది అని అందరూ కూడా తప్పకుండా విద్యార్థులు 75 శాతం హాజరు నమోదు అయ్యేలా తల్లీతండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపి 100 కు 100 శాతం అందరికి వచ్చేలా కృషి చెయ్యాలి అని కోరారు. అలానే మండలంలో 10 తరగతి ద్వితీయ ప్రతిభ కనబరిచిన విద్యార్థికి రూ.5000 రూపాయల నగదు ఇస్తాను అని హామీ ఇస్తూ ఈ సందర్భంగా తెలియజేసారు.అందుకు అనుగుణంగా పేరెంట్స్ అందరు కూటమి నాయకులకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల అధ్యక్షులు, స్థానిక ఎంపీటీసీ ములిసెట్టి నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు కోటగిరి సత్యనారాయణ , చుంచు సత్యనారాయణ జనసేన మండల అధ్యక్షులు యుగంధర్, ఉపాధ్యక్షులు మంత్రి గోపాలకృష్ణ,వెంకన్న బాబు బిజెపి కోశాధికారి లక్ష్మాచార్యులు, స్కూల్ చైర్మన్ గంధం నాగరాజు,శీలం లక్ష్మయ్య, పాదం రాము, జగదీష్ రామ శెట్టి మోహన్ రావు,నకిరికంటి భాస్కర్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం

**మంత్రాలయం అక్టోబర్07సూర్య న్యూస్** : మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ సమావేశం శనివారం ఘనంగా



నిర్వహించారు. ఈ సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు సర్కిల్ ఇన్స్పెక్టర్ రామాంజులు, పాల్గొన్నారు. సిఐ మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ముఖ్యంగా డ్రగ్స్ కు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన ఒక కార్యక్రమంలో విద్యార్థుల ప్రతిభకు ముగ్దులై విద్యార్థులకు మెమొంటోలను అందించి ఘనంగా సన్మానించారు. విద్యార్థి లోకం కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు వరదరాజులు మరియు హసీనా మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు తప్పకుండా చదివించాలని సభాముఖంగా కోరారు. తల్లిదండ్రులకు భోజన అనంతర కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ నర్సింలు ఎంపీటీసీ సభ్యులు మేకల వెంకటేశు,శివ గార్లతో పాటు ప్రధానోపాధ్యాయులు అంపయ్య మరియు ఉపాధ్యాయులు గోట్ల చంద్రశేఖర్, విటోబరావు,రామన్న,గోపాలు భూషణ్,రాజశేఖర్, హరి, అన్వర్,ఉమామహేశ్వరి, వీణ కుమారి, ప్రసన్న కుమారి,సుల్తాన్ బీ పాల్గొన్నారు.





## విద్యార్థుల ప్రగతి విషయంలో తల్లిదండ్రులు
# నైతిక ప్రవర్తన బాధ్యతతో మెలగాలి

**హొళగుంద డిసెంబర్ 07సూర్య న్యూస్:** మండలంలోని అన్నీ పాఠశాలల్లో తల్లిదండ్రుల ఉపాధ్యాయ సమావేశాలు ఆయా



పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎంఈఓ 1,2- జగన్నాథమ్, సత్యనారాయణ ,ఎస్ఎంసి చైర్మన్లు ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హొళగుంద నందు ఏర్పాటు చేసిన పిటిఎం మీటింగ్లో ముందుగా ఆలూరు తాలూకా తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్, అలాగే ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి, జడ్పిటిసి బావ కురువ శేషప్ప, ఎంపీపీ తనయుడు ఈసా, పంచాయతీ సర్పంచ్ చలువాది రంగమ్మ, తనయుడు పంపాపతి,సెక్రటరి రాజశేఖర్ గౌడ్, ఎస్ఎంసి చైర్మన్ ద్వారకానాథాచారి, హెచ్ఎం నజీర్ అహ్మద్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఇప్పటికే పాఠశాలలకు మెరుగైన ఏర్పాట్లను అందివ్వటం కోసం ఎన్నో రకాల ప్రణాళికలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆలూరు చరిత్ర ఇన్చార్జి వీరభద్ర గౌడ్ అన్నారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విద్యార్థుల బెంచీల కోసం 21 బెంచీలను తాను అందిస్తున్నట్లు పేర్కొన్నారు.అలాగే ఇప్పటిదాకా పూర్వ విద్యార్థులైన మిక్కిలినేని శివప్రసాద్, కట్టాచారి, ఎస్ఎస్వీ షబ్బీర్,మరియు తదితరులు సైతం తమవంతుగా సహాయ సహకారాలు అందిస్తున్నారనీ, అలాగే ఇప్పుడు కూడా విద్యార్థుల తల్లిదండ్రులు మరియు పాఠశాల పూర్వ విద్యార్థులు సహాయ సహకారాలు అందించాలని వారుకోరారు.

**జిల్లాల్లోనే ఎంతో ప్రాముఖ్యతను చూరగొన్న హొళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల- ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి**

జిల్లాలోని హొళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు కన్నడ ఇంగ్లీష్ ఉర్దూ మాధ్యమాలతో గతంలో ముందస్తుగా ఉందని అలాగే ఇప్పుడు కూడా సీబీఎస్ఈ సిలబస్ నందు కూడా సుమారు 2000 పైగా విద్యార్థులు 48 మంది



పాఠశాల సిబ్బందితో జిల్లాలోనే అగ్రగామిగా ఉందని ఎమ్మెల్యే విరుపాక్షి అన్నారు. అంతేకాకుండా పాఠశాలలో క్రమశిక్షణ



విద్యా బుద్ధులతో విద్యార్థులు సైతం ఎంతో నేర్పరితనంగా పాఠశాలలో విద్యనభ్యసించటం ఎంతో గొప్ప విషయమని విద్యార్థుల క్రమశిక్షణ పట్ల ఎమ్మెల్యే మాట్లాడారు. పాఠశాలలో ఇప్పటికే ఎన్నో సమస్యలు ఇబ్బడి ముబ్బడిగా ఉన్నాయని, గత ప్రభుత్వంలో పాఠశాల అభివృద్ధి కోసం నాడు నేడు పథకం ద్వారా పాఠశాల రూపురేఖలు మార్చిన ఘనత వైకాపా ప్రభుత్వందని అన్నారు.ప్రస్తుతం పాఠశాలలో నెలకొన్న సమస్యలను కూటమి ప్రభుత్వం పరిష్కరించేందుకు కృషి చేయాలని అలాగే విద్యావ్యవస్థలో సమూల మార్పునకు కృషి చేయాలని ఆయన అన్నారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు, మరియు ఉపాధ్యాయుల పనితీరుపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.

**మండలంలోని అన్ని పాఠశాలలలో ఘనంగా పిటిఎం సమావేశం - ఎంఈఓ- 1,2 జగన్నాథం సత్యనారాయణ...**

మండలంలోని 26 ప్రాథమిక పాఠశాలలో ఐదు ప్రాథమికోన్నత పాఠశాలలో ఆరు జిల్లా పరిషత్ పాఠశాలలో కేజీబీవీ పాఠశాలలో ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల సమావేశం మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడిందని ఎంఈఓ లు తెలిపారు. కొత్తపేట గ్రామంలో జరిగిన పిటిఎం సమావేశానికి మండల తహసిల్దారు కే సతీష్ పాల్గొన్నారనీ, కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో



మండల ఎంపీడీవో విజయ లలిత గ్రామ సర్పంచ్ తనయుడు చలవాది పంపాపతిలు, రాజీవ్ నగర్ ప్రాథమిక పాఠశాలలో ఎంపీటీసీ శేఖమ్మ, ఉర్దూ పాఠశాలలో ఎంపీపీ నూర్జహాన్ తనయుడు ఈసా, గజ్జహల్లి పాఠశాలలో ఎంఈఓలు, సత్యనారాయణ ,కడివెల్ల జగన్నాథం మార్లమడికి పాఠశాల మరియు తదితర పాఠశాలలలో ఎస్ఎంసి చైర్మన్లు ప్రధానోపాధ్యాయులు ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసినట్లు ఎంఈఓ లు తెలిపారు.

**ప్రత్యేక ఆకర్షణగా తల్లిదండ్రుల ఆటల పోటీలు...** పిటీఎం పాఠశాలలో ప్రత్యేక ఆకర్షణగా విద్యార్థుల తల్లిదండ్రుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టగ్ ఆఫర్ వార్, ముగ్గుల పోటీలు తదితర పోటీలు ఆకర్షణగా నిలిచాయి ఇందులో వెలసిన విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక బహుమతులను ఆయా పాఠశాలల నిర్వాహకుడు అందజేశారు. తల్లిదండ్రులకు విద్యార్థులు ప్రగతి నైతిక ప్రవర్తన మరియు వారి భవిష్య ప్రణాళికలు గూర్చి ఉపాధ్యాయులు సమగ్ర వివరాలను అందించారు. అలాగే తల్లిదండ్రులు సైతం విద్యార్థుల ప్రగతి కోసం ఏ విధంగా సహకారం అందించాలో సమావేశంలో మాట్లాడారు. అంతేకాకుండా, పాఠశాలల మరియు విద్యార్థుల అభివృద్ధి కోసం మండలంలో పాత్రికేయుల పాత్ర కూడా ఎంతో ప్రశంసనీయమని హెచ్ఎం నజీర్ అహ్మద్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజా పంపన్నగౌడ్, అబ్దుల్ సుభాన్, వివిధ పార్టీల నేతలు షఫి ఉల్ల, కన్నారావు, దుర్గాప్రసాద్,ముఖ్యంగా ఆయా పాఠశాలల ఎస్ఎంసి చైర్మన్లు ఎస్ఎంసి డైరెక్టర్లు, పాఠశాల హెచ్ఎంలు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులు ముఖ్య నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగలా "మెగా పేరెంట్స్ టీచర్స్ డే"

**గోపాలపురం డిసెంబర్ 07 సూర్య న్యూస్:** నాణ్యమైన గుణాత్మక విద్య సర్కారు బడుల్లోనే ఉపాధ్యాయులు అందిస్తున్నారని, .డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి .ఉమామహేశ్వరి అధ్యక్షతన "మెగా పేరెంట్స్ టీచర్స్ డే" ఘనంగా నిర్వహించారు. శనివారం బిఆర్ అంబేద్కర్ గురుకుల ఆశ్రమం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ .రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఒక పండుగ వాతావరణం లో "మండలం లోని . ఉన్నత పాఠశాలలో ఎంపీపీ ఎలిమిటర్ స్కూల్లో మెగా. పేరెంట్స్ డే" నిర్వహించాలని, ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడానికి . విద్యార్థులలో ఉన్న సామర్థ్యాలు, పాఠశాలలలో ఉన్న భౌతిక, మౌలిక వసతులు, "హొలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డ్స్" విద్యార్థులతో వివిధ రకాల సాంస్కృతిక , క్రీడలు ఆడించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. నేడు 'ప్రభుత్వ పాఠశాల'లను కార్పొరేట్ స్కూల్స్ దీటుగా విద్యాబోధన అందిస్తున్నారని, విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను సర్కారు బడిలో చేర్పించి విద్యార్థుల భవితకు బంగారు బాటలు వేయాలని అన్నారు. ఉన్నత విలువలతో కూడిన గుణాత్మక విద్య ప్రభుత్వ పాఠశాలలోనే అందుతుందని అన్నారు., ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అభ్యసించి అంచెలంచెలుగా ఎదుగుతూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు.. ఈ కార్యక్రమంలో చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ జి క్రాంతి లాల్, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ వివో కె నాగలక్ష్మి, స్కూల్ సిబ్బంది. విద్యార్థుల తల్లిదండ్రులు మానవతా చైర్మన్ జొన్నలగడ్డ రాంబాబు, మద్దిపాటి. గంగరాజు, దాతలు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్స్, సీఆర్పీ కొయ్య నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థులు ఒదుగుతూ ఎదగాలి

**ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య**

**జగ్గయ్యపేట డిసెంబర్ 07 సూర్య న్యూస్** తల్లితండ్రులను, ఉపాధ్యాయులను, పెద్దలను, గౌరవించి విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆకాంక్షించారు. శనివారం జగ్గయ్యపేట నియోజక వర్గంలో షేర్ మహమ్మద్ పేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పేరెం ట్స్ , టీచర్స్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే తాతయ్య మాట్లా డుతూ విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులను గౌరవించి మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదిగేందుకు రాష్ట్రవ్యాప్తంగా టీచర్స్, పేరెంట్స్ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారని అన్నారు.రాష్ట్రంలోని విద్యార్థులను వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను అనుసంధానం చేసే విధంగా ఈ కార్యక్రమం ఏర్పాటయిందన్నారు.ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. విద్యార్థులకు రుచికరమైన భోజనం, బట్టలు, పుస్తకాలు, నాణ్యమైన విద్య అందించి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కల్పించే ఈ అవకాశాలన్నీ విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. విద్యార్థుల తల్లిదం డ్రులు తమ పిల్లల నడవడిక వారు సాధించే మార్కులు తదితర విషయాలపై దృష్టి సారించి తన పిల్లలు మంచి మార్గంలో నడిచే విధంగా చూడాలన్నారు. ప్రస్తుతం కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడం జరిగిందని విద్యార్థులు బాగా చదివి తమ తల్లిదండ్రులకు తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## యుద్ధంలో మరణించిన అమరవీరులు,
# మాజీ సైనికుల కుటుంబాలకు అండగా నిలుద్దాం

**ఫ్లాగ్ డే ఫండ్ కోసం విరాళం అందజేసిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు డిసెంబర్ 07 సూర్య న్యూస్** యుద్ధంలో మరణించిన అమరవీరులు, మాజీ సైనికుల కుటుంబాలకు



అండగా నిలుద్దామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పిలుపునిచ్చారు. శనివారం సాయుధ దళాల పతాక దినోత్సవ సందర్భంగా తన క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ ఫ్లాగ్ డే ఫండ్ కోసం విరాళం అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాయుధ దళాల అమరవీరుల గౌరవార్థం ప్రతి ఏటా డిసెంబరు 7న సాయుధ దళాల పతాక దినోత్సవం నిర్వహిస్తారన్నారు. కన్నవారికి.. ఉన్న ఊరికి దూరంగా



ఉంటూ.. మాతృభూమి రక్షణకు నిరంతరం సేవలందించేది సైనికులే అని కలెక్టర్ పేర్కొన్నారు..శత్రుసైన్యం భారత భూభాగంలో అడుగు పెట్టకుండా తమ ప్రాణాలు పణంగా పెడతారని, దేశం కోసం ఇంత చేసిన వారికి చేయూత అందించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా గుర్తించాలని కలెక్టర్ పేర్కొన్నారు.త్రిసాయుధ దళాల సేవలు కీలకమని, దేశ సేవలో వీర జవానుల సేవలు మరువలేనివన్నారు.యుద్ధంలో



మరణించిన సైనికులు, మాజీ సైనికుల సంక్షేమార్ధము ఏర్పాటు చేసిన ఫ్లాగ్ డే నిధికి విరాళాలు అందిస్తున్న ప్రజలందరికి కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమాధికారి ఎస్. ఆర్. రత్న రూత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య

ఆదివారం 08 డిసెంబర్, 2024

# కడివెల్ల మోడల్ స్కూల్లో పేరెంట్స్ మీట్‌లో పాల్గొన్న సీఐ

**విద్యార్థులకు ఉపాధ్యాయులకు దిశానిర్దేశం**

**ఎమ్మిగనూరు డిసెంబర్ 07 సూర్య న్యూస్** :ఎమ్మిగనూరు నియోజకవర్గం కడివేల గ్రామంలో మోడల్ స్కూల్లో పాఠశాల నందు శనివారం నాడు ఘనంగా తల్లిదండ్రులు టీచర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రూరల్ సీఐ,తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లల చదువును తల్లిదండ్రులు నిత్యం పర్యవేక్షించాలని" రూరల్ సీఐ తెలిపారు.వారు స్మార్ట్‌ఫోన్లకు బానిసలుగా మారకుండా జాగ్రత్త పడాలి. డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి. మానవ సంబంధాలను నాశనం చేసే డ్రగ్స్‌కు సమాజంలో చోటుండకూడదన్నారు. ఈగల్ పేరుతో డ్రగ్స్ నిరోధక వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేశారని, ఈ ప్రమాదాన్ని కఠినంగా అణచివేస్తామన్నారు.విద్యార్థులు డ్రగ్స్ ప్రమాదాన్ని తెలుసుకుని ఈ పోరాటంలో భాగస్వాములు కావాలి అంటూ రూరల్ సీఐ పిలుపునిచ్చారు. డ్రగ్స్ వ్యతిరేక పోరాటం పాఠశాల స్థాయి నుంచే ప్రారంభమవ్వాలని రూరల్ సీఐ తెలిపారు.



## వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం అవమానించిన గుర్తు తెలియని దుండగులను శిక్షించాలి

**ఎమ్మిగనూరు టౌన్ డిసెంబర్ 07 సూర్య న్యూస్** : ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు పట్టణంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కూడలి నందు రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని అవమానించిన గుర్తు తెలియని దుండగులను శిక్షించాలని ఎమ్మిగనూరు పట్టణ సిఐ కి వైయస్ఆర్ సిపి శ్రేణులు ఫిర్యాదు చేసి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వైయస్ఆర్ సిపి వీరశైవ లింగాయత్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వై రుద్ర గౌడ్ మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణం నందు మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ని గుర్తుతెలియని వ్యక్తులు అవమానించడం జరిగింది ఇలాంటి హేయమైన చర్యలను ఖండిస్తున్నాము మహనీయుల విగ్రహాలను అవమానించడం చాలా బాధాకరమని ఈ దుశ్చర్యకు పాల్పడిన దుండగులను పోలీసు వారు వెంటనే పట్టుకుని విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఎమ్మిగనూరు పట్టణ సిఐ కి ఫిర్యాదు చేయడం తెలిపారు. ఈ కార్యక్రమంలో, మాజీ రాష్ట్ర షాప్ నెట్వర్క్ చైర్మన్ మాచాని వెంకటేష్, మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ యు కె రాజశేఖర్, కౌన్సిలర్లు ఖాసిం బెగ్, శివ ప్రసాద్,నీలకంఠ, ఇన్చార్జిలు మాధవస్వామి, సోమేశ్, చంద్రశేఖర్, వడ్డే వీరేష్,సయ్యద్ ఫయాజ్,అల్తాఫ్, గురువ మాభాష, గడ్డం అంజి,బసరకోడు రమేష్, డిష్ రఫిక్, హనీఫ్, షేక్ చాంద్, వినయ్ రెడ్డి, మల్లికార్జున, ప్రకాష్ రెడ్డి, సూర్య ప్రకాశ్ రెడ్డి, మల్లికార్జున, వీరారెడ్డి, చంద్రశేఖర్, నబి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

**అనంతగిరి డిసెంబర్ 07సూర్య న్యూస్** : మండల పరిధిలో ని కివర్ల పంచాయతీ పూతికపుట్టు గ్రామం లో ఘనంగా మెగా తల్లిదండ్రులు & సమావేశం సమావేశం ఆరు నెలల్లో ప్రభుత్వం విద్యాశాఖలో ఎన్నో మార్పులు తీసుకు వచ్చింది. విద్యాశాఖ మంత్రి లోకేష్ పక్కాప్రణాళికతో ప్రక్షా ళన చేస్తున్నారు. పిల్లలకు టీచర్స్ కు మధ్య అవినాభావ సంబంధం ఉండాలి.పిల్లల యొక్క ఆరోగ్యంపై కూడా విద్యాశాఖ దృష్టి పెట్టింది.పిల్లలకు తొలి గురువు అమ్మ ప్రభుత్వ పాఠశాలలో నిపుణులైన ఉపాధ్యాయులు ఉంటారు.తల్లిదండ్రులు పిల్లలను క్రమశిక్షణతో పెంచాలి.పిల్లలు ఇప్పుడు సెల్ ఫోన్ అధికంగా వినియోగిస్తున్నారు. పిల్లలకు చదువులు చెప్పడం ఒక్కటే టీచర్స్ బాధ్యత కాకుండా వ్యవహారశైలిని కూడా పరిశీలించాలి. పిల్లలు గంజాయికి విపరీతంగా బానిసలు అవుతున్నారు. పిల్లలను తల్లిదండ్రులు-ఉపాధ్యాయులు నిరంతరం పరిశీలించాలి. పిల్లలు కూడా గంజాయి మత్తులో విచక్షణారహితంగా వ్యవహరిస్తారు. మన పిల్లలను-మనమే జాగ్రత్తగా చూసుకోవాలి ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తే, పిల్లలకు బాధ్యత ఉంటుంది.ఉపాధ్యాయులు విద్యార్థుల నైతిక విలువలపై దృష్టి సారించండి రానున్న కాలంలో పాఠశాలను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలోతల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆత్మీయ సమావేశంలో సర్పంచ్ గంగాదేవీ

**కెజీబీవి,సాయినగర్,బాబుజగ్జీవన్ రాం నగర్ పాఠశాలలో విద్యార్థులతో మమేకం: రాష్ట్ర మంత్రి సవితమ్మ**

**సోమందేపల్లి డిసెంబరు07 సూర్య న్యూస్** రాష్ట్ర వ్యాప్తంగ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులతో,వారి తల్లిదండ్రులతో ఆత్మీయ సమావేశం శనివారం జరిగాయి,ఇందులో భాగంగ శనివారం స్థానిక మేజర్ పంచాయితీ సర్పంచ్ గంగాదేవి నరసింహమూర్తి పలు పాఠశాలల్లో హజరయ్యారు, ఇందులో భాగంగ పాపిరెడ్డిపల్లి లోనీ కేజీబీవి, సాయినగర్, బాబుజగ్జీవన్ రాం లోని పాఠశాలల్లో నిర్వహించిన ఆత్మీయ సమావేశానికీ సర్పంచ్ గంగాదేవీ ముఖ్య అతిథిగ హజరయ్యారు,ఈ సందర్భంగ ఆమే మాట్లాడుతు నేటి కాలం విద్యార్థులకు సకల సదుపాయాల ఉన్నతమై విద్య లభిస్తోందని, మా చిన్నతనంలో చదువు ఎంతో ఆముల్యమైనదన్నారు,నాడు మా తల్లీదండ్రులు మమ్మల్ని చదివించడానికి ఎన్నో కష్టనష్టాలు ఎదుర్కున్నారని,మీకు నేడు అలాంటి కష్టం రాకూడదనీ మీ తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు నిర్విరామంగ కష్టపడుతున్నారని,మీకు భోజనం నుండి బట్టలు,షూలు,పార్య బుస్తకాలు,మంచి బెంచీలు,నూతన పాఠశాలల్లో విద్యా బోధనలు జరుగుతున్నాయని,మీ అందరు కష్టపడి కాకుండా మీ గురువుల శ్రమని,మీ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి,బాగా చదివి మీ అందరు ఉన్నత స్థానానికీ వెళ్ళి,మన గ్రామానికి,మీ పాఠశాలలకు,మీ తల్లిదండ్రులకు మంచి పేరు,గుర్తింపు తీసుకురావాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ, ఉపాధ్యాయూనీలు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గోన్నారు.





# ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మెలగాలి

**ఘనంగా పేరెంట్స్ కమిటీ సమావేశం**

**చిలమత్తూర్ (రూరల్ )డిసెంబర్ 07సూర్య న్యూస్** రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వంలో విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు ఉపాధ్యాయుల మధ్య ఓ ఆత్మీయ సమావేశం మండల పరిధిలోని పాతచామలపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు.ఎంపీపీ మెయిన్ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు గిరిజ మేడం ఆధ్వర్యంలో నిర్వహించారు. కూటమి ప్రభుత్వం స్కూళ్లల్లో కొత్త ప్రయోగానికి శ్రీ కారం చుట్టిందన్నారు.. ప్రతి విద్యార్థికి తల్లిదండ్రుల సమక్షంలో సమగ్ర ప్రగతి పత్రం (ప్రోగ్రెస్కార్డు) అందించాలని నిర్ణయించింది.దీన్ని పండుగలా నిర్వహించారు . స్కూల్ కమిటీ చైర్మన్ గుడిబండ భాస్కర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ప్రభుత్వ స్కూళ్లల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు అంటూ అందించడం లేదు. దీనివల్ల పిల్లలు ఎలా చదువుతున్నారు... ఏఏ సబ్జెక్టుల్లో వెనుకబడి ఉన్నారు, ఎన్ని మార్కులు వస్తున్నాయి, అసలు విద్యార్థులు స్కూళ్ళకు రెగ్యులర్ గా వెళుతున్నారా లేదా అన్న విషయాలు తల్లిదం డ్రులకు పూర్తిగా తెలియపరచారు. వీటిని విద్యార్థి సమక్షంలోనే తల్లిదండ్రులకు తెలియజే యాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీని వల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య ఓ ఆత్మీయ వారధి ఏర్పడేందుకు దోహదప డుతుందని ప్రభుత్వం భావించిందన్నారు. పిల్లలకు తల్లిదండ్రులు ఇచ్చే ఆస్తి విద్య పాఠశాల పేరెంట్స్ కమిటీ ఉపాధ్యాయుల మధ్య ఆత్మీయ సమావేశంలో కమిటీ సభ్యురాలు కళ్యాణి మాట్లాడుతూ పిల్లలకు తల్లిదండ్రులు ఇచ్చే గొప్ప ఆస్తి చదువు అని అన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం చదువు మీద ఏకాగ్రతతో పాటు క్రమశిక్షణతో ఉండాలన్నారు పిల్లలతల్లులు ముగ్గుల పోటీలలోపాల్గొని పోటీలో పాల్గొన్న జి గంగాదేవి,మమత,లక్ష్మీదేవి, కళ్యాణి, అనిత, వీరికి ప్రత్యేక బహుమతులు ప్రధానోపాధ్యాయులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.






## ఎంపీడీఓ కార్యాలయంలో జాబ్ మేళ

**వచ్చిన ఉద్యోగాలని సద్వినియోగం చేసుకోండి**

**ఎంపీడీఓ నగేష్ కుమారి**

**విడవలూరు డిసెంబర్ 07 సూర్య న్యూస్** : మండలములోని నిరుద్యోగ యువతీ యువకుల కు ఉద్యోగం కల్పనకు పలు కంపినీ లు శనివారం ఇంటర్వ్యూ లు నిర్వహించడం జరిగింది దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ నగేష్ కుమారి అన్నారు. విడవలూరు మండలం లోని పలు గ్రామాలు నుండి నిరుద్యోగులు హాజరు అయ్యారు. ఎవరి స్కిల్స్ ను బట్టి ఉద్యోగఅవకాశాలు కల్పించినట్లు అన్నారు. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చొరవతో జాబ్ మేళా నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర టీడీపీ నేత చెముకులు చైతన్య అన్నారు. టీడీపీ కన్వినర్ చెముకులు శ్రీనివాసులు, ఐటీ డి పి కార్యదర్శి సత్యమ్ రెడ్డి, స్థానిక టీడీపీ నాయకులు పాశం శ్రీహరి రెడ్డి, బెజవాడ గోవర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## విద్యార్థులు నైతిక ప్రవర్తనతో మెలగాలి

**ప్రత్యేక ఆకర్షణగా విద్యార్థి తల్లిదండ్రులకు ముగ్గులు పోటీలు**

**హాలహర్వి డిసెంబర్ 07 సూర్య న్యూస్:** విద్యార్థులను ప్రతి ఒక్క తల్లిదండ్రులు ప్రోత్సహించి, నైతిక ప్రవర్తన బాధ్యతతో మెలిగేలా చూడాలని హెచ్ఎం టీవీ సౌజన్య అన్నారు.శనివారం మేదేహాల్ గ్రామం ప్రాథమిక పాఠశాల్లలో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశానికి టిడిపి మండల కన్వీనర్ సుధాకర్, మండలం క్లస్టర్ పచ్చర్లపల్లి పాల్ రెడ్డి,ఉమాకాంత్ స్వామి విద్యార్థులు గులాబీ పూలు ఇచ్చి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా టీడీపీ మండలం కన్వీనర్ సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థి తల్లిదండ్రులు విద్యార్థులను బాధ్యతగా తీసుకొని హాజర్ శాతం పెంచాలన్నారు.అంతే కాకుండా పాఠశాల మరియు విద్యార్థుల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.ఉపాధ్యాయుల కొరతను పై అధికారులకు దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామన్నారు.ఆనంతరం విద్యార్థులు తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.గెలిచిన వారికి బహుమతులు వాటర్ బాటిల్స్,క్యారియర్ బాక్స్ లను అందు జేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ గౌరమ్మ,ప్రమీల,ఆశా వర్కర్ కవిత,ఏం యల్ హెచ్‌పీ ప్రియాంక,ఉపాధ్యాయుడు చిన్నరెడ్డి,నల్లన,వీరేష్,శాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## చదువు అనేది విద్యార్థులకు... దివ్య అస్త్రం : జిల్లా ఎస్పీ జగదీష్

**విద్యార్థులకు విలువలు తో కూడిన విద్య అవసరం : జయన్న**

**గుంతకల్లు డిసెంబర్ 07 సూర్య న్యూస్** : కురుగుంట అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ముఖ్య అతిథిగా హాజరై సమాజం లో విద్యార్థులకు విద్య అనేది దివ్య అస్త్రం లా దోహదపడుతుంది అని మరియు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి పిల్లలు వివరిస్తూ మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ జగదీష్ తెలిపారు. శనివారం అంబేద్కర్ గురుకుల పాఠశాల కురుగుంట లో జరిగిన మెగా పేరెంట్స్ మీటింగ్ కు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మారు తున్న టెక్నాలజీ పరంగా ప్రతీ ఒక్కరూ సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవరుచుకొని నూతన నైపుణ్యా లను పెంపొం దించుకోవడానికి నిరంతరం ప్రయత్నిస్తూ ఉండాలని గుంతకల్లు యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ జయన్న కురుగుంట, ఉరవకొండ రెండు స్కూల్స్ లో పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.క్రమ శిక్షణ తో ఉన్నత స్థాయికి చేరుకోవాలని జాయింట్ సెక్రటరీ ఎ.మురళికృష్ణ తెలిపారు.విద్య ఉంటే ప్రపంచాన్ని జయించవచ్చు అని జిల్లా కోఆర్డినేటర్ ఉదయశ్రీ తెలిపారు.ప్రతీ విద్యార్థి చిన్నప్పటి నుంచి నిరంతర శ్రమ,పట్టుదల కృషి తో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రిన్సిపాల్ ఎన్.సునీత తెలిపారు.కార్యక్రమం లో అధిక సంఖ్యలో పేరెంట్స్ హాజరయ్యారు.చివరలో విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## లింగ నిద్ధారణ చేస్తే కఠిన చర్యలు

**గుంతకల్లు డిసెంబర్ 07 సూర్య న్యూస్** : గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టం 1994 డివిజనల్ స్థాయి కమిటీ మీటింగ్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ అధ్యక్షతన ఆర్డీవో ఆఫీస్ గుంతకల్లు నందు జరిగినది.ఈ కార్య క్రమానికి డాక్టర్ బి.యు గంధర్ జిల్లా ఎమ్మా నైజేషన్ అధికారి డాక్టర్ సుజాత గైనకాలజిస్ట్, డాక్టర్ రామాంజనేయులు చిన్న పిల్లల డాక్టర్ డాక్టర్ అరుణ ,డాక్టర్ హరిత మరియు ప్రవీణ్ రూరల్ సిఐ , ఎన్జీవోస్ వరకుమార్ ఆర్డిటి ,ఎన్జీవోస్ రమేష్, రాధమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ... ప్రతి కుటుంబము గర్భస్థలింగం నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టంపై అన్ని శాఖల సమన్వయతో అవగాహన కల్పించాలని ఆడపిల్లల ప్రాముఖ్యత చిన్న వయసులో పెళ్లిళ్లు, బాల్య వివాహం చేయడం వల్ల కలిగే నష్టాలను వివరించాలని , కుటుంబంలో మగ పిల్లలు ఎక్కువ, ఆడపిల్లలు తక్కువ ,మగపిల్లలు మాత్రమే వంశోద్ధారకుడు అనే మూఢనమ్మకాలపై అవగాహన కల్పించి ఆడపిల్లల ప్రాముఖ్యత గురించి తెలియజేయాలని తెలిపారు. గర్భస్థ పిండ లింగా నిర్ధారణ పరీక్షలు జరగకుండా ప్రత్యేక కార్యాచరణ ద్వారా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. డాక్టర్ పి.యుగంధర్ మాట్లాడుతూ... తక్కువ లింగ నిష్పత్తి గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పట్టణాలకు కేంద్రాల పరిధిలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, గ్రామస్థాయి నుండి మండ స్థాయి వరకు గ్రూప్ మీటింగులలో పిసిపి ఆక్ట్ గురించి చర్చించేలా అజెండా చేయాలని తెలిపారు. డాక్టర్ సుజాత గైనకాలజిస్ట్ మాట్లాడుతూ చిన్న వయసులోనే పెళ్లి నేరమని బాల్యవివాహాల వల్ల ప్రాణ నష్టం జరుగుతుందని అమ్మాయి అబ్బాయి సమానమని అబ్బాయి కోసం గర్భవతిగా ఉండగానే స్కానింగ్ చేసుకొని అనేక అభాషణలు చేసుకుని ఆరోగ్యాన్ని గర్భసంచిని, ప్రాణాలు , పోగొట్టుకోవద్దని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విద్యా బోధకుడు వేణుగోపాల్ ,రజాక్ తదితరులు పాల్గొన్నారు.



# టౌన్ ప్లానింగ్ లో జరుగుతున్న కుంభకోణం సీట్ వేయండి..!

**జోన్1నుండి జోన్8 ప్లానింగ్లో కుంభకోణంపై సీట్ వేయాలి ప్రజల డిమాండ్..!**

**విశాఖపట్నం డిసెంబర్07 సూర్య న్యూస్** : విశాఖ నగర్ ఖ్యాతిని నేడు అధికారులు అపకీర్తి తెచ్చి పెడుతున్నారు సుందర విశాఖ నగరాన్ని అక్రమ నిర్మాణాల నగరముగా మార్చేస్తున్నారు కొందరు అవినీతిపరులైన ప్లానింగ్ అధికారులు విశాఖ నగరంలో సాహసిద్ధంగా ఏర్పాటు వనరులను నాశనం చేస్తూ చట్ట వ్యతిరేక కార్యక్రమాల్లో అధికారులె అక్రమ ప్లాన్లను ప్లాన్ అప్లోడ్ చేస్తూ ఎల్.టి.పిలు టౌన్ ప్లానింగ్ అధికారులు కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నారు విద్యుత్ నీటి సరఫరా డ్రైనేజీ సిస్టం ఆ ప్రాంతానికి సంబంధించి అధిక మొత్తంలో విద్యుత్తు లోడ్ పడడమే కాకుండా నిర్మాణాలకు అనుమతి లేకుండా విద్యుత్తు అనుమతిస్తున్నారు.అవినీతి నిర్మాణాల్లో అధిక యూనిట్ నిర్మాణం జరుగుతూ ప్లాన్లకు విరుద్ధంగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న వివిధ సంస్థలపై సిట్ విచారణ జరపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు టౌన్ ప్లానింగ్, విద్యుత్,బ్యాంక్,రిజిస్ట్రేషన్స్, శాఖలపై విచారణ జరపాలి మొదటగా టౌన్ ప్లానింగ్ ఇస్తున్న నోటీసులకి ఏ ఒక్క నిర్మాణం దారం నుంచి సమాధానం రావడం లేదు అయినప్పటికీ అక్రమ నిర్మాణాలు పూర్తయిపోతున్నాయి లైన్ డిపార్ట్మెంట్ లకు ఇస్తున్న నోటీసులపై స్పందించని బిల్డర్లపై నోటీసులు ఇచ్చి కుర్చీలుకే పరిమితమైన అధికారులపై సీట్ విచారణ జరపాలని స్థానికులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు విశాఖ నగరంలో అధిక విద్యుత్తులోడుతోపాటు సహస వనరులు కూడా ఇటువంటి అక్రమ నిర్మాణాల వలన మాయమైపోతున్నాయని స్థానికులు గగ్గోలు పెట్టిన అధికారుల విషమంతైన చలనం లేదు సీఎం చంద్రబాబు నాయుడు ఈ యొక్క విశాఖలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలతో సీట్ విచారణ జరపాలని టౌన్ ప్లానింగ్ లో జరుగుతున్న కుంభకోణాలు బయటకి తేవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రేటర్ విశాఖ మహానగరంలో నిర్మాణం విలువ కోట్ల రూపాయల్లో ఉందని దాని ద్వారా బిల్డర్లు కోట్ల రూపాయలు సంపాదిస్తూ ఇన్కమ్ టాక్స్ నుండి తప్పించుకుంటున్నారు. ప్రభుత్వానికి చెల్లించవలసిన ఫీజు ఎగ్గొడుతున్నారు ప్లాన్ లో చూపించిన యూనిట్లకు మాత్రమే ఇన్కమ్ టాక్స్ చూపిస్తున్నారు మిగతా అక్రమంగా నిర్మించిన నిర్మాణానికి ఎటువంటి ఆదాయపన్ను చూపించకుండా బ్లాక్ మనీ వెనకేసుకుంటున్నారు ఏపీ ప్రభుత్వం విశాఖ నగరంలో జరుగుతున్న అవినీతి నిర్మాణాలపై సిట్ విచారణ జరిపించి పర్యావరణంతో పాటు ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడాలని సంబంధిత శాఖలపై విచారణ జరపాలని విశాఖ నగర్ ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.



## భక్తజన సముద్రమైన ఏడువారాల
# వెంకన్న ఆలయం

**శనివారం వెంకన్న ఆదాయం 28 లక్షల 43000**

**ఆత్రేయపురం డిశంబర్ 07సూర్య న్యూస్ :** వేలాది భక్తులతో వెంకన్న ఆలయం భక్తజన సముద్రమై ఆలయ పరిసరాలు శనివారం భక్తులతో నిండికుండలా మారింది. కోనసీమ





తిరుమల తిరుపతి ఏడు వారాలు ఏడు ప్రదక్షిణాలు చేస్తే చాలు కోరిన కోర్కెలు తీర్చే వెంకన్నగా ప్రసిద్ధి చెందిన, వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకటలాడింది.సుధీర ప్రాంతాల నుండి భక్తులు కాలనడకన నడిచి వచ్చి వెంకటేశ్వర స్వామి దర్శించుకున్నారు. తెల్లవారి మూడు గంటల నుండి వారు ముక్కుకున్న మొక్కులు క్యూ లైన్ కట్టారు. ముందుగావిశిష్ట గోదావరిలో పుణ్యస్నాన ఆచరించారు. ఆలయం చుట్టూ ఏడు ప్రదక్షిణాలు చేసి గోవిందా గోవిందా అంటూ మారుమ్రోగించారు. స్వామి వారిని దర్శించుకునే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరావు ఎప్పటికప్పుడు ఆలయ పరిసరాల్లో పర్యవేక్షిస్తూ ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు. అలాగే భక్తులకు అన్న ప్రసాదాలు అందజేశారు.శనివారం శ్రీ స్వామి వారి సన్నిధిలో ఆదాయ వివరాలు తెలిపారు.ప్రత్యేక దర్శనం 50 టిక్కెట్లు 11598,విశిష్ట దర్శనం 200 టిక్కెట్లు 4031,వేదాసిర్వచనం 1,116 టిక్కెట్లు 428, తులాభారం టిక్కెట్లు 5,కళ్యాణ కట్ట టిక్కెట్లు 368,లడ్డు ప్రసాదం విక్రయిం 32061,సుప్రభాత దర్శనం టిక్కెట్లు 50,నిత్య అన్నదాన కార్యక్రమం నిమిత్తం 2,24,572లు,శాశ్వత అన్నదాన కార్యక్రమం నిమిత్తం 1,45,696,గోశాల విరాళం ద్వారా 1,372,లు శ్రీ స్వామి వారి ప్రత్యేక దర్శనం ద్వారా వచ్చిన రుసుము 5,79,900 విశిష్ట దర్శనం ద్వారా వచ్చిన రుసుము 8,06,200,వేదాసిర్వచనం ద్వారా వచ్చిన రుసుము 4,77,648, సుప్రభాత దర్శనం ద్వారా వచ్చిన రుసుము 10,000, తులాభారం టిక్కెట్ల ద్వారా వచ్చిన రుసుము 250, కళ్యాణ కట్ట టిక్కెట్ల ద్వారా వచ్చిన రుసుము 14,720,లడ్డు ప్రసాదం విక్రయం ద్వారా వచ్చిన రుసుము 4,80,915, ఆన్లైన్ ద్వారా ఆదాయం 1,02,600,మొత్తం రుసుము రూ: 28,43,873 ఆదాయం వెంకటేశ్వర స్వామికి శనివారం వచ్చిందని డిప్యూటీ కమిషనర్ తెలిపారు.

# చదువుతోనే భవిషత్తు

**డ్రగ్స్ మహమ్మారికి దూరంగా ఉండాలి: పుట్టపర్తి ఆర్ డి ఓ సువర్ణ**

**గోరంట్ల డిసెంబర్ 07 సూర్య న్యూస్** మండలం లోని గోరంట్ల బాలుర ఉన్నత పాఠశాలలోఉపాధ్యాయులు మరియు దంద్రుల ఆత్మీయా సమావేశం నిర్వహించారు ,



ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథిగా పుట్టపర్తి ఆర్.డి. ఓ సువర్ణ, గోరంట్ల మండల తహశీల్దారు మారుతి, సీఐ బోయ శేఖర్, పాల్గొన్నారు. చదువు యొక్క విశిష్టత గురించి పిల్లలకు మరియు తల్లిదండ్రులు తెలియచేసారు. ప్రస్తుతం పిల్లలు డ్రాగ్స్ మరియు మాదక ద్రావ్యలకు అలవాటు పడుతూ తప్పాడు మార్గ ములో నడుచుటకు అలవాటు వాడుతున్నారు, తల్లిదండ్రులు జాగ్రత్త వహించి పిల్లలును సక్రమంగా పెంచాలని బాల్యంలో ఏమైతే నేర్చుకుంటామో అలానే పెద్దగైనా తరువాత కూడా ప్రవర్తిస్తారని చెప్పారు. పిల్లలు సెల్ ఫోన్ మరియు సోసియల్ మీడియా కు బానిసలు కాకుండ తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని సూచించారు .ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రాధానో పాద్యులు మరియు ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సిబ్బంది మరియు పాఠశాల విద్యార్తులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. తల్లి ధండ్రులతొ పిల్లల పట్ల నిర్లక్ష్యం వహించకుండ ప్రతిగ్న చేయించారు, ప్రతిభ కల పిల్లలకు మరియు వారి తల్లిదండ్రులు లకు బహు మతులు ప్రధానం చేశారు. ఈ కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయులు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజమే మన లక్ష్యం

**:ఐజి. ఆర్ కె. రవి కృష్ణ**

**దేవనకొండ డిసెంబర్ 07 సూర్య న్యూస్:** మండల పరిధిలోని కప్పట్రాళ్ళ గ్రామ పాఠశాలలలో మెగా టీచర్స్ పేరెంట్ మీటింగులో ముఖ్య అతిథిగా ఈగల్ ఐజి ఆకే రవికృష్ణ ఐపియస్



,కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్ ఐపియస్ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు .ఈ సందర్భంగా వారు మాట్లా దుతూ డ్రగ్స్ రహిత సమాజమే మన లక్ష్యమని సమిష్టి కృషితో డ్రగ్స్ ను పారదోలుదామని పిల్లలు అందరూ చక్కగా చదువుతున్నారన్నారు. ఇక్కడ లైబ్రరీ ఉండడంతో గొప్ప వ్యక్తుల పుస్తకాలు చదివితే అవి మానసిక వికాసానికి ఎంతో ఉపయోగ పడతాయన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మెగా టీచర్స్ పేరెంట్ మీటింగ్ కార్యక్రమాన్ని 40 వేల పాఠశాలలో ఈ కార్యక్రమం చేస్తున్నారన్నారు. సుమారు కోటి మంది రాష్ట్రం మొత్తం ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నార న్నారు.అని పేర్కొన్నారు. ఎక్కడైనా గంజాయి సాగు, అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగం, తదితరాల గురించి సమాచారం టోల్ ఫ్రీ నంబర్ 1972 కు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఈగల్ ఎస్పీ నగేష్ బాబు,తానా సంస్థ పొట్లూరి రవి వాల్మికి సంఘం స్టేట్ చైర్మన్ బొజ్జమ్మ , పత్తికొండ డిఎస్పీ వెంకట్రామయ్య ,సిఐ వంశీనాథ్, ఎంపిటిసి రూపమ్మ, అవోపా నాగేశ్వరరావు,సర్పంచ్ చెన్నమ నాయుడు , కోరమాండల్ వారు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ప్రశాంతి, దేవి యాడ్స్ విజయభాస్కర్,టిడిపి నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున,సే ట్రీస్ ప్రోగ్రామ్ మేనేజర్ బి నారాయణ,కప్పట్రాళ్ళ గ్రామ ప్రజలు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్డీయే కూటమిలో గ్రామాలు అభివృద్ధి

**మండలం క్లస్టర్ పచ్చలపల్లి పాల్ రెడ్డి**



**హాలహర్వి డిసెంబర్ 07 సూర్య న్యూస్** ఎన్డీయే కూట మిలో గ్రామాలు అభివృద్ధిని మండలం క్లస్టర్ పచ్చర్లపల్లి పాల్ రెడ్డి,హరినాథ్ రెడ్డి అన్నారు.శనివారం మేదేహాల్ గ్రామంలో ముఖ్యఅతిథిగా పాల్గొని దాదాపుగ ఎనిమిది లక్షల రూపాయలతో సిసి రోడ్లుకు భూమి చేసి ప్రారం భించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చేయలంటే సిఎం చంద్ర బాబుతోనే సాధ్యమన్నారు.గత వైసీపీ ప్రభుత్వం గ్రామాలు అభివృద్ధి శూన్యంమన్నారు.ఈ కార్యక్రమంలో టీడిపి సీనియర్ నాయకుడు ఉమాకంత స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులను గౌరవించండి - తల్లిదండ్రులను ప్రేమించండి

**రేపటి భవిషత్తును శాసించేది నేటి బాలలే..విద్యా బోధనలో ఉన్నత ప్రమాణాలు పాటించండి**

**తల్లి తండ్రులు పిల్లల కోసం కొంత సమయం కేటాయించాలి..వంద శాతం ఫలితాలు సాధించే దిశగా కృషి చేయండి**

**ప్రభుత్వ విద్యకు పూర్వ వైభవం తెచ్చే దిశగా కృషి చేస్తున్న మంత్రి లోకేష్ కి ధన్యవాదాలు**

**ప్రతిభావంతులైన విద్యార్థులకు విపిఆర్ ఫౌండేషన్ అండగా వుంటుంది ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**

**కోవూరు డిసెంబర్ 07 సూర్య న్యూస్ :** మెగా టీచర్ - పేరెంట్స్ మీట్లో ముఖ్య అతిధిగా





పాల్గొనేందుకై కోవూరు జిల్లా పరిషత్ బాలికల పాఠశాలకు విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కి ఉపాధ్యాయులు, విద్యార్థినుల తల్లిదండ్రులు మరియు విద్యార్థినులు ఘన స్వాగతం పలికారు. పుష్ప గుచ్చాలతో సత్కరించి అభిమానం చాటుకున్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం సందర్భంగా విద్యార్థినుల సందేశాత్మక గీతాలాపన మరియు సాంస్కృతిక ప్రదర్శనలు సభికులను అలరించాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలను ఉత్తమ భావి పౌరులుగా తీర్చిదిద్దద్దే బాధ్యత ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులపై కూడా వుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యా ప్రమాణాలు మెరుగు పరచడమే ఈ మెగా టీచర్ - పేరెంట్ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమన్నారు. నిపుణుల సూచనలు సలహాలతో ప్రభుత్వ విద్యా రంగంలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పే దిశగా రాష్ట విద్యాశాఖా మంత్రి కృషి చేస్తున్నారని మంత్రి నారా లోకేష్ ని అభినందించారు. రేపటి ఆశతో ముందుకెళ్లడమే జీవనమని ఎటువంటి సమస్యలనైనా ఆత్మస్థైర్యంతో ఎదుర్కోవడమే జీవితమని ఆమె విద్యార్థినులకు హితోపదేశం చేశారు. ప్రతి విద్యార్థినిని సొంత బిడ్డలా ఆదరించించి నైతిక విలువతో కూడిన విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఉపాధ్యాయులు ఏం బోధిస్తున్నారు పిల్లలు ఏం చదువుతున్నారు అన్న విషయాలపై తల్లిదండ్రులు దృష్టి సారించాలని కోరారు. కోవూరు బాలికల పాఠశాలలో విద్యనభ్యసించి ప్రస్తుతం కొడవలూరు మండల గ్రామీణ నీటి సరఫరా సంస్థలో అసిస్టెంట్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న హరితను ఆదర్శంగా తీసుకొని కష్టపడి చదవాలని విద్యార్థినులను కోరారు. ఇదే పాఠశాలలో గత సంవత్సరం చెవిటి మరియు మూగ అయిన సమీరా అనే విద్యార్థిని 10 తరగతిలో ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించడం వెనుక ఆమె తల్లి హసీనా కృషి గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సమీరా ఆమె తల్లిని సన్మానించారు. వైకల్యాన్ని జయించి చదువులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన సమీరా ఉన్నత విద్యా ఖర్చులను విపిఆర్ ఫౌండేషన్ భరిస్తుందని హామీ సభా ముఖంగా హామీ యిచ్చారు. విద్యార్థులు క్రమశిక్షణ మరియు ఆత్మాభిమానాతో జీవించడం అలవర్చుకోవాలని హితవు పలికారు. సెల్ ఫోన్లకు బానిసై చదువును నిర్లక్ష్యం చేయవద్దన్నారు. కోవూరు నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థినీ విద్యార్థులు వందకు వంద శాతం ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. మచిలీపట్నంలో జరిగిన రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో రన్నర్స్ గా నిలిచి 12 వెండి పతకాలు సాధించిన విద్యార్థినులను అభినందించారు. విద్యా కమిటి చైర్మన్లు వారానికోసారైనా పాఠశాలలు సందర్శించి మధ్యాన భోజన నాణ్యత పరిశీలించాలని కోరారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలు ప్రతి రెండు నెలలకు ఓసారైనా ఏర్పాటు చేయాలని కోరారు. కోవూరు బాలికల పాఠశాల ప్రహరి గోడ నిర్మాణానికి 10 లక్షలు, మరుగుదొడ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయలు మంజూరై ఉన్నాయని త్వరలోనే నిర్మాణాలు పూర్తి చేస్తామని తెలిపారు. అనంతరం విద్యార్థినులతో కలసి భోజనం చేస్తూ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థినులు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తో సెల్ఫీలు తీసుకునేందుకు పోటీలు పడ్డారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు ఆర్ డి ఓ అనూష, కోవూరు సర్పంచ్ విజయ, లేగుంటపాడు సర్పంచ్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, జెడ్ పిటిసి శ్రీలత, ఎంపిపి పార్వతి, ఎంపిడిఓ శ్రీహరిరెడ్డి, తహసీల్దార్ నిత్యానంద బాబా, ఎంఇఓ రహీం, హెచ్ ఎం ఝాన్సీ లక్ష్మి, కోవూరు మండల టిడిపి అధ్యక్షులు ఇంతా మల్లారెడ్డి, టిడిపి జిల్లా కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, పాఠశాల స్థల దాతలు పచ్చిపాల రామకృష్ణారెడ్డి, పచ్చిపాల మల్లికార్జున రెడ్డి, టిడిపి నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిబాయ్ గురుకులం పాఠశాల కాంపౌండ్ వాల్ కు భూమి పూజ చేసిన
# ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు డిసెంబర్ 07 సూర్య న్యూస్ :** గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుంతకల్లు ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి గుంతకల్లు పట్టణం దోనముక్కల రోడ్డులోని కస్తూరిబాయ్ గురుకులం పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణం కొరకు భూమి పూజ చేయడం జరిగింది.ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ... కస్తూరిబాయ్ గురుకులం పాఠశాల కు కాంపౌండ్ వాల్ లేక ఇబ్బంది పడుతున్న పిల్లలను చూసి కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టాలని భూమి పూజ చేయడం జరిగిందని గుమ్మనూరు జయరాం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ మండలం టిడిపి జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్దే కూటమి ప్రభుత్వం ద్వేయం

**- ఆలూరు టీడిపి ఇంచార్జీ వీరభద్ర గౌడ్.**




**కర్నూలు బ్యూరో డిసెంబర్ 07 సూర్య న్యూస్:** విద్య అభివృద్దే టీడిపి కూటమి ప్రభుత్వ ద్వేయమని ఆలూరు టీడిపి ఇంచార్జీ వీరభద్ర గౌడ్ అన్నారు.మెగా పేరెంట్స్ కమిటీ సమావేశం శనివారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాల-1లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూల్స్ తరహాలో రూపొందించేం దుకు ముఖ్య మంత్రి చంద్రబాబు,విద్య శాఖ మంత్రి నార లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మెన్ భారతి, సర్పంచ్ అరుణదేవి,తహశీల్దార్ గోవింద్ సింగ్, ఎం ఈ ఓ లు కొమలదేవి ,చిరంజీవి రెడ్డి,పాల్గొన్నారు. మోడల్ స్కూల్ లో స్థానిక మోడల్ స్కూల్ లో మెగా పేరెంట్స్ కమిటీ సమావేశం ఎస్ ఎం సి చైర్మెన్ విరూపాక్షయ్య స్వామి ఆద్వర్యంలో నిర్వహించారు .విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి .ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాఘవరావు వైస్ ప్రిన్సిపాల్ వీరేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విజయవంతంగా విద్యార్థుల తల్లిదండ్రులు
# ఉపాధ్యాయుల సమావేశం

**బిక్కవోలు డిసెంబర్ 07 సూర్య న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం పందలపాక గ్రామంలో శ్రీ పడాల పెద్ద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో




ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్స్ సమావేశము విజయవంతంగా నిర్వహించారు విద్యార్థుల తల్లిదండ్రులను సాధనంగా ఆహ్వానించి పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు విద్యార్థుల యొక్క ప్రగతిని హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను అందజేసి విద్యార్థుల బాగోగులను తల్లిదండ్రులకు తెలియజేశారు అనంతరం తల్లితండ్రులకు రంగోలి టగ్ ఆఫ్ వార్ పోటీలను నిర్వహించి వారికి బహుమతులు అందజేశారు అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిర్ల శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన పి ఎం సి చైర్మన్ పంపన వీర సూర్యనారాయణ సారధ్యంలో తల్లితండ్రుల సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశానికి బిక్కవోలు మండల స్పెషల్ ఆఫీసర్ విజయ కుమారి మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ ముఖ్య అతిథులుగా తల్లిదండ్రులకు విద్యార్థుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు పాఠశాల సాధించిన విజయాలు కావలసిన సదుపాయాలు మొదలగు అన్ని విషయాలను చర్చించారు ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల పట్ల బాధ్యతతో వ్యవహరించి వారి బాగోగులను నడవడికను చదువును ఎప్పటికప్పుడు చూస్తూ ఉండాలని పిల్లలు పక్కతోవ పట్టకుండా సక్రమ మార్గంలో ఉండేలా వారిని ఎప్పటికప్పుడు చూసుకుంటూ ఉండాలని ఉపాధ్యాయులకు సహకారాన్ని అందిస్తే పిల్లల యొక్క బంగారు భవితకు బాటలు వేసిన వారు అవుతారని తెలిపారు.ఈ సమావేశంలో లక్కీ డిప్ ద్వారా ప్రతి తరగతి నుండి లక్కీ పేరెంట్ ను నిర్ణయించి వారికి బహుమతులు అందజేయడం జరిగింది ముగ్గుల పోటీల్లో మరియు టగ్ ఆఫ్ వార్ నందు విజేతలకు ముఖ్య అతిథుల ద్వారా బహుమతులు అందజేశారు అనంతరం విద్యార్థులు అతిథులు తల్లిదండ్రుల అందరూ కలిసి శుభదినభోజనం కార్యక్రమాన్ని నిర్వహించారు కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కోణాల సత్తిరాజు పాఠశాల ఉపాధ్యాయ ప్రతినిధి కర్రి వీరెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు జయ కృష్ణారెడ్డి పిడి ద్వారంపూడి యువ రాజారెడ్డి సూరిబాబు వెంకటరమణ అంజని కుమార్ శ్రీనివాసరెడ్డి తల్లిదండ్రుల కమిటీ సభ్యులు అభివృద్ధి కమిటీ సభ్యులు తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా దివంగత వైయస్ జార్జిరెడ్డి 25వ వర్ధంతి వేడుకలు

**జార్జిరెడ్డి స్మారకార్థం వైఎస్ భారతమ్మ దివ్యాంగులకు దుస్తులు వితరణ**

**పులివెందుల డిసెంబర్ 07 సూర్య న్యూస్** సౌమ్యుడిగా మృదుస్వభావిగా, అజాతశత్రువుగా, సేవాతత్పరుడుగా, ఇచ్చిన మాటకు కట్టుబడే వ్యక్తిగా, మహోన్నత వ్యక్తిత్వం కలిగన మంచిమనిషిగా, పేరుతెచ్చుకున్న దివంగత వైయస్ జార్జిరెడ్డి, వైయస్ కుటుంబ వినీలాకాశంలో నిత్యం వేలిగే ధృవతారలాంటివాడని, చిరస్మర ణీయుడని, ఆయనను ప్రతియేటా స్మరించుకోవడం, ఆయన మధుర స్మృతులను గుర్తు చేసుకోవడం ఆనందదాయకమని, ఆయన జ్ఞాపకార్థం ప్రతి వర్ధంతికి, అవయవాలు లేని దివ్యాంగులకు చేయూత ఒదించడం ఎంతో సంతృప్తినిస్తోందని జార్జిరెడ్డి సతీమణి వైయస్ భారతమ్మ పేర్కొన్నారు.దివంగత వైయస్ జార్జి రెడ్డి 25వ వర్ధంతిని పురస్కరించుకొని , వైయస్ కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో భాకరాపురంలోని, జార్జిరెడ్డి స్మారక ఐటిఐ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సంస్మరణ కార్యక్రమంలో వారు, జార్జిరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు.




అనంతరం 50 మంది దివ్యాంగులకు దుస్తులు పంపిణీ చేశారు. కళాశాల కార్యాలయంలో ఏర్పాటు చేసిన జార్జిరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈసందర్భంగా కళాశాల సిబ్బందికి దుస్తులు బహూక రించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకుమునుపు డిగ్రీ కాలేజి రోడ్డులోని వైయస్ సమాధులతోటలో ఉన్న జార్జిరెడ్డి సమాధికి, భారతమ్మ, వివేకా సతీమణి వైఎస్ సౌభాగ్యమ్మ, జార్జిరెడ్డి సోదరుడు వైఎస్ సుధీకర్ రెడ్డి, కుమారుడు వైఎస్ సునీల్ రెడ్డి, కోడలు కులశ్రీరెడ్డి, మనుమడు వైఎస్ సాహిల్ రెడ్డి, ఇతర కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి, పుష్పగుచ్ఛాలు ఉంచి ఘనని వాళి అర్పించారు. తదనంతరం సి ఎస్ ఐ పాస్టర్లు ఆనందరావు, మృత్యుంజయం, ఆధ్వర్యంలో జ్ఞాపకార్థ ప్రార్థనలు నిర్వహించి కీర్తనలు ఆలపించారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, జగన్ వ్యక్తిగత సహాయకులు రవిశేఖర్, ఎస్టేట్ మేనేజర్ వెంగమునిరెడ్డి, మధు, వైఎస్సార్ ఫౌండేషన్ జనార్దన్ రెడ్డి, పార్నపల్లె నాయుడు, ఐటిఐ కళాశాల, అధ్యాపకులు సాయి, రాజగోపాల్ రెడ్డి, గోగుల శ్రీనివాసరాజు, వైస్సార్సీపీ నాయకులు రసూల్, బలిజపల్లె గంగిరెడ్డి, వికలాంగుల సంఘం నాయకులు వెంకట సుబ్బయ్య, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య

ఆదివారం 08 డిసెంబర్, 2024

## ఆర్ఎస్ఆర్ లో ఘనంగా జేఎన్టీయూఏ

# వాలీబాల్ సెలక్షన్ లు

**బోగోలు డిసెంబర్ 06 సూర్య న్యూస్** బోగోలు మండలం కడనూతల గ్రామంలో గల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నాడు జేఎన్టీయూఏ యూనివర్సిటీ అనంతపురం వారు యూనివర్సిటీ లెవెల్ వాలీబాల్ సెలక్షన్ ను కళాశాలలో నిర్వహించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ పి వి ఎన్ రెడ్డి తెలిపారు.వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మరియు అబ్జర్వర్ గా జేఎన్టీయూ ఏ యూనివర్సిటీ సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ మరియు కోఆర్డినేటర్ ప్రొఫెసర్ టి. నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఈ సెలక్షన్ జరిగినట్లు తెలిపారు. అతిథి మాట్లాడుతూ ఈ సెలక్షనలు పురు షులు మరియు ఉమెన్ లకు సపరేటుగా సెలక్షన్ జరిగినట్లు తెలిపారు. ఈ సెలక్షన్లకు జేఎన్టీయూఏ యూనివర్సిటీ పరిధిలో ఉన్న అన్ని ఇంజనీరింగ్ కళాశాల నుంచి అంటే పాత వైయస్సార్, కర్నూల్, చిత్తూర్, అనంతపురం మరియు నెల్లూరు జిల్లా నుంచి ఉమెన్ పార్టిసిపెంట్స్ 60 మంది దాకా మరియు మెన్ పార్టిసిపెంట్ 115 దాకా పాల్గొన్నారు అని తెలిపారు. పాల్గొన్న ప్లేయర్స్ లో ఉమెన్స్ నుంచి 12 మంది ప్లస్ నలుగురు స్టాండ్ బై గాను, అలాగే మెన్స్ ను కూడా 12 మంది ప్లస్ నాలుగు స్టాండ్ పైగా ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. మీరు ఈనెల 17వ తేదీన కేరళలోని కేరళ యూనివర్సిటీలో జాతీయ లెవల్లో వాలీబాల్ టీం లో జేఎన్టీయూఏ అనంతపురం తరపున ఆడుతారని తెలిపారు. ఎంపికలకు న్యాయ నిర్ణేతలు గా జవహర్ భారతి డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి ప్రసాద్ రెడ్డి, విక్రమ సింహ పురి యూనివర్సిటీలో ఫిజికల్ డైరెక్ట్ గా పనిచేస్తున్న డాక్టర్ ఏ. ప్రవీణ్ కుమార్, కావలిలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా పనిచేస్తున్న పి. జమాల్ వల్లి తో పాటు నెల్లూరు జిల్లా అన్ని కళాశాల ల ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొని వివిధ కళాశాల నుంచి వచ్చిన విద్యార్థినీ విద్యార్థులను ఎంపిక చేశారని తెలిపారు. ఈ కార్యక్రమం మొదటిగా ఇనాగరేషన్ కి అతిథులుగా విచ్చేసిన కళాశాల కరస్పాండెంట్ శ్రీ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి వారి కుమారులు రామి రెడ్డి బాలసాకేత్ రెడ్డి తో పాటు ఏవో ఆర్ వి రమణారెడ్డి ఈ కార్యక్రమ కన్వీనర్ కే లక్ష్మి ఫిజికల్ డైరెక్టర్ ఏ కిరణ్ కుమార్ అన్ని విభాగాలు అధిపతులు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.





## తల్లిదండ్రులు తమ పిల్లలకు

# ఆదర్శంగా నిలవాలి

**డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపుతాం**

**త్వరలో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు:మంత్రి కొల్లు రవీంద్ర**

**కృష్ణా బ్యూరో /మచిలీపట్నం డిసెంబర్ 07 సూర్య న్యూస్ :** తల్లిదండ్రులు ఉపాధ్యాయుల అనుసంధానంతో విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దేందుకే మెగా పేరెంట్స్ డే ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మాత్యులు కొల్లు రవీంద్ర అన్నారు. స్థానిక మున్సిపల్ గర్ల్స్ పార్క్ హై స్కూల్ నందు శనివారం లిమెగా పేరెంట్స్ డేలి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ ఆర్యోక్తి, తల్లిదండ్రులు మనకు జన్మనివ్వగా, సమాజంలో నడుచుకునే విధానం, విద్య నేర్పేది ఉపాధ్యాయులు, మన ఉన్నతిని ఆశించే గురువులను తల్లిదండ్రులను ఎల్లప్పుడూ గౌరవించాలని విద్యార్థులకు సూచించారు. రాష్ట్రంలో 18 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దే లక్ష్యంతో ఉన్నట్లు, అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించి భవిష్యత్తులో వారు ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. నేటి సమాజంలో ఏం జరుగుతుందో తెలుసుకోవాలంటే విద్య ప్రధాన పాత్ర పోషిస్తుంది అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు అభివృద్ధి చేయడంతో పాటు డ్రాప్స్ అవుట్స్ నివారణకు నాణ్యమైన మధ్యాహ్నం భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో తొలిసారి మధ్యాహ్న భోజనం ప్రవేశపెట్టిన ఘనత స్వర్గీయ ఎన్టీఆర్ దే అన్నారు. త్వరలో ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రపంచంలో ఏ మూలకు వెళ్లినా తెలుగువారు ఉన్నత స్థానాల్లో ఉన్నారంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆనాడు రాష్ట్రంలో ఐటీ అభివృద్ధి చేయడమే తార్కాణం అన్నారు. మహిళల్లో చైతన్యం తేవడానికి స్వర్గీయ ఎన్టీఆర్ తిరుపతిలో దేశంలో తొలిసారి మహిళా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసిన విషయం మంత్రి గుర్తు చేశారు. తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పుట్టిన గడ్డకు మంచి పేరు తేవాలని విద్యార్థులు ప్రతిరోజు తమ మనసుల్లో భగవంతుని ప్రార్థించాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆదర్శంగా ఉంటూ సెల్ ఫోన్ అవసరం మేరకే వినియోగించేలా చూడాలని మంత్రి సూచించారు. డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపుతున్నట్లు మంత్రి వెల్లడించారు. పాఠశాల స్థాయిలోనే ఈగల్ ఫోర్స్ టీమ్ లను త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఇన్నోవేషన్స్ కోసం మచిలీపట్నం నేషనల్ కాలేజీలో త్వరలో గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. 2025 జనవరి 2, 3 తేదీల్లో మచిలీపట్నంలో యువ కెరటాలు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. మున్సిపల్ పార్క్ గర్ల్స్ హైస్కూల్లో గత ఏడాది పదవ తరగతిలో 90% ఉత్తీర్ణత సాధించగా, ఈ ఏడాది నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని ఉపాధ్యాయులకు మంత్రి సూచించారు. పాఠశాల అభివృద్ధికి ఎల్లప్పుడూ తమ సహకారం అందిస్తామని అన్నారు. అనంతరం మంత్రి తల్లిదండ్రులచే తమ పిల్లలను ప్రతిరోజు బడికి పంపుతామని, వారి విద్యా, మానసిక, నైతిక వికాసానికి చేయూతనిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. మాజీ పార్లమెంటు సభ్యులు, రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఇవ్వడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రధాన పాత్ర పోషిస్తారని, అందుకే తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో ప్రభుత్వం ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసిందన్నారు. వారానికోసారైనా ఇలాంటి సమావేశాలు నిర్వహించాలని, విద్యార్థులు సెల్ ఫోన్ దుష్పరిణామాలకు గురికాకుండా చూడాలని సూచించగా, డీఈవో వెంటనే స్పందించి సోమవారం నుండి శనివారం వరకు రోజుకో తరగతి చొప్పున విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు సమావేశాలు నిర్వహించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి రామకృష్ణను డీఈవో ఆదేశించారు. ఈ పాఠశాలలో స్కూల్ అవర్స్ లో ఉపాధ్యాయులు సెల్ఫోన్ వినియోగం నిషేధం ఇప్పటికే అమలు చేస్తున్నట్లు డీఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు బండి రామకృష్ణ, సోడిశెట్టి బాలాజీ, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్ పర్సన్ ఆదిలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల విద్యోన్నతికి పలువురు తల్లిదండ్రులు తమ అభిప్రాయాలు ఉపాధ్యాయులతో పంచుకున్నారు.బందరు మండల ఎంఈఓ దుర్గాప్రసాద్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.స్థానిక డివిజన్ ఇంచార్జ్ రాంబాబు వందన సమర్పణ గావించారు. డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జి గీతాబాయి, పలువురు స్థానిక నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# రాష్ట్ర భవిష్యత్తుకు పునాదులు.. పాఠశాలల నుండే ప్రారంభం

**నంద్యాలలో తను చదువుకున్న స్కూల్ లోనే మెగా పేరెంట్స్,టీచర్స్ సమావేశంలో పాల్గొన్న మంత్రి**

**పూర్వ విద్యార్థులతో కలిసి పెద్ద మున్సిపల్ హైస్కూల్ లో సందడి చేసిన మంత్రి ఫరూక్**

**నంద్యాల టౌన్ డిసెంబర్ 07 సూర్య న్యూస్ :** రాష్ట్ర భవిష్యత్తుకు పునాదులు పాఠశాలల నుండే ప్రారంభం అవుతాయని.. అలాంటి చదువు ప్రాముఖ్యతను గుర్తించి




రాష్ట్రంలో విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవతో చర్యలు తీసుకుంటుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు. నంద్యాల పట్టణం గుర్రాల పేట నందు ఉన్న కాదర్ బాద్ నరసింగరావు స్మారక పురపాలక ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ లో మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ శనివారం ఉదయం పాల్గొన్నారు.సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రి ఫరూక్ కు హర్షద్వానాల మధ్య విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ కు కరచాలణం ఇచ్చేందుకు విద్యార్థినిలు పోటీపడ్డారు. తల్లితండ్రులకు నమస్కరిస్తూ, విద్యార్థులకు అభివాదాలు చేసిన మంత్రి ఫరూక్ .. పాఠశాల పూర్వ విద్యార్థులైన డాక్టర్ సహదేవుడు , వెంకటేశ్వర్లు , మిద్దె ఉసేని , సభకు పరిచయం చేసి సమావేశంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ముందుగా తల్లిదండ్రుల చేత.. ప్రతిజ్ఞ చేయించిన అధ్యాపకులు, పాఠశాల ప్రగతి నివేదికను చదివి వినిపించారు. సమావేశంలో విద్యార్థినీలు చేసిన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.అలాగే మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మీటింగ్ కి ముందు పాఠశాలను సందర్శించి తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు నేను చదువుకున్న




పాఠశాలకు రావడం చాలా సంతోషంగా ఉందని నా చిన్ననాటి జ్ఞాపకాలు నాకు గుర్తుకొస్తున్నాయని మంత్రి ఫరూక్ తెలిపారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ చదువు అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ముఖ్యమైన అవసరమని.. అలాంటి విద్యను పూర్తిస్థాయి వసతులతో ప్రతి ఒక్కరికి సంపూర్ణంగా అందించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఆ దిశగా ప్రభుత్వం ఇప్పటికే అనేక చర్యలు తీసుకుందని ఆయన తెలియజేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా, మనందరం కూడా మారాలని, ఆడపిల్లలను తక్కువ చేసి చూసే రోజులు ఎప్పుడో పోయాయన్నారు. ఆడపిల్లలు జీవితంలో ఎలాంటి పరిస్థితులైనానైనా ఎదుర్కొని, చక్కటి విద్యాబుద్ధులు నేర్చుకొని ఉన్నత స్థాయికి చెరుకునేలా అధ్యాపకులు, తల్లిదండ్రులు తీర్చిదిద్దుతూ.. వారిని ప్రోత్సహించాలని మంత్రి ఫరూక్ విజ్ఞప్తి చేశారు.

**డ్రగ్స్ వద్దు బ్రో : ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా ఐపిఎస్** అలాగే జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా ఐపిఎస్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా మేము ముందుకు వెళ్తున్నామని అందుకు అందరూ సహకరించాలని కోరారు అదే విధంగా . మత్తు వలన ఏది




చెడు ఏది మంచి తెలుసుకునే సిచువేషన్ లో ఉండలేరని మత్తు వ్యసనం వల్ల ఎవరైనా మంచి చెప్పిన వారి మీదనే తిరగబడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని .. మత్తు వలన ఆరోగ్య వ్యవస్థ తీవ్రంగా దెబ్బ తింటుందన్నారు . ఎవరైనా ఆకతాయిలు విద్యార్థినిలను ఇబ్బంది పెడితే వెంటనే ఉపాధ్యాయులకు తెలియజేయాలని తెలియజేశారు . అందరికీ డ్రగ్స్ వల్ల జరిగే నష్టాలను తెలియజేస్తూ ఉన్నామని అందరిలో మార్పు రావాలని అందుకే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ వద్దు బ్రో అనే కార్యక్రమాన్ని చేపట్టిందని తెలియజేశారు . డ్రగ్స్ , మత్తు పదార్థాల గురించి ఎవరికైనా ఏమన్నా తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కి వెంటనే తెలియజేయాలన్నారు.అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించడం జరిగింది. మెగా పేరెంట్స్ ఉపాధ్యాయుల సమావేశంలో మున్సిపల్ కమిషనర్ , ఎంఈఓ , హెచ్ఎం , ఉర్దూ డిఐ , వన్ టౌన్ , ట్రాఫిక్ సిఐలు , వైద్యులు , తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు మరియు పాఠశాల అధ్యాపకులు , విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదీంద్ర తీర్థుల భూమి పూజ







**మంత్రాలయం డిసెంబర్ 07సూర్య న్యూస్** ప్రసిద్ధి పుణ్య క్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదీంద్ర తీర్థుల ఆధ్వర్యంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శనివారం భూమి పూజ నిర్వహించారు. ముందుగా మంత్రాలయం స్థానికులు మరియు క్షేత్రాన్ని సందర్శించే భక్తుల ప్రయోజనాల కోసమే ఈ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు సుమారుగా 13 కోట్ల రూపాయల తో పనులను టాటా గ్రూపు చేపడుతున్నట్లు తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నీ సుమారుగా కిలోమీటర్ల దూరంలో యస్. టి. పి ట్యాంకు నిర్మాణం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం ఇంజనీర్ సురేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా బీసీ భవన్ల నిర్మాణం

**రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి సవిత**

**భగీరథ కల్యాణ మండపం భూమి పూజలో పాల్గొన్న మంత్రి**

**కల్యాణ మండపానికి సొంతంగా రూ.5 లక్షలు అందజేస్తా**

**సోమందేపల్లిలో అభివృద్ధి పనులు చేపట్టి రుణం తీర్చుకుంటా**

**బీసీ యువతను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతాం**

**ఉపాధి కల్పనగా భారీగా బీసీ రుణాలు మంత్రి సవితమ్మ**

**పెనుకొండ డిసెంబర్ 07 సూర్య న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లోనూ బీసీ భవన్లు నిర్మించనున్నట్లు రాష్ట్ర







బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖమంత్రి ఎస్.సవిత తెలిపారు. బీసీ యువతకు ఆర్థిక దన్ను కలిగేలా స్వయం ఉపాధి పథకాలు అందజేయనున్నట్లు తెలిపారు. సోమందేపల్లి మండలం కేంద్రంలో రూ.80 లక్షల ఎంపీ ల్యాడ్స్ నిధులతో నిర్మించనున్న భగీరథ కల్యాణ మండపం భూమి పూజా కార్యక్రమంలో ఎంపీ బీకే పార్థసారథితో కలిసి మంత్రి సవిత పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సోమందేపల్లిలో అభివృద్ధి పనుల నిమిత్తం పెద్ద ఎత్తున నిధులు వెచ్చిస్తున్నామన్నారు. సోమందేపల్లి మండలంలో రూ.5 కోట్లకు పైగా నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తున్నామన్నారు. పట్టణంలో 1.40 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణం ప్రారంభించామని, త్వరలో రోడ్లు వినియోగంలోకి తీసుకురానున్నట్లు తెలిపారు. సోమందేపల్లిలో నాలుగు బోర్లు ఏర్పాటు చేసి తాగునీటి సమస్య పరిష్కరించామన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ ద్వారా పైప్ లైన్లు నిర్మించి 300 ఎకరాలకు సాగునీరు అందించామని తెలిపారు. ప్రస్తుతం సోమందేపల్లి రైతులు ఆ నీటితో పంటలు సాగు చేస్తున్నారని తెలిపారు.త్వరలో సోమందేపల్లిలో జూనియర్ కళాశాలతో పాటు ఐటీఐ కూడా నిర్మించనున్నామని, వచ్చే ఏడాది నుంచి ఐటీఐ తరగతులు ప్రారంభం కానున్నాయన్నారు. గడిచిన ఎన్నికల్లో తన విజయంలో సోమందేపల్లి వాసులు అండగా నిలిచారన్నారు. తన తండ్రిలాగే తనను కూడా ఆదరిస్తున్న భగరీథ సోదరులకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు.ఎమ్మెల్యేగా మీరు అవకాశ మిస్తే, మంత్రి పదవి తనను సీఎం చంద్రబాబు ప్రోత్సహించారన్నారు.సోమందేపల్లి రుణం తీర్చుకునేలా అభివృద్ధి పనులు చేపడుతానన్నారు.త్వరలో మరిన్ని రహదారుల నిర్మాణం చేపట్టనున్నామని తెలిపారు.ముఖ్యంగా భగీరథుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.భగీరథ కల్యాణ మండపం నిర్మాణానికి సొంతంగా రూ.5 లక్షలను అందించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు.

**26 జిల్లాల్లోనూ బీసీ భవన్ల నిర్మాణాలు...** రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాలోనూ బీసీ భవన్లతో కమ్యూనిటీ భవన్ల నిర్మాణాలు చేపట్టనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. 2014-19లో ఆనాటి చంద్రబాబు ప్రభుత్వం సోమందేపల్లిలో ఎకరా స్థలంలో బీసీ భవన్ నిర్మాణానికి రూ.2 కోట్లు కేటాయించారన్నారు. తరవాత వచ్చిన జగన్ బీసీ భవన్ల నిర్మాణాలు పట్టించుకోలేదన్నారు. దీంతో ఆనాటి నుంచి బీసీ భవన్ నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయిందన్నారు. ఇదే విషయం సీఎం చంద్రబాబు దృష్టికి కెళ్లగా, రాష్ట్రంలో అసంపూర్తిగా నిలిచిపోయిన బీసీ భవన్లతో పాటు కొత్త భవనాల నిర్మాణాలు చేపట్టాలని సూచించారని, ఇందుకోసం నిధులు కూడా మంజూరుచేశారని మంత్రి సవిత వెల్లడించారు. త్వరలో ఈ భవనాల నిర్మాణాలు చేపట్టి వినియోగంలోకి తీసుకురానున్నామన్నారు.

**బీసీ ద్రోహి జగన్...** నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు అంటూ కబుర్లు చెప్పిన జగన్ రెడ్డి అన్ని వర్గాల మాదిరిగా బీసీలనూ మోసం చేశారని మంత్రి సవిత మండిపడ్డారు. చంద్రబాబు మంజూరు చేసిన నిధులను వెచ్చించకుండా 70-80 శాతం మేర నిర్మాణాలు పూర్తయిన బీసీ భవన్లను అసంపూర్తి నిలిపేశారన్నారు. బీసీలు బాగుపడడం రంగు రెడ్డి జగన్ కు ఇష్టంలేదని,ఆయన బీసీ ద్రోహి అని ఆగ్రహం వ్యక్తంచేశారు.బీసీలు అంటేనే టీడీపీ,టీడీపీ అంటేనే బీసీలని, వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి అన్న ఎన్టీఆర్ టీడీపీ స్థాపించారని మంత్రి గుర్తు చేశారు.టీడీపీతోనే బీసీలు రాజ్యాధికారంలో భాగస్వామ్యులు కాగలిగారన్నారు. ఎన్టీఆర్, సీఎం చంద్రబాబు వల్లే తనలాంటి వారెందరో సర్పంచులుగా, ఎంపీటీసీలుగా, జెడ్పీటీసీలుగా, ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా బాధ్యతలు చేపట్టి ప్రజా సేవలో ఉంటున్నామన్నారు. బీసీలను సామాజికంగా, రాజకీయంగా గుర్తింపు తీసుకొచ్చిన టీడీపీ,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ముందుకు సాగుతోందన్నారు. అధికారంలోకి వచ్చిన 5 నెలల కాలంలోనే సీఎం చంద్రబాబు బీసీల అభ్యున్నతికి ఎన్నో పథకాలు ప్రవేశపెడుతున్నారన్నారు. ముఖ్యంగా ప్రతి ఇంటి నుంచి ఒక వ్యాపార వేత్తను తయారు చేయాలన్న లక్ష్యంలో భాగంగా బీసీ యువతతో వ్యాపారాలు ప్రారంభించడానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఇందులో భాగంగా బీసీ యువతకు ఉపాధి కల్పించడానికి స్వయం ఉపాధి రుణాలు అందజేయనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, భగీరథ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## రిజిస్ట్రేషన్స్ సక్రమంగా...
# నిర్వహించండి-సిపిఐ

**రాయదుర్గం డిసెంబర్ 7సూర్య న్యూస్** కేంద్రంలో సబ్ రిజిస్టర్ కార్యాలయం నందు రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాల్సిందని సిపిఐ కార్యవర్గ సభ్యుడు పేర్కొన్నారు. కనేకల్ మండలంలోని తాలూకా కార్యవర్గ సభ్యుడు మాట్లాడుతూ విభాగ దస్తావేజులు లేకుండా మార్టీ గేజ్ లోను చెల్లించకుండా వారసులు సంతకాలు లేకుండా 43 ఉడేగోళం సర్వే నెంబర్ 150 లో 6 ఎకరాల భూమిపై సివిల్ కోర్టులో కేసులు ఉన్న కనేకల్ సబ్ రిజిస్టర్ ఎలా రిజిస్ట్రేషన్ చేశారు అన్నారు, 43 ఉడేగోలం గ్రామానికి చెందిన బెస్త సత్యనారాయణ కుమారులు ఇద్దరు కూతుర్లు ఇద్దరు వీరికి విభాగ దస్తావేజులు భూ పంపకాలు ఏమీ జరగలేదు అన్నారు, తల్లిదండ్రులు ఉన్నంతవరకు భూములు పిల్లలకి ఇవ్వకూడదని నిబంధన కూడా ఒకటి ఉంది బెస్త సత్యనారాయణ నాన్న భూమి 150-%ూ% లో 17 ఎకరాలు భూమిలో అందులో ఆరు ఎకరాలు కూతుర్లు పేరిట చేసి అమ్మడం జరిగింది అన్నారు, దానికి సంబంధించి రిజిస్టర్ ఒక భూమిని రిజిస్ట్రేషన్ ఇతరులకు చేయాలంటే వన్ బి అడంగల్ ఒరిజినల్ పాసు పుస్తకాలు వాటి డాక్యుమెంట్స్ వంశవృక్షం ఈసీ బ్యాంకులో ఎక్కడైనా భూమి పై మార్టి గేజ్ ద్వారా లోన్లు పొందేటప్పుడు వాటి రికార్డ్స్ కూడా బ్యాంకు లో ఉంటాయి ఇవి తీసుకోని అన్ని క్షుణ్ణంగా పరిశీలించి భూ క్రయవిక్రయాలు జరగాలి కానీ కనేకల్ సబ్ రిజిస్టర్ మాత్రం వారసుల సంతకాలు అవసరం లేదు విభాగ దస్తావేజుల అవసరం లేదు మార్టిగేజ్ లోన్లు కట్టకపోయినా పర్లేదు మేము రిజిస్ట్రేషన్ చేస్తాం. భూమి రిజిస్ట్రేషన్ చేయకూడదంటే కేవలం భూమిపైన ఇంజిషన్ ఆర్డర్ ఉండాలి లేదంటే మేము రిజిస్ట్రేషన్ చేస్తాం అంటున్నారు, డాక్యుమెంట్ రైటర్లు రిజిస్ట్రేషన్ కార్యాలయంలోకి వెళ్లకూడదని నిబంధన ఉన్నప్పటికీ మూడు పువ్వులు ఆరు కాయలుగా ఎవరి కార్యకలాపాలు వాళ్ళు సాగించుకుంటున్నారు వీటిపై పూర్తి విచారణ చెప్పటి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా 43 ఉడేగోళం 150 %ూ% సర్వే నెంబర్ లో 6ఎకరాలు అమ్మడం రిజిస్ట్రేషన్ పై పూర్తి విచారణ చేపట్టి క్రయవిక్రయాలకు సంబంధించిన సబ్ రిజిస్టర్ పై చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలనీ ఉన్నత అధికారులను డిమాండ్ చేశారు. రాయదుర్గం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో కూడా మొన్నటి రోజున ధర్నా చేస్తే కేవలం సూత్రాలంటూ ఒక బ్యానర్ కనిపిస్తుంది తప్ప అందులో సూత్రాలు ఎవరూ పాటించడం లేదు చరవాణి ద్వారా ఎవరి కార్యకలాపాల వాళ్ళు రైటర్లు జరుపుకుంటున్న సందర్భాలు ఉన్నాయి. అన్నారు రిజిస్ట్రేషన్ వ్యవస్థపై జరుగుతున్న అక్రమాలపై పూర్తి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులు చేతుల్లో ఉందని అన్నారు, అధికారులు కూడా నిమ్మకు నీరు ఎత్తినట్లుగా ఉంటే ప్రజలు సమస్యలు తీర్చేది ఎవరు ఈ స్టాంప్ లు కావచ్చు ప్లాట్లు భూములు క్రయవిక్రయాలు కావచ్చు ప్రతీది ఏమీ తెలియని ప్రజలకు రైతులకు కారణాలు చెబుతూ అధికారుల పేర్లు చెప్పడం ఇంత డబ్బు ఇవ్వమని అడగడం అందరికీ పరిపాటిగా మారిందన్నారు. అవినీతి జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకుని ప్రజలకు రిజిస్ట్రేషన్ సేవలు మరింతగా అందుబాటులో తేవాలని ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుమార్ అశోక్ బెస్త బాధితుడు యుగంధర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.



## పండుగ వాతావరణంలో చల్లపల్లిలో పేరెంట్స్ మెగా మీటింగ్

**కృష్ణా బ్యూరో డిసెంబర్ 07 సూర్య న్యూస్ :** చల్లపల్లిలో పేరెంట్స్ మెగా టీచర్స్ మీటింగ్ ఒక పండుగ వాతావరణంలో జరిగింది చల్లపల్లి మండలంలో 31 ప్రాథమిక పాఠశాలలు ఐదు ప్రాథమిక ఉన్నత పాఠశాలలు ఏడు ఉన్నత పాఠశాలలో శనివారం పేరెంట్స్ మీటింగ్ నిర్వహించబడింది ఆయా పాఠశాలలో మీటింగ్ కి ఇచ్చేయు పిల్లల తల్లితండ్రులకు ఉపాధ్యాయులకు ప్రముఖుల కు పుష్పగిచ్ఛాల అందించి విద్యార్థులు ఘన స్వాగతం పలుకుతూ ఆహ్వానించారు ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు వివిధ ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులను అందించారు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అందరూ కలిసి ఈ సందర్భంగా భోజనం చేయడం విశేషం ఆయా పాఠశాలలో జరిగిన మీటింగ్లో సుమారు 4000 మంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు మండలంలో జరిగిన మెగా టీచర్స్ తల్లితండ్రుల మీటింగ్ లను చల్లపల్లి మండల ఎంఈఓ 2 పరిసే వెంకటేశ్వరరావు 1 లతోపాటు తదితరులు పరివేక్షించారు.





# విద్యతోనే మెట్ట ప్రాంత అభివృద్ధి..!

**ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థుల బంధం కోసమే మెగా పేరెంట్స్ మీటింగ్..!**

**బిడ్డల బంగారు భవిష్యత్తు కోసం మంత్రి నారా లోకేష్ పే టీ ఎం కు శ్రీకారం..!**

**ఒకే రోజు రాష్ట్రవ్యాప్తంగా 45 వేల పాఠశాలల్లో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థుల సమ్మేళనం..!**

**కలసికట్టుగా విద్యార్థుల భవిష్యత్తుకు అందరి సమ్మేళనంతో బాటలు వేద్దాం..!**

**గండిపాలెం గురుకుల పాఠశాలలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్..!**

**ఉదయగిరి డిసెంబర్ 07 సూర్య న్యూస్** విద్యతోనే మెట్ట ప్రాంతమైన ఉదయగిరి అభివృద్ధి చెందుతుందని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ మీటింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఉదయగిరి నియోజకవర్గం లోని ఉదయగిరి మండలం గండిపాలెం గురుకుల పాఠశాలలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొన్నారు. ఆయనకు పాఠశాల ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ముందుగా సరస్వతీ దేవి పూజ నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. అదేవిధంగా పాఠశాలలో కంప్యూటర్ శిక్షణ కోసం ఏర్పాటు చేసిన మోడిటర్ ను ప్రారంభించారు. పండుగ వాతావరణం లో ఉల్లాసంగా అహ్లాదకరంగా పేరెంట్స్ కు ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ, గురుకుల పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులు ఏర్పాటు చేస్తానన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, బాబు పేటీఎం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఇది ఒక పునాదుల ఉపయోగపడుతుందన్నారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఆత్మీయ సమ్మేళనం రాష్ట్రవ్యాప్తంగా 45 వేల పాఠశాలల్లో అదేవిధంగా జిల్లాలో 2604 పాఠశాలల్లో జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమిష్టి కృషితోనే పిల్లల బంగారు భవిష్యత్తు కు బాటలు పడతాయన్నారు. పాఠశాల విద్యార్థుల అభివృద్ధికి తల్లిదండ్రుల పర్యవేక్షణ అవసరం అన్నారు. పిల్లలు కష్టపడి చదువుకొని లక్ష్యాన్ని చేరుకొని జీవితంలో ఎదగాలన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు ఇంటివద్ద తల్లిదండ్రులు పిల్లల చదువు బాధ్యత తీసుకోవాలని తెలియజేశారు. కనుక సమిష్టి నిర్ణయాలతో విజయం సాధించవచ్చు అన్నారు. విద్యతో తనకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామరెడ్డి ఉదయగిరి టిడిపి జనసేన, బిజెపి నాయకులు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం తదితరులు ఉన్నారు.



# ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మెలగాలి:ఎంపిడిఓ ,ఎస్ఐ

## పిల్లలకు తల్లిదండ్రులు ఇచ్చే ఆస్తి "విద్య"...నందవరం లో ఘనంగా పేరెంట్స్ కమిటీ సమావేశం

**నందవరం డిసెంబర్ 07 సూర్య న్యూస్** ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మెలగాలి. ఎంపిడిఓ పుల్లయ్య, ఎస్ ఐ శ్రీనివాసులు అన్నారు. శనివారం రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వంలో విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు ఉపాద్యాయుల మధ్య ఓ ఆత్మీయ సమావేశం నందవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు శివరాం, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ప్రభుత్వ స్కూళ్లల్లో కొత్త ప్రయోగానికి శ్రీ కారం చుట్టిందన్నారు.. ప్రతి విద్యార్థికి తల్లిదండ్రుల సమక్షంలో సమగ్ర ప్రగతి పత్రం (ప్రోగ్రెస్కార్డు) అందించాలని నిర్ణయించింది.దీన్ని పండుగలా నిర్వహించారు .పిల్లలకు తల్లిదండ్రులు ఇచ్చే ఆస్తి మంచి విద్య అని చెప్పారు.అలాగే నందవరం లో స్థానిక కస్తూరిబా గాంధీ పాఠశాలలో తహశీల్దార్ శ్రీనివాసులు ,ప్రిన్సిపాల్ సైలజ ,ఆధ్వర్యంలో పేరెంట్స్, టీచర్స్ డే సమావేశం పండగ వాతావరణంలా కొనసాగింది. విద్యార్థులు పాటలు, సాంస్కృతిక నృత్యాలతో అలరించారు.ఈ కార్యక్రమంలో smc చైర్మన్ ఐకొండ పాఠశాల ఉపాధ్యాయులు ప్రసాద్, సూర్యనారాయణ శెట్టి, బసవరాజు,ఉమాదేవి, విజయలక్ష్మి, పార్వతి, లక్ష్మీకళ, నరసన్న,మద్దయ్య సత్యాన్న,పరమేష్, రామకృష్ణ, ధర్మన్న, ప్రమీల ,శివ, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.







# తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం

**గుంతకల్లు డిసెంబర్ 07 సూర్య న్యూస్ :** పట్టణం లోని డి.పి. ఈ.పి పురపాలక ప్రాథమిక పాఠశాల మోదీనాబాద్ నందు తల్లిదండ్రుల మెగా సమావేశం నిర్వహించడం జరిగింది.వార్డ్ ఇంచార్జ్ జగన్ మరియు లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్ ముఖ్య అతిథులుగా రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాలకు సంబంధించిన ఏ సమస్యలైనా పరిష్కారం చేస్తానని జగన్ భరోసా ఇచ్చారు. లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు రంజాన్ మాట్లాడుతూ..... మా ముగ్గురు పిల్లలు కూడా ఇదే స్కూల్లో చదవడం నాకు చాలా సంతోషకరమైన విషయం నన్ను ముఖ్య అతిధులుగా నన్ను పిలవడం చాలా సంతోషంగా ఉందని కొనియాడారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులకు పిల్లల పట్ల స్కూల్ నుంచి ఇంటికి రాగానే వారి బాధ్యత తీసుకోవాలని పిల్లలకు ఫోన్లను ఇవ్వకుండా చదువుల మీద దృష్టి సాధించాలని తల్లిదండ్రులకు తెలియజేశారు. అలాగే రక్తదానము గురించి తెలియజేయడం జరిగినది.రక్తదానం మహాదానం అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం ఖలీల్ ,విద్యార్థుల తల్లిదండ్రులు, వార్డ్ సభ్యులు శ్రీధర్ , ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగింది. పోటీలలో గెలుపొందిన వారికి జగన్, లెజెండ్ రంజాన్ హెచ్ఎం ఖలీల్ చేతుల మీదగా బహుమతులను అందచేయడం జరిగినది.



## మండల వ్యాప్తంగా ఘనంగా
# పేరెంట్స్ టీచర్స్ మీటింగ్

**విద్యార్థులు క్రమశిక్షణ తో విద్య ను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారు:ఎస్సై జయ శేఖర్**

**తుగ్గలి డిసెంబర్07సూర్య న్యూస్ :** విద్యార్థులు క్రమశిక్షణ తో విద్య ను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని జొన్నగిరి ఎస్సై జయశంకర్ పేర్కొన్నారు.శనివారం జొన్నగిరి జడ్పీ పాఠశాల లో జరిగిన తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యా కమిటీ చైర్మన్ మిద్దె రవికుమార్ యాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్సై జయ శేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల లకు కళాశాల లకు వెళ్లి చదువుతున్న సమయం లో వారి నడవడిక పై తల్లిదండ్రులు నిఘ ఉండాలన్నారు.విద్యార్థుల భవిష్యత్తు బాగుపడాలంటే ఉపాధ్యాయులు ఎంత అవసరమో అలాగే తల్లిదండ్రులు కూడా విద్యార్థుల క్రమశిక్షణ పై దృష్టి పెట్టాలన్నారు.సర్పంచ్ ఓబులేసు, మాజీ విద్యా కమిటీ చైర్మన్ గుంత రఘు,టిడిపి నాయకులు సంఘాల బాలన్న,లక్ష్మణ స్వామి లు మాట్లాడుతూ జొన్నగిరి జెడ్పీ పాఠశాల విద్యాభివృద్ధికి తాము చేసిన కృషిని వివరించారు.జియో మైసూర్ కంపెనీ డైరెక్టర్ మానస రంజన్ బిస్వాల్,పిఆర్ఓ రామ్మోహన్ రెడ్డి లు మాట్లాడుతూ జొన్నగిరి,పగిడిరాయి జడ్పీ పాఠశాల ల ను దత్తత తీసుకుని ఆ పాఠశాల లో విద్యాభివృద్ధికి కావలసిన అన్ని అభివృద్ధి పనులు ను మేము చెప్పటం జరిగిందన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపేంద్ర తల్లిదండ్రు లకు స్వాగతం పలికి ఈ కార్యక్రమం న కు ఆహ్వానించారు.ఈ సమావేశాన్ని ప్రభుత్వం నిర్వహించడానికి గల ప్రధాన ఉద్దేశాన్ని తల్లిదండ్రులకు తెలియజేశారు.విద్యార్థుల యొక్క ప్రగతి మరియు క్రమశిక్షణ పై విద్యార్థుల హాజరుపై చర్చించడం జరిగింది.అలాగే తుగ్గలి కేజీబీవీ పాఠశాల లో ప్రిన్సిపల్ షాహీన , మిద్దె తండాలో పాఠశాల హెచ్ఎం చంద్రశేఖర్,లక్ష్మితాండా లో పాఠశాల హెచ్ఎం చంద్ర మోహన్ ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.రాంపల్లి,ఎద్దులదొడ్డి, గుడిసె గుప్పరాళ్ల,కడమకుంట్ల గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం నాయకులు తిరుపాల్ నాయుడు,శ్రీనివాసులు గౌడు,సర్పంచ్ రాముల విజయ్, సోమశేఖర్ గౌడ్,మాజీ సర్పంచ్ పకీరప్ప,వడ్డే శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## 40 ఏళ్ల రాజకీయ జీవితంలో
# ఏనాడు మాట తప్పలేదు

**కావాలని కొందరు నియోజకవర్గం లో చిచ్చు పెడుతున్నారు**

**ఎంతమంది గుంటనక్కలు ఎదురై ఇచ్చినా మాట నిలబెట్టుకుంటా**

**నేను విలువైన రాజకీయాలుచేశా వ్యతిరేక శక్తులపై**

**హిందూపురం ఎంపీ బి కే పార్థసారథి గరం గరం**

**సోమందేపల్లి డిసెంబర్ 07 సూర్య న్యూస్** 40 ఏళ్ల రాజకీయ జీవితంలో విలువలతో కూడిన రాజకీయాలు చేయడం తననైజం,మాట ఇస్తే మాట మీదనిలబడే పార్థసారథిని నేను పార్టీ వ్యతిరేక శక్తులపై హిందూపురం పార్లమెంటు సభ్యులు బి.కె.పార్థసారథి గరం గరం ( ఫైర్ )అయ్యారు. శనివారం మండల కేంద్రంలో అక్కమ్మగారి ఉండవద్ద భగీరథ కళ్యాణ మండప భూమి పూజ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, హిందూపురం ఎంపీ బీ.కే. పార్థసారథి, కలిసిపాల్గొన్నారు. ఎన్టీఆర్ సర్కిల్లో వారికి అపూర్వ ఘన స్వాగతం లభించింది. అక్కడ నుండి పాదయాత్రగా కొత్తపల్లి క్రాస్ లో ఉన్న భగీరథ విగ్రహం వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం అక్కమ్మ కొండ సమీపంలో సదర కులస్తుల కళ్యాణ మండప నిర్మాణంలో భూమి పూజలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ 40 ఏళ్ల రాజకీయ జీవితంలో మచ్చలేని రాజకీయ నాయకుడిగా, సుదీర్ఘ రాజకీయ అనుభవంలో పెనుకొండ ప్రాంతంలో ఎంతోమంది నాయకులతో కలిసి పనిచేసిన అనుభవం తనకుందన్నారు. 1983 ప్రాంతంలో సవిత తండ్రి ఎస్ రామచంద్ర రెడ్డి, పరిటాల రవీంద్ర, పరిటాల సునీతమ్మ, లతో విలువైన రాజకీయాలుచేశాను,కానీ 2024 ఎన్నికల అనంతరం తెలుగుదేశం పార్టీని భ్రష్టు పట్టించే రీతిలో కొందరు నాయకులు తయారు కావడం శోచనీయమన్నారు. వారి పబ్బం గడుపుకోవడానికి తనకు మంత్రి సవితకు మధ్య చిచ్చులు పెట్టి రాక్షసానందం పొందడానికి సిద్ధమయ్యారు అన్నారు. అటువంటి వారి పప్పులు ఉడకవని, ఖబర్దార్ అంటూ హెచ్చరిక జారీ చేస్తున్నానని ఆయన అన్నారు. మీ ఉనికి చాటుకోవాలంటే అది ఒక తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమైంది అన్న విషయం మరచి పార్టీకి నాయకులకు వెన్నుపోటు దారులుగా మారడం మీ నీచ సంస్కృతికి నిదర్శనం అన్నారు. ఇటీవల మంత్రి సవిత తన మధ్య చిచ్చులు పెడుతున్న కొందరు నాయకులకు ఒకటే చెబుతున్నా పార్టీకి వెన్నుదన్ను కార్యకర్తలు అటువంటి వారిపై సుపక్షంలోనే దాడులకు పాల్పడిన వారి అంతు చూడడానికి కూడా నేను వెనుకాడనటు సొంత పార్టీ నేతలకు ఘాటైన సమాధానం ఇచ్చారు. మేమిద్దరం ఒకటైతే మీ పప్పులు ఉడకవు అని పార్టీ నాశనం చేయడానికి కంకణం కట్టుకుంటారా. 40, ఏళ్లు పార్టీని కాపాడుకున్న, కార్యకర్తలను అభిమానులను కాపాడుకున్న,ఇక మీదట మేమిద్దరం ఒకటై ,అభివృద్ధి చేసి చూపిస్తాం. మళ్లీ పుల్లలు పెట్టాలని చూస్తే తోలు తీస్తా,ఖలేజ ఉన్న వాడిని,ఎవడికి భయపడను,గర్వంగ ఈ రోజు భూమి పూజ చేసా,నాడు శంకర్నారాయణకు భయపడలేదూ,వైసిపి కి భయపడలేదు,కార్యకర్తలను కాపాడుకున్న,తగ్గేదేలే ఇక అంటు ఎంపి బీకే పార్థసారథిఆవేశంగా ప్రసంగించారు. పెనుగొండ నియోజకవర్గం లో ఇప్పటికే కురుబా, వాల్మీకి కళ్యాణ మండపాలు ఏర్పాటు చేశామని, ప్రస్తుతం 80 లక్షలతో సోమందేపల్లిలో ఉప్పర సగర కులస్తుల భగీరథ కళ్యాణ మండపం నిర్మాణాన్ని మరో ఆరు నెలల్లో పూర్తి చేస్తామని సబికుల అర్షద్వరాల మధ్య ప్రకటించారు. కార్యక్రమంలో ఉప్పర కుల సంఘం అధ్యక్షులు రామచంద్ర, రాష్ట్ర ఉప్పర సగర డైరెక్టర్బోర్ గోపాల్,టిడిపి కన్వీనర్ సిద్ధ లింగప్ప, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు, భాను కీర్తి, సంజీవరెడ్డి, రామకృష్ణ, మాజీ జెడ్పిటిసి వెంకటరమణ, పెద్ద ఎత్తున ఉప్పర కులస్తులు, టిడిపి అభిమానులుపాల్గొన్నారు.





# ఆధునిక సాంకేతిక విజ్ఞానంతో ఉన్నత శిఖరాలకు ఎదగాలి

## విద్యార్థులకు తల్లిదండ్రులు ఇచ్చే ఆస్తి విద్య







**దేవనకొండ డిసెంబర్ 07 సూర్య న్యూస్:** తల్లిదండ్రులు విద్యార్థులు సమష్టిగా కృషి చేస్తే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు అందించవచ్చని జడ్పీహెచ్ఎస్ స్కూల్ హెడ్మాస్టర్ మద్దిలేటి, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం మహమ్మద్ , కస్తూర్బా గాంధీ హెచ్ఎం సునీత అన్నారు. శనివారం పట్టణంలోని తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన తెలుగుదేశం నాయకులు, గ్రామ పెద్దలు మాట్లాడుతూ విద్యార్థులు ఆధునిక సాంకేతిక విజ్ఞానాన్ని విద్యాభివృద్ధికి వినియోగిస్తే జీవితంలో ఉన్నతంగా ఎదుగుతారన్నారు. విద్యార్థులు చదువులో రాణించాలంటే ఉపాధ్యాయులుతో పాటు తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులతో పోలీస్ సిబ్బంది ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఇంచార్జ్ ఏపీఎం.నరసన్న,టిడిపి నాయకులు ఉచ్చీరప్ప, ఆకుల వీరేష్, మలకన్న, మస్తాన్, కుక్కల ఖాసీం, నరసన్న, కాకర్ల శాంతి,రాజా సాబ్, ఉపాధ్యాయుని ,ఉపాధ్యాయురాలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
ఆదివారం 08 డిసెంబర్, 2024

### విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు

# బాధ్యతాయుతంగా ఉండాలి

**చిన్నం వీర రాఘవ రెడ్డి**

**బిక్కవోలు డిసెంబర్ 07సూర్య న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలబద్రపురం గ్రామంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రుల ఆత్మీయ



సమావేశం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీటీసీ చిన్నం వీర రాఘవరెడ్డి, సభ్యుల పురుషోత్తం రడ్డి, పి ఎం సి చైర్మన్ శ్రీనివాస్ హాజరయ్యారు ఈ సందర్భంగా చిన్నం మాట్లాడుతూ విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా ఉండాలని ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థిని ఉన్నత విలువలు కలిగే విధంగా విద్యాబోధన క్రమశిక్షణ నేర్పించాలని అదేవిధంగా తల్లిదండ్రులు కూడా విద్యార్థులను ఉపాధ్యాయులకు వదిలివేయడమే కాకుండా వారి జీవితం పట్ల అవగాహన వచ్చేవరకు అనుక్షణం విద్యార్థులను ఒక కంట కనిపెడుతూ ఉండాలని చెడు మార్గాల వైపు వెళ్లకుండా తల్లిదండ్రులు కూడా జాగ్రత్త వహించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### తల్లిదండ్రులు టీచర్లు భాగస్వామ్యం తోనే

# ప్రభుత్వం నిర్ణయాలు ఉంటాయి

**ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ**

**తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ**

**బుక్కరాయసముద్రం డిసెంబర్ 07 సూర్య న్యూస్** మండలంలోని సిద్దారాంపురం గ్రామం నందు ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్






కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భావి భారత పౌరులైన విద్యార్థుల బంగారు భవిష్యత్తు కు బాటలు వేస్తూ విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు టీచర్లతో పాటు తల్లిదండ్రుల బాధ్యత చాలా అవసరమని పేర్కొన్నారు అలాగే టీచర్లు విద్యను బోధించి విద్యాబుద్ధులు నేర్పిస్తారని పిల్లలు సమాజం పట్ల క్రమశిక్షణతో మెలిగేందుకు తగు జాగ్రత్తలు తల్లిదండ్రులు తీసుకోవాలని తెలిపారు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం కింద విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే భోజనం చేశారు రాష్ట్రంలోని ప్రతి పాఠశాల అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అందులో భాగంగానే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగు పర్చాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ తల్లిదండ్రులు ను భాగస్వాములను చేస్తూ సమావేశం ఏర్పాటు చేశారని గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలను పరిశీలించి విద్యార్థులను వారి సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసరి సునీత, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి , పసుపుల శ్రీరామ్ రెడ్డి , పసుపుల హనుమంత్ రెడ్డి , ఎమ్మార్వో పుణ్యవతి , ఎంపీడీవో సాల్మాన్ రాజు, డీఎస్పీ వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు , తల్లిదండ్రులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డోన్ కు కేంద్రీయ విశ్వ విద్యాలయం మంజూరు

**నంద్యాల జిల్లా లో కేంద్రీయ విశ్వ విద్యాలయం మంజూరు చేసినందుకు ఎన్డీఏ పెద్దలకు ధన్యవాదాలు తెలిపిన - బీజేపీ ఎంపీటీసీ భగవాన్**

**రుద్రవరం డిసెంబర్ 07 సూర్య న్యూస్** కేంద్ర ప్రభుత్వం నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో కేంద్రీయ విద్యాలయం మంజూరు చేసిందని రుద్రవరం మండలం కోటకొండ గ్రామము బీజేపీ ఎంపీటీసీ భగవాన్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం ప్రకటనలో



మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ మానవ వనరుల అభివృద్ధి శాఖ పర్యవేక్షణలో నిర్వహించనున్న ఈ కేంద్రీయ విద్యాలయంలో సీ బీ ఎస్ ఈ సిలబస్ ను బోధిస్తారని భగవాన్ వివరించారు. ఈ విద్యాలయంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల బిడ్డలకు 50 శాతం సీట్లు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల బిడ్డలకు 25 శాతం, ఎస్ సీ, ఎస్ టీ, బీసీ, మైనారటీ, ఆర్థికంగా వెనుకబడ్డ వారి పిల్లలు చదువుకునేందుకు 25 శాతం సీట్లు కేటాయిస్తారని, దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం 27 కేంద్రీయ విద్యాలయాలు మంజూరు చేయగా, ఆంధ్రప్రదేశ్ కు 8 కేంద్రీయ విద్యాలయాలు మంజూరు చేయగా అందులో నంద్యాల జిల్లా డోన్ పట్టణంకు కేంద్రం కేంద్రీయ విద్యాలయం మంజూరు కావడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ కేంద్రీయ విద్యాలయం వల్ల ప్రతి ఏటా నంద్యాల జిల్లా విద్యార్థులు 960 మంది సెంట్రల్ సిలబస్ తో చదువుకునే అవకాశం ఉందని, 63 మందికి ఉద్యోగాలు వస్తాయని ఇంత మంచి అవకాశం డోన్ పట్టణానికి కల్పించిన ప్రధానమంత్రి నరేంద్రమోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు నంద్యాల జిల్లా ప్రజల తరుపున ధన్యవాదములు తెలుపుతున్నామని ఆయన అన్నారు.

### నాసన్ బెల్ భూ నిర్వాసితులకు

# ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలి

**:వ్యవసాయకార్మిక సంఘం**

**గోరంట్ల డిసెంబర్ 07 సూర్య న్యూస్** పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ ఆర్డీవో కోర్టును శనివారం నిర్వహించారు,ఈ సందర్భంగా గోరంట్ల మండలంలోని 12 భూ సమస్యలపై ఆర్డిఓ కోర్టుకు బాధితులు ఆపిలు చేయడంతో అందరిని అక్కడికి రావడానికి



ఇబ్బంది కలుగుతుందని స్థానికంగానే ఇరు వర్గాలను పిలిపించి వారి వద్ద ఉన్న రికార్డులను స్వీకరించారు.అదేవిధంగా వారి సమస్యలపై ఆమె క్షుణ్ణంగా అడిగి తెలుసుకుని నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆర్డీవో స్వయంగా సమస్యలు స్వీకరిస్తున్నారని తెలుసుకున్న కొంతమంది బాధితులు వారి సమస్యలను తెలపడానికి అధిక సంఖ్యలో తాసిల్దార్ కార్యాలయం చేరుకున్నారు,దీంతో తాసిల్దార్ కార్యాలయం వద్ద సందడిగా మారింది.అనంతరం మండలంలోని పాలసముద్రం వద్ద ఏర్పాటైన నాసన్ అకాడమీ మరియు బెల్ పరిశ్రమలకు భూములు ఇచ్చిన రైతులకు 2013 చట్టం ప్రకారం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని భూములు కోల్పోయిన రైతుల కుటుంబాలకు ఒకరికి ఉద్యోగం ఒక అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘం జిల్లా నాయకులు పెద్దన్న ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు, అయితే భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం కూడా తక్కువగా ఇవ్వడం జరిగిందని బీసీలకు ఎస్సీలకు నష్టపరిహారం అందించడంలో అన్యాయం జరిగిందన్నారు, పలుకుబడి ఉన్న వారికి అధికంగా భూ నష్టపరిహారం అందించారని బాధితులకు చాలామందికి భూ నష్టపరిహారం రాకపోవడంతో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని హైకోర్టుతో పాటు ఆర్ అండ్ ఆర్ కమిషనర్ దృష్టికి వెళ్లడం జరిగిందన్నారు, అయినా జిల్లా స్థాయిలో మండల స్థాయిలో రైతులకు న్యాయం జరగలేదని వారు ఆర్డిఓ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు, అదేవిధంగా నాసన్ అకాడమీలో భూములు కోల్పోయిన రైతుల కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని ఉన్న కనీసం పట్టించుకోవడంలేదని ఇతర మండలాల వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని ఫిర్యాదు చేశారు,ఈ విషయంపై ఆర్డిఓ సువర్ణ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తప్పనిసరిగా భూములు కోల్పోయిన రైతులకు భూ నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటానని, ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు.అలాగే సీఐ బోయ శేఖర్ రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న, జిల్లా కోశాధికారి సాకే వెంకటేశు లు, భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ కన్వీనర్ కొండా వెంకటేశులు, భూ నిర్వాసితులు వెంకట్రాముడు , నరసింహమూర్తి , వెంకట లక్ష్మమ్మ, అచ్చమ్మ , గంగమ్మ , రామాంజనమ్మ , మాలాంజనప్ప తదితరలు పాల్గొన్నారు.

# ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం

## తల్లికి వందనం రావాలంటే 75% శాతం హాజరు ఉండాలి

**దుత్తలూరు డిసెంబర్ 07 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని నందిపాడు ఎస్సీ కాలనీలో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాలలో శనివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ కొసినపోగు పవన్ కుమార్ గారి ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్ మరియు టీచర్స్ మీటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు చక్కగా చదువుకోవాలని, ముందు రోజుల్లో మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ మేరకు వారి భవిష్యత్తు విషయంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో ముఖ్యమని తెలియజేశారు. అదేవిధంగా స్కూల్ యొక్క ప్రధానోపాధ్యాయులు ఎ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, విద్యార్థుల అభ్యాస సామార్థ్యాలను గురించి వారి తల్లిదండ్రులకు వివరించారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రతి ఒక్క విషయంలోనూ బాధ్యత కలిగి ఉండాలని అన్నారు. అలాగే పిల్లలు ఎలా చదువుతున్నారో, వారి క్రమ శిక్షణ ధోరణి ఎలా ఉందో, స్కూల్ యొక్క పరిసరాలు ఎలా ఉన్నాయి, అనే అంశాలపై తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అదేవిధంగా పిల్లలను క్రమం తప్పకుండా స్కూల్ కి పంపించాలని, నేటి బాలలే రేపటి పౌరులు అన్నారు. పిల్లలకు స్కూల్లో ఇవ్వబడిన హోం వర్క్ సరిగ్గా చేస్తున్నారా లేదా అనే విషయాన్ని కూడా తల్లిదండ్రులు ప్రతిరోజు గమనించాలని తెలిపారు.అలాగే పిల్లలలోని భావాలను, మరియు వారి కోరికలను కూడా తల్లిదండ్రులు గుర్తించాలని అన్నారు. అదేవిధంగా ఎంఈఓ ఎన్ వెంగయ్య మాట్లాడుతూ, పిల్లలను క్రమం తప్పకుండా స్కూల్ కి పంపించాలని అన్నారు. అలాగే తల్లులకు తల్లికి వందనం రావాలంటే విద్యార్థులకు కనీసం 75% శాతం హాజరు ఉండాలని అన్నారు.ఇందులో భాగంగా పిల్లల




విషయంలో స్థానిక ప్రధానోపాధ్యాయులు వారి విద్యాబోధన ఎలా ఉందని తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా నందిపాడు గ్రామ సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ గౌష్ బాషా మాట్లాడుతూ, మన పిల్లలు ఎలా చదువుతున్నారు వారి ప్రవర్తన ఎలా ఉంది అనే విషయంలో ప్రతి తల్లిదండ్రులు రోజు గమనించాలి అని తెలిపారు. అనంతరం సైబర్ నేరగాళ్ల పట్ల అవగాహన కల్పిస్తూ పిల్లలకు సెల్ ఫోన్లు ఇవ్వకూడదు అన్నారు. ఎందుకంటే సైబర్ నేరగాళ్ల మోసాలు ఈ మధ్య కాలంలో ఎక్కువైపోయ్యాయి అన్నారు. ఏదైనా ఓటీపీలు చెప్పమని ఎవరైనా ఫోన్ చేసినా , మెసేజ్ పెట్టినా చెప్పకూడదని , ఏదైనా తెలియని నెంబర్ నుంచి వాట్సప్ వీడియో కాల్స్, ఆడియో కాల్స్ వంటివి వచ్చిన ఎత్త కూడదని అన్నారు. ఒకవేళ నెంబర్ ఒకటి నొక్కండి, నెంబర్ రెండు నొక్కండి అని ఎవరైనా ఫోన్ చేసి అడిగితే అలా చేయొద్దు అని అన్నారు. ఒకవేళ మీరు అలా నొక్కితే మీ అకౌంట్లో డబ్బులు కట్టయ్యే అవకాశాలు ఉన్నాయని అన్నారు. చిన్న పిల్లలు మొబైల్ ఫోన్ వాడటం వలన కంటి చూపు తగ్గే అవకాశం ఉంటుందని అన్నారు. అలాగే ఈనాడు ఉన్న పరిస్థితుల రీత్యా పిల్లలు మత్తు పదార్థాలకు, అలవాటు పడి రేప్ లు, మానభంగాలుకు బలి అయ్యే అవకాశం ఉందని కాబట్టి పిల్లల విషయంలో తల్లి దండ్రులు తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అలాగే కుర్కురేలు, లేస్ ప్యాకెట్లు ఇలాంటివి పిల్లలకి పెట్టకూడదని వాటిలో కెమికల్స్ ఎక్కువ కలుపుతారని అవి తినిన యెడల అనేక రకాల ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలియజేశారు.తదనంతరం విద్యార్థుల తల్లులకు ముగ్గులు పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఇందులో భాగంగా ప్రత్యేకంగా మొదటి బహుమతి, రెండవ బహుమతి, మూడవ బహుమతిగా బహుమతులు అందజేశారు. అనంతరం మెగా పేరెంట్స్ మరియు టీచర్స్ కార్యక్రమానికి వచ్చిన తల్లిదండ్రులకు భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎ వెంకటేశ్వర్లు, ఎంఈఓ ఎన్ వెంగయ్య, సిఆర్ఎంటి జిలాని, స్కూల్ చైర్మన్ కొసినపోగు పవన్ కుమార్, వెల్ఫేర్ అసిస్టెంట్ గౌష్ బాషా, పంచాయతీ వార్డు నెంబర్ కొసినపోగు ఆశీర్వాదమ్మ , కొసినపోగు దేవసహాయం, మరియు విద్యార్థిని , విద్యార్థులు వారి తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

### వందేళ్ళ చరిత్ర కలిగిన అవనిగడ్డ ప్రభుత్వ హైస్కూల్

# నిష్ణాతులను అందించింది

**కృష్ణా బ్యూరో డిసెంబర్ 07 సూర్య న్యూస్ :** వందేళ్ల చరిత్ర కలిగిన అవనిగడ్డ ప్రభుత్వ హైస్కూల్ అనేక రంగాలకు నిష్ణాతులను అందించిందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శనివారం



అవనిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను చదువుకున్న ఈ పాఠశాల మహోన్నత స్థాయి చరిత్ర కలిగి ఉందన్నారు. ప్రముఖ అణు శాస్త్రవేత్త మైనేని హరిప్రసాద్, సినీ నటుడు కోట శ్రీనివాసరావు, సుప్రసిద్ధ గాయకుడు ఎల్.వీ.గంగాధరశాస్త్రి, అచ్చ తెలుగు అవధాని పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ ఇదే పాఠశాలలో చదువుకున్నారని తెలిపారు. రాష్ట్రానికి నలుగురు మంత్రులను అందించిన ఘనత కూడా ఈ పాఠశాలకే దక్కుతుందన్నారు. తన తండ్రి మండలి వెంకట కృష్ణారావు, సింహాద్రి సత్యనారాయణ, తాను, అంబటి రాంబాబు ఇదే పాఠశాలలో చదువుకుని రాష్ట్ర మంత్రులైనట్లు తెలిపారు. అత్యుత్తమ విద్యా విధానంతో, అంకితభావం కలిగిన ఉపాధ్యాయుల పట్ల భయ భక్తులతో తామంతా క్రమశిక్షణతో ఎదిగేందుకు ఈ పాఠశాల బాటలు వేసిందన్నారు. చదువుకునే రోజుల్లో ఇక్కడి గ్రంథాలయమంటే తనకు అత్యంత ఇష్టమన్నారు. గ్రంథాలయం విద్యార్థులకు సాహిత్యం, తత్వ శాస్త్రం, చరిత్ర, సాంఘిక శాస్త్రం, కవితలపై సంపూర్ణ అవగాహన ఇస్తుందన్నారు. ప్రతి విద్యార్థి పఠనాసక్తి పెంచుకుని గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ బిడ్డల ప్రవర్తన పట్ల పరిశీలన, విద్యా పురోగతిపై పర్యవేక్షణ బాధ్యత వహించాలన్నారు. గంజాయి వంటి దురలవాట్లు, చెడు స్నేహాల బారిన పిల్లలు పడకుండా తల్లిదండ్రులు నియంత్రించాలన్నారు. విద్యార్థులు వ్యక్తిత్వాన్ని కాపాడుకుని ప్రతిభతో ఎదగాలన్నారు. ఈ సందర్భంగా విద్యా, క్రీడా విషయక విజేతలకు ఎమ్మెల్యే చేతులమీదుగా బహుమతులు అందచేశారు. అనంతరం తను చిన్ననాడు చదువుకున్న తరగతి గదులను, తనకు ఇష్టమైన గ్రంథాలయ గదిని, చిన్ననాటి బడిగంట స్థంభాన్ని తిలకించారు. తరగతి గదుల్లో విద్యార్థులతో మాట్లాడి వారిని ప్రోత్సహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, తహసీల్దార్ నాగమల్లేశ్వరరావు, ఎంపీడీఓ మరియాదేవీ, వైస్ ఎంపీపీ దిడ్ల కిరణ్, ఎంఈఓ శివశంకరరావు, ఎంఈఓ-2 అన్నపరెడ్డి పిచ్చియ్య, ఎస్.ఎస్.ఏ ఏ.ఎం.ఓ శ్యాం రెడ్రౌతు సుందర్, హెచ్ఎం జీ.ఎన్.బీ.గోపాల్, పాఠశాల చైర్మన్ మద్దాల మణిబాబు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# చోరీ కేసు చేదింపు

**గంటల్లోనే రికవరీ చేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగంధర్**



**పామిడి డిసెంబర్0 7 సూర్య న్యూస్** పట్టణంలో ఒకటం ఫంక్షన్ లో పెళ్లికూతురు ఆభరణాలు చోరీకి గురి అయినాయని మండల పరిధిలోని రామరాజు పల్లి గ్రామానికి చెందిన విశ్వనాథరెడ్డి కూతురు వివాహంలో దాదాపు 30 తులాల బంగారం చోరీకి గురయ్యాయి ఒకేసారి ఇంత బంగారం దొంగతనం జరిగినచో దిక్కు తెల్చిన పరిస్థితుల్లో పామిడి సర్కిల్ ఇన్స్పెక్టర్ దగ్గరికి వచ్చి బంధువులు ఫిర్యాదు చేశారు వెంటనే సర్కిల్ ఇన్స్పెక్టర్ విచారణ చేపట్టి అక్కడ ఉన్న వ్యక్తులు విచారించి పెళ్లికూతురు మేకప్ వేయడానికి వచ్చిన పామిడి పట్టణంలో బైపాస్ స్పీడ్ బ్రేకర్ దగ్గర ఉన్న లేడీస్ లేడీస్ కార్నర్ దగ్గర అనుమానాస్పద స్థితిలో తిరుగుతుండగా ఆమె మీద అనుమానంతో విచారించగా రెండు వడ్డాణాలు దొంగతనం చేసినట్టు ఒప్పుకున్నారు అనంతరం సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగంధర్ మాట్లాడుతూ పామిడి పట్టణంలో ఎక్కడైనా దొంగతనాలు చోరీలకు జరిగిన వెంటనే ఫిర్యాదు చేస్తే స్పందించి ఉపాధ్యాయులకు న్యాయం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుమలగిరి వెంకన్న సేవలో ఏసీపీ తిలక్

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్07 సూర్యన్యూస్** జగ్గయ్యపేట మండలంలోని తిరుమలగిరి గ్రామములో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయాన్ని శనివారం నందిగామ ఏసిపి తిలక్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు తిరునగరి రామకృష్ణ మాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి వేద ఆశీర్వచనం ఇచ్చారు.ఆలయ కార్యనిర్వహణాధికారి వరప్రసాద్ స్వామి వారి చిత్రపటం ఏసీపీకి అందజేశారు.



### టిడ్కో భవన సముదాయాలను పరిశీలించిన

# దౌల్తాపురం ప్రభాకర్

**గుంతకల్లు డిసెంబర్ 07 సూర్య న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త దౌల్తాపురం ప్రభాకర్ మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కలిసి దోనముక్కల లోని టిడ్కో



భవన సముదాయాలు దగ్గరకు వెళ్లి అక్కడే స్థితిగతులను పరిశీలించి చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో టిడ్కో భవనాలను మొదలు పెడితే జగన్ ప్రభుత్వంలో 5 సంవత్సరాలు గడిచి కొన్ని నెలలు కావస్తున్న ఇప్పటికి ఆ సంపూర్తిగా ఉన్నాయి. లబ్దిదారుల నుంచి మరియు బ్యాంకుల ద్వారా ఋణం సమీకరించుకోని ఎడు సంవత్సరాలు అయిన లబ్దిదారు లకు ఇవ్వకపోవడం సిగ్గు చేటనీ, అలాగే టిడ్కో గృహలకు సంబంధించి మౌళిక వసతులు కోసం వదిలిన స్థలాలను గత జగన్ ప్రభుత్వం లో పట్టాలు ఇచ్చి అక్రమించు కోవడం జరిగింది.అలా అక్రమించుకోవడం వలన లబ్దిదారులకు గృహలు కేటాయించినపుడు 2.146 గృహాలకు ఆసుపత్రి మరియు స్కూళ్లకు మరియు పార్కు, మురికి నీటి సరఫరా మరియు మంచినీటి సరఫరా ఇబ్బందికరంగా వుంటుంది. మౌళిక సదుపాయాల అన్నీ కూడా పూర్తి చేసే విధంగా చేసి పేద లబ్దిదారులకు అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి మున్సిపల్ శాఖమంత్రి నారాయణ కి గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ కి కొరడమైనదనీ కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి.లక్ష్మి నారాయణ యాదవ్,నియోజకవర్గం ఆధికార ప్రతినిధి తరగరం రామాంజి నేయులు, గుంతకల్లు మాజీ పట్టణ అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా ,సీనియర్ నాయకులు బి.రామచంద్ర, మైనార్టీ నాయకులు షేక్ యూసుఫ్ మండల నాయకులు ఎస్సీ సెల్ పట్టణ నాయకులు దాసరి రవికుమార్ గుంతకల్లు పట్టణ నాయకురాలు దీప్తి తులసి ,రైతు సంఘం నాయకులు కమాన్ తిమ్మారెడ్డి , మైనార్టీ నాయకులు షేక్ ఇబ్రహీమ్ ,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు దుప్పట్లు పంపిణీ

**విడవలూరు డిసెంబర్ 07 సూర్య న్యూస్** ఏ ఆర్ డి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో విడవలూరు మండలం పార్లపల్లి గ్రామంలో గిరిజనులకు దుప్పట్లు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నట్లు ఆ సంస్థ చైర్మన్ బషీర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి కోవూరు నియోజకవర్గ శాసనసభ్యులు వేబిరెడ్డి ప్రశాంత్ రెడ్డి విచ్చేసి దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# ప్రభుత్వ సహకారం ఉంటే.. విద్యార్థులు అద్భుతాలు చేస్తారు : మంత్రి నారాయణ








**నెల్లూరు డిసెంబర్06 సూర్య న్యూస్ :** ప్రభుత్వ సహకారం ఉంటే విద్యార్థులు అద్భుతాలు సాధిస్తారని, విద్యార్థులకు ప్రోత్సాహం అందించేందుకు విద్యాశాఖామంత్రి లోకేష్ పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కు శ్రీకారం చుట్టారని మంత్రి పొంగూరు నారాయణ అన్నారు.. నెల్లూరు నగరంలోని బివిఎస్ గర్ల్స్ హై స్కూల్లో జరిగిన పేరెంట్స్ టీచర్స్ మీటింగులో ఆయన పాల్గొన్నారు.. ఈ సందర్భంగా భూటాన్ సౌత్ ఏషియన్ గేమ్స్ లో ఆటీయా పాటియ గేమ్లో విజేత అవార్డు పొందిన బీవీఎస్ విద్యార్థిని పూజిత (16) విద్యార్థినిని ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో 45094 పాఠశాలల్లో 36 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు.. దేశంలో ఇంత పెద్ద ఎత్తున పేరెంట్స్ ఉపాధ్యాయులుతో సమావేశం నిర్వహించడం గొప్ప విషయం అన్నారు.గత ప్రభుత్వం నాడునేడుతో నిధులను దుర్వినియోగం చేసిందని ఆరోపించారు.తాను టీచర్ గా పనిచేశానని విద్యార్థుల ఐక్యూ ఎలా ఉంటుందో తనకు తెలుసన్నారు.ప్రతి విద్యార్థి మేధావి కావాలి అని అన్నారు. ప్రభుత్వం ప్రోత్సహిస్తేవారు అద్భుతాలు చేస్తారన్నారు.. ప్రతి విద్యార్థిని ప్రోత్సాహించేందుకే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.తాను 1972లో పదో తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థినని చెప్పిన మంత్రి నారాయణ.కసితో చదివి డిగ్రీ, పీజీ లో కళాశాల ఫస్ట్ క్లాస్ స్టూడెంట్ గా తయారయ్యానని చెప్పుకొచ్చారు. మార్కులు తక్కువ వస్తే విద్యార్థిని తిట్టొద్దని,ప్రోత్సాహించాలని సూచించారు.. విద్యవ్యవస్థను గాడిలో పెట్టేందుకు మంత్రి లోకేష్ కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.